అన్ని
వక్ష వ్యాధులకు
అమృతాంజన్
వారి
తామరమందునే
వాడండి!

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని
కాపులను
దివ్యామృతము

The Andhra Patrika - Madras సంపుటం 43. సంచిక 311 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO గురువారం 14-2-1957 Reg. No. M. 1118 6 పేజీలు 1 అణా

ఆల్జీరియాకు స్వాతంత్ర్యం ఇవ్వక తప్పదని ఫ్రాన్స్ గుర్తించాలి

ఇజ్రేల్ పై ఆంక్షలువిధిస్తే

అగ్రరాజ్యాలు అమలు జరపవా?

ఆసియాఫ్రికా తీర్మానం ఉపసంహరించుకోరు

న్యూయార్క్, ఫిబ్ర 12: ఈజిప్టు నుంచి సైన్యాలను ఉపసంహరించుకోనందుకు ఇజ్రేల్ పై ఆంక్షలు విధించాలనే తీర్మానాన్ని ఉపసంహరించుకోరాదని, సమితిలోని ఆసియా ఆఫ్రికా రాజ్యబృందం ఇవాళ నిశ్చయించి నికి వచ్చింది.

సమిష్టిగా ఆంక్షలు విధించేవిషయమై కొంత సావధానంగా ఆలోచించాలని, సమితి కార్యదర్శి శ్రీ హామర్షెల్డ్ తమ నివేదికలో హెచ్చరించినందుకు, ఈజిప్టు అధికార వర్గాలకు చాలా నిరుత్సాహం కలిగింది.

బ్రిటన్ ఫ్రాన్సులు ఇజ్రేల్‌ను బహిరంగంగా బలపరుస్తున్నప్పుడు, ఆంక్షలనేవి అమెరికా సుముఖంగా లేకున్నదు, ఆంక్షలు విధించాలనే తీర్మానం చివరికి నిరర్థకమైపోతుందని శ్రీ హామర్షెల్డ్ గ్రహించినందువల్లనే, తాను హెచ్చరించారని కొందరన

(4 వ పేజీ చూడుడు)

సంప్రదింపుల ద్వారా పరిష్కారం చేసుకోవలసిందని కృష్ణమీనన్ హితవు

18 రాజ్యాల తీర్మానాన్ని ఆమోదించమని విజ్ఞప్తి

న్యూయార్క్, ఫిబ్రవరి 12: ఆల్జీరియాకు స్వాతంత్ర్యం ఇచ్చితీరవలసిందేనన్నీ, చరిత్ర చెప్పిన పాఠాలను ఎవ్వరూ విస్మరించలేరనీ సమితి రాజకీయసంఘంలో భారత ప్రతినిధి వర్గనాయకుడు శ్రీ కృష్ణమీనన్ స్పష్టంచేశారు. ఆల్జీరియా విషయమై 18 రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానం నిర్మాణాత్మకంగా ఉన్నదనీ, ఇందుకు ఆమోదించవలసిందనీ ఆయన ఫ్రాన్సు విదేశాంగమంత్రి శ్రీ పినోను కోరారు.

ఆల్జీరియాపై రాజకీయ సంఘంలో చర్చ ఎనిమిదిరోజులుగా సాగుతోంది. ఆల్జీరియా, ఫ్రాన్సులు సంప్రదింపులు ద్వారా సమస్యను పరిష్కరించుకొనేందుకు ప్రయత్నించి పోరాటం విరమిస్తారని సమితి తన ఆశాభావం ప్రకటించాలని జర్మన్, ఫిలిప్పైన్స్, తాయిలాండ్ దేశాలు ఈ రోజు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాయి. ఐతే, ఇంతకుముందు ఆసియా, ఆఫ్రికా రాజ్యాలలోని 18 దేశాలు సంయుక్తంగా ప్రతిపాదించిన తీర్మానం ఉన్నంత ఘాటుగా ఈ మూడు దేశాల తీర్మానంలేదు. ఆల్జీరియా ప్రజలకు స్వయం నిర్ణయాధికారం ఉన్నదని ఆసియా, ఆఫ్రికా రాజ్యాల తీర్మానంలో స్పష్టంగా పేర్కొంటూ, ఫ్రాన్సు, ఆల్జీరియా ప్రజలు సంప్రదింపులద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని సూచిస్తోంది.

"ఆల్జీరియాలో జరుగుతున్నది జాతీయోద్యమం అనే దృష్టితో సమస్యను పరిశీలించాలి. ఎందుచేతనంటే, అక్కడి ప్రజలు అనేక ఆశలతోను, అభిలాషలతోను ఈ ఉద్యమంలో పాల్గొంటున్నారు. నేడు ఆల్జీరియాజాతి ఉంది అనే విషయాన్ని ముఖ్యంగా గ్రహించాలి. ప్రపంచరాజ్యాలలో ఇది కూడా ఒక భాగమే కావడంవల్ల, ఈజాతికిగల స్వయం నిర్ణయాధికారాన్ని విస్మరించడానికి వీలులేదు." అని శ్రీ మీనన్ స్పష్టంచేశారు.

భారతశేషమే కానీయండి, ఫ్రాన్సే కానీయండి. చరిత్రచెప్పిన పాఠాలను, గత అర్భకతాబ్దిగా మానవజాతి అనుభవాలను విస్మరించలేదని ఆయన హెచ్చరించారు. గత అర్భకతాబ్దిలో అనేకజాతుల ప్రజలు స్వాతంత్ర్యం పొందినవిషయం విదితమే అన్నారు.

ఆల్జీరియాపై రాజకీయ సంఘంలో చర్చ ఎనిమిదిరోజులుగా సాగుతోంది. ఆల్జీరియా, ఫ్రాన్సులు సంప్రదింపులు ద్వారా సమస్యను పరిష్కరించుకొనేందుకు ప్రయత్నించి పోరాటం విరమిస్తారని సమితి తన ఆశాభావం ప్రకటించాలని జర్మన్, ఫిలిప్పైన్స్, తాయిలాండ్ దేశాలు ఈ రోజు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాయి. ఐతే, ఇంతకుముందు ఆసియా, ఆఫ్రికా రాజ్యాలలోని 18 దేశాలు సంయుక్తంగా ప్రతిపాదించిన తీర్మానం ఉన్నంత ఘాటుగా ఈ మూడు దేశాల తీర్మానంలేదు. ఆల్జీరియా ప్రజలకు స్వయం నిర్ణయాధికారం ఉన్నదని ఆసియా, ఆఫ్రికా రాజ్యాల తీర్మానంలో స్పష్టంగా పేర్కొంటూ, ఫ్రాన్సు, ఆల్జీరియా ప్రజలు సంప్రదింపులద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని సూచిస్తోంది.

"ఆల్జీరియాలో జరుగుతున్నది జాతీయోద్యమం అనే దృష్టితో సమస్యను పరిశీలించాలి. ఎందుచేతనంటే, అక్కడి ప్రజలు అనేక ఆశలతోను, అభిలాషలతోను ఈ ఉద్యమంలో పాల్గొంటున్నారు. నేడు ఆల్జీరియాజాతి ఉంది అనే విషయాన్ని ముఖ్యంగా గ్రహించాలి. ప్రపంచరాజ్యాలలో ఇది కూడా ఒక భాగమే కావడంవల్ల, ఈజాతికిగల స్వయం నిర్ణయాధికారాన్ని విస్మరించడానికి వీలులేదు." అని శ్రీ మీనన్ స్పష్టంచేశారు.

భారతశేషమే కానీయండి, ఫ్రాన్సే కానీయండి. చరిత్రచెప్పిన పాఠాలను, గత అర్భకతాబ్దిగా మానవజాతి అనుభవాలను విస్మరించలేదని ఆయన హెచ్చరించారు. గత అర్భకతాబ్దిలో అనేకజాతుల ప్రజలు స్వాతంత్ర్యం పొందినవిషయం విదితమే అన్నారు.

అర్హత లేకపోతే తీర్మానం ఎందుకుచేస్తాం?

ఒకజాతికి స్వాతంత్ర్యం ఏర్పాడాలనేవిషయం జాతీయసమస్య మాత్రమే కాదు; అంతర్జాతీయ సమస్యకూడా అన్నారు మీనన్.

ఈసమస్యను చర్చించే అధికారం శాస్త్రసమ్మతంగా సమితికిలేదని వాదించడం సమంజసం కాదని హెచ్చరించారు. "జరుగుతున్న విషయం ఏమంటే రాజకీయసంఘం ఈసమస్యను చర్చిస్తోంది; ఈసమస్య పరిష్కారానికి ఒక తీర్మానంకూడా వీరు చర్చిస్తున్నారు. ఈసమస్యను పరిశీలించే అర్హత లేకపోతే, ఈసమస్య పరిష్కారం కావాలని ఎందుకు కోరుతాం" అని ఆయన ప్రశ్నించారు.

"ఆల్జీరియా ప్రజలహక్కులనూ, తప్పుల నేమాత్రమే మనం ఇప్పుడు పరిశీలించడంలేదు. ఒకజాతి స్వాతంత్ర్య సమస్యను చర్చిస్తున్నాం. పైగా, ఆఫ్రికాఖండంలో ఈజాతి మనుగడను కూడా చర్చిస్తున్నాం. జాతిఅన్నది ఒక తెగ, ఒకమతంపై ఆధారపడిఉంటుందనే వాదనను భారతప్రభుత్వం గుర్తించదు. ఒకరాజ్యాన్ని ఆక్రమించడం అనే యదార్థవిషయాన్ని మినహా, మరే ఇతరవాదాన్నీ భారతదేశం గుర్తించదు."

భారతసమస్యవంటిదే ఆల్జీరియా సమస్యకూడా

"భారత స్వాతంత్ర్యోద్యమం వంటిదే ఆల్జీరియాలోని జాతీయోద్యమంకూడా అని భారత ప్రభుత్వం స్పష్టం చేయమని కోరింది. ఆదేశపరిపాలకులలో ప్రజలసంబంధాలు స్వేచ్ఛా సంప్రదింపులద్వారా ఏర్పాటుకావాలని భారతప్రభుత్వ అభిమతం. స్నేహంతోపాటు సాంస్కృతిక సంబంధాలను కూడా ఏర్పాటు చేసికొనడం ఆల్జీరియా, ఫ్రాన్సు ఉభయులకూ శ్రేయస్కరం. అప్పుడు స్వతంత్ర దేశాల సమైక్యతతో ఫ్రెంచి యూనియన్ ఏర్పడుతుంది. ఈ స్వాతంత్ర్య ప్రజల సమైక్యత రెండుపక్షాలకూ లాభకరమని మాకు అనుభవమైన విషయం. బ్రిటిషు పరిపాలకులనాటికన్నా, భారతదేశంలో ఇప్పుడు ఎక్కువ బ్రిటిషుజాతివారు నివసిస్తున్నారు. ఆల్జీరియాలో ఉన్నంతమంది ఫ్రెంచివారితో సమానంగా భారతదేశంలో ఇంగ్లీషువారు ఉండిఉంటే, ఎక్కడో ఉన్న ప్రభుత్వంతో ఇంత కష్టపడి పోరాటం జరపవలసిన కష్టంలేకుండానే, స్వాతంత్ర్యం వచ్చిఉండేది. అంతమంది బ్రిటిష్‌వారు భారతదేశంలో ఉండడం, మా దేశ సౌభాగ్యానికి చిహ్నంగా భావించేవారం. ఆల్జీరియాలో ఫ్రెంచివారుఉండడం ఆదేశం స్వాతంత్ర్యం పొందడానికి అడ్డుఏమీ కాదు." అన్నారు మీనన్.

గత అక్టోబరులో ఆల్జీరియా తీరంలో భారతదేశంలో తయారైన ఆయుధాలు దొరికాయన్న శ్రీ పినో వాదనను ప్రస్తావించి, భారతదేశంలో ఆయుధాలు తయారు అవుతాయన్నది నిజమనీ, కాని ఈ ఆయుధాలను ఫ్రెంచి వలసదేశాలకు ఎంతమాత్రం చరఫరా చేయలేదనీ అన్నారు. భారతదేశంనుంచి ఏదేశానికీ ఆయుధాలను పంపలేదని కూడా ఆయన స్పష్టం చేశారు.

సంప్రదింపుల ద్వారానే పరిష్కారం

ఈ సమస్యను పరిష్కరించుకొనడానికి సమంజసమైనమార్గం ఫ్రాన్సు, ఆల్జీరియా స్వాతంత్ర్యం కోరేవారూ సంప్రదింపులు జరుపుకొనడమే. ఈ సంప్రదింపులకుమొట్టమొదటకావలసింది శాంతియుత వాతావరణం. ఆల్జీరియాకు స్వాతంత్ర్యం ఇస్తామని ఫ్రాన్సు వాగ్దానంచేస్తే, జాతీయవాదులు ఆయుధ పోరాటాన్ని విరమిస్తారనే విశ్వసిస్తున్నాను అన్నారు మీనన్.

18 రాజ్యాల తీర్మానాన్ని ఆమోదించమని శ్రీ పినోను కోరుతూ, ఇది వరలో ఫ్రెంచివారు చెప్పని విషయం

(5 పేజీ చూడుడు)

ఐక్యపథకంలో ఆర్థికసహాయం

వాషింగ్టన్, ఫిబ్రవరి 12: పశ్చిమాసియాగురించి శ్రీ ఐసెన్‌హోవర్ ప్రతిపాదించిన పథకంలో సైనికసహాయం ఉంచి, 20 కోట్లడాలర్లు ఆర్థికసహాయం తీసివెయ్యాలనివచ్చిన సవరణ ఇవాళ సెనేట్ విదేశీవ్యవహారాలూ, సైనిక వ్యవహారాల సంఘంలో వీగిపోయింది.

దురాక్రమణ విషయంలో పేక్షత అనేది లేదు

ఈజిప్టులోగాని, కాశ్మీర్‌లోగాని ఎక్కడైనా అంతం కావల్సిందేనని మీనన్ స్పష్టీకరణ

న్యూయార్క్, ఫిబ్రవరి 11: పశ్చిమ ఆసియాలోగాని, కాశ్మీర్‌లోగాని దురాక్రమణదారులు ఆశించిన ఫలితాన్ని అనుభవించేటట్లు పని జరిపించడం ఎంతమాత్రం తగదని నేడు శ్రీ కృష్ణమీనన్ విశదంచేశారు.

నేషనల్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ టెలివిజన్ ప్రసారాలలో మాట్లాడుతూ, ఇజ్రేల్ మీద ఆంక్షలు విధించాలా, వద్దా, అన్నది కాదు ఇప్పుడు సమస్య, ఈజిప్టులో కానీయండి, కాశ్మీర్‌లో కానీయండి, దురాక్రమణను, దండయాత్రను పూర్తిగా రూపుమాయించాలి అని ఆయన చెప్పారు.

కాశ్మీర్ విషయంలో సమితిని భారతదేశం ధిక్కరిస్తున్నదికదా? అని ఒక విలేఖరి అడగ్గా, అటువంటి ధిక్కారానికి భారతదేశం ఇంతవరకు దిగతేదు అని శ్రీ మీనన్ విశదంచేశారు. కాశ్మీర్‌లో జనవాక్య సేకరణను తేలు కొదన్నదిలేదు. కాని అంతకు ముందు దురాక్రమణ రద్దుకావాలి అంటున్నాము అన్నారు.

హంగరీపై విలేఖరికి మందలింపు

హంగరీలో రష్యాను భారతదేశం ఎందుకు ఖండించలేదు? అన్నది ఇంకో ప్రశ్న. అప్పుడు శ్రీ మీనన్ ఆ విలేఖరిని పట్టి వార్తశీర్షికలనుచూచి ప్రశ్నలు వెయ్యవద్దని అడిగారు. మేము మాట్లాడినదంతా చదవండి. మా సైఖరి ఏమిటో మీకు తెలుస్తుంది. అదికాక మాకు రాజకీయ చదరంగంఆడటంకాదు కావలసింది. సమస్య పరిష్కారం కావడం అని చెప్పారు.

తృతీయమండలం అర్థంలేనిమాట

భారతదేశం తృతీయ మండలాన్ని నిర్మిస్తుందా అని అడగ్గా, అసలు ఆ తృతీయమండలం అన్న మాటకే అర్థంలేదని శ్రీ మీనన్ అన్నారు. అయినా అటువంటి మండలాన్ని సృష్టించాలని, దానికి నాయకత్వం వహించాలని మాకులేదు. అట్లాఅని మేము ఏకోత్రక్కన చేరుతామని కాదు. సమస్య వచ్చినప్పుడు, దాని మంచి చెడ్డలను విచారించి వ్యవహరిస్తాము అని చెప్పారు.

సమితినిగూర్చి మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రపంచంలోవున్న అన్ని రకాల భావాలకు ఇందులో ప్రాతినిధ్యం వుండాలి అని శ్రీ మీనన్ చెప్పారు. ప్రతిదేశం ప్రభుత్వం సమితితో సహకరించినప్పుడే అది సరిగా పనిచేస్తుంది. అందుకే అందులో ప్రతిదేశం వుండాలి. అంతేగాని, మన మిత్రులు, మనం ఔనుఅంటే ఔనుకునేవారు మాత్రంవుంటే చాలు అనుకుంటే, సమితి సమితికాకుండానే పోతుంది అన్నారు.

సమితిమంచి హంగరీ బహిష్కరణకు నాంది

ప్రస్తుత ప్రతినిధి అర్హతలను గుర్తించడానికి ఉపసంఘం నిరాకరణ

న్యూయార్క్, ఫిబ్రవరి 12: సమితిలో హంగరీ ప్రాతినిధ్యాన్ని గుర్తించడానికి సమితి అధికార పత్ర పరిశీలన సంఘం నిరాకరించింది. ఇక యీ విషయాన్ని సమితి సర్వసభ్య సమావేశం పరిశీలించి, తేల్చవలసి వుంటుంది.

హంగరీ ప్రాతినిధ్యాన్ని నిరాకరించాలన్న తీర్మానాన్ని అమెరికా ప్రతినిధి శ్రీ జేమ్స్ పర్డ్స్‌వర్త్ ప్రవేశపెట్టారు. హంగరీలో రష్యా ప్రమేయంవల్ల ఇప్పటిప్రభుత్వం నిలబడగల్గుతోంది. హంగరీలోంచి తన సైన్యాలను కదపమన్నా, రష్యా కదపడంలేదు అని శ్రీ పర్డ్స్‌వర్త్ యీ సందర్భంలో మాట్లాడారు.

వైనాకు సమితిలో ప్రాతినిధ్యం ఇవ్వాలన్న తీర్మానాన్ని రష్యా తెచ్చింది. దాన్ని ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ వెన్లేంయ్రో త్రోసివేశారు. ఈయన న్యూజలాండు ప్రతినిధి. అమెరికా సైనిక కూటాల్లోని మనిషి అవడం చేత రష్యా ఆయన తీర్పును ఓటుకు పెట్టమని కోరింది. రష్యా, బర్మాలు తప్ప, ఇందులోని తెల్కిన దేశాలన్నీ ఆ తీర్పుకు అనుకూలంగా ఓటు చేశాయి. ఈ దేశాలన్నీ అట్లాంటిక్ మండలంలోను, బాగ్దాదు పంథాలోను, మనిలా కూటంలోను వున్న దేశాలు.

బ్రిటిష్ ఫ్రెంచి కామరూన్‌ప్రాంతాలు

ధర్మకర్తృత్వ సంఘ తీర్మానం

న్యూయార్క్, ఫిబ్రవరి 12: బ్రిటన్, ఫ్రాన్సులధర్మకర్తృత్వాలలోవున్న కామరూన్‌ప్రాంతాల నుండి ప్రజాపతినిధులకు తమ కష్టనిష్ఠురాలను విన్నవించుకోడానికిగాను న్యూయార్కు పచ్చే ఏర్పాట్లు చేయించవలసిందిగా ఆ రెండు దేశాలను కోరుతూ సమితి ధర్మకర్తృత్వ సంఘం నేడు తీర్మానించింది.

ఈ తీర్మానాన్ని నేపాలు, గ్రీసు, సూడాన్‌లు కలిసి ప్రతిపాదించాయి. ఈ తీర్మానాన్ని ఈసంఘం ఆమోదించింది.

ఇదిగాక ఈ సంఘంయందు ఇంకో తీర్మానం వుంది. అది రష్యా తీర్మానం. అందులో రష్యా ఈ ధర్మకర్తృత్వం వెదపుతున్న రాజ్యాలను తమ ధర్మకర్తృత్వంలో వున్న ప్రాంతాలకు ఫలితాలనుకునుపులోగా స్వాతంత్ర్యాన్ని ఇస్తామని ప్రకటించవలసిందిగా కోరుతున్నది.

'పశ్చిమాసియాలో "మీరు-మేము" జోక్యం పెట్టుకోకుండా ఉందాము'

పశ్చిమరాజ్యాలకు రష్యా ప్రతిపాదన

ఆర్థికసహాయం బేషరతుగా యివ్వాలని సూచన

మాస్కో, ఫిబ్రవరి 12: పశ్చిమాసియాలో 'మీరుగాని మేముగాని,' జోక్యం పెట్టుకోకుండా ఉందామని పాశ్చాత్య రాజ్యాలకు సూచిస్తూ, అందుకు రష్యా సంకల్పించిన ఆరు సూత్రాల పథకాన్ని, సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ దిమిత్రి షెపిలోవ్ వెల్లడిచేశారు.

పశ్చిమాసియాలో శాంతినికాపాడడానికి, తమ యీపథకాన్ని, నిన్న మాస్కోలోని పాశ్చాత్యరాజ్యాల రాయబారులకు అందజేసినట్లుగూడా ఆయన తెలియజేశారు.

పశ్చిమాసియాలో పరిష్కారంగాకుండా మిగిలిన సమస్యలన్నింటినీ సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవాలని; ఆ ప్రాంతపు రాజ్యాలను సైనికకూటాలలో యిరికించే ప్రయత్నాలను విరమించాలని; విదేశీ సైనిక స్థావరాలను ఎత్తివేసి, విదేశీ సైన్యాలను ఉపసంహరించివేయాలని పశ్చిమాసియా రాజ్యాలకు యితర ఆయుధాలు సరఫరాచేయము అని ఉమ్మడిగా అంగీకరించాలని, బేషరతుగా ఆ రాజ్యాల ఆర్థికాభివృద్ధికి సహాయపడాలని యీ పథకంలోని ముఖ్యాంశాలు.

ఈ ఉదయం సోవియట్ పార్లమెంటు సమావేశంలో, శ్రీ షెపిలోవ్ యీ వివరాలు వెల్లడించారు.

పశ్చిమాసియాలో కమ్యూనిజాన్ని అరికట్టడానికి ఐసెన్‌హోవర్ రూపొందించిన పథకాన్ని అపకీర్తిపాలు చేయడానికీ, లేదా ఈ పథకాన్ని నిలుపుచేయడానికీ మాత్రమే రష్యా ఈప్రతిపాదనలు చేసిందని అమెరికా అధ్యక్షుని కార్యదర్శి జేమ్స్‌హాగర్టీ వ్యాఖ్యానించారు.

సోవియట్ పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో శ్రీ షెపిలోవ్ విదేశాంగవిధానంపైమాట్లాడుతూ యీ పథకం గురించి యిలా చెప్పారు.

"ఈ ప్రాంతంలో శాంతిని నెలకొల్పే నిమిత్తం ఉభయులూ పూర్తిగా వైదొలగాలి. అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సంప్రదింపులద్వారా సాధించుకోవాలి. పశ్చిమాసియా రాజ్యాలను సైనిక కూటాలలో చేర్చాలనే ప్రయత్నాలన్నిటినీ పూర్తిగా విరమించాలి. ఈ రాజ్యాలలోని విదేశీ సైనిక స్థావరాలను రద్దుచేయాలి; విదేశీ సైన్యాలను పూర్తిగా ఉపసంహరించాలి. ఈ ప్రాంతంలోని ఏరాజ్యానికీ ఆయుధాలను సరఫరా చేయరాదు. రాజకీయ, సైనికాది పరతులతో సంబంధం లేకుండా పశ్చిమాసియా ఆర్థికాభివృద్ధి జరగాలి."

సూయజ్ కాల్వ

సూయజ్ కాల్వపై ఆధిపత్యాన్ని ఈజిప్టు నుండి తొలగించడానికి కాని, ఈ కాలువపై ఏదో ఒకవిధమైన విదేశీ నిర్వహణను ఏర్పాటు చేయడానికిగాని రష్యా ఎంతమాత్రం అంగీకరించదన్నారు. ఈజిప్టు ప్రాంతాన్ని ఇంకా ఆక్రమణలో ఉంచుకొంటే, రాగల ఫలితాలను ఇజ్రేల్, ఇజ్రేల్‌ను సమర్థించే దేశాలు పూర్తి బాధ్యత వహించ

(5 వ పేజీ చూడుడు)

బ్రిటిష్ రాకెట్లకు గ్రామం సర్వనాశనం

ఘోరకృత్యమని యెమెన్ విమర్శ

లండన్, ఫిబ్రవరి 12: ఏడెన్‌లోని దాన్యుబా గ్రామంపై బాంబులు రాకెట్లు ప్రయోగించి ధ్వంసం చెయ్యడం, అంతర్జాతీయ మానవ స్వత్వ సిద్ధాంతాలకు పూర్తిగా విరుద్ధం అని ఇక్కడి యెమెన్ కార్యాలయం ప్రకటించింది.

బ్రిటన్ ఈ విధంగా ఒక గ్రామం అంతటినీ ధ్వంసం చెయ్యడాన్ని బట్టే, ఏడెన్‌లో తిరుగుబాటుసంభవించిందనీ, దానిని బ్రిటిష్ పాలకులు అణచివేశారనీ బోధపడుతోంది. ఆ గ్రామంలోని ప్రజలు యావన్మందినీ హతమార్చడం ఘోరం అని ఈ కార్యాలయం విమర్శించింది.

బ్రిటిష్ వైమానికాధికారులు ఫోటోలుతీసి పరిశీలించిన దానినిబట్టి, బ్రిటిష్ దాడివల్ల రెండు ఇళ్లు మినహా దాన్యుబా గ్రామం అంతా నేలమట్టమైపోయినట్లు తెలిసింది. ఈ రెండిళ్లూ కూడా బొత్తిగా పాడైపోయాయి.

ఆ గ్రామంలో ప్రజలు తిరుగుబాటుదార్లను బాధారని ఆరోపించి, బ్రిటిష్ పాలకులు 48 గంటలు వ్యవధి ఇచ్చి, వ్యవధిలోగా తిరుగుబాటుదార్లు ఎవరూ తమకు లొంగలేదని చెప్పి, బ్రిటిష్ విమానాలను పంపి గ్రామం అంతటినీ నేలమట్టం చేశారు.

యెమెన్‌తో చర్చలకు బ్రిటన్ సంసిద్ధత

లండన్, ఫిబ్రవరి 12: దైహాన్‌నుంచి యెమెన్ సైన్యాలు ఉపసంహరించినందువల్ల, ఇంక యెమెన్-ఏడెన్ వివాదాలపై చర్చలకు ఇప్పుడు సిద్ధంగా ఉన్నట్లు బ్రిటన్ ప్రకటించి, రాయబారాలకు యెమెన్‌ను ఆహ్వానించింది.

'ఐక్యపథకము; అమెరికా దురాక్రమణలు చర్చించాలి'

--సమితికి రష్యా ప్రతిపాదన

న్యూయార్క్, ఫిబ్రవరి 12: పశ్చిమాసియాకు సంబంధించిన ఐసెన్‌హోవర్ పథకాన్ని, అమెరికా జరిపిన ఇతర దురాక్రమణ చర్యలను సమితి సర్వసభ్య సమావేశం చర్చించాలని సోవియట్ యూనియన్ విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ కుజ్నెత్సోవ్ సమితి అధ్యక్షునకు వ్రాసిన లేఖలో తెలిపారు.

వివిధ దేశాలలోను అమెరికా ఏర్పాటుచేసికొన్న సైనిక స్థావరాలను గురించి కూడా చర్చించాలని ఈ లేఖలో పేర్కొన్నారు. జోర్డానీవా, ఇరాక్, టర్కీలలో అణ్వాయుధాలతో అమెరికా సైన్యాన్ని ఏర్పాటు చేయడంవల్ల అణుయుద్ధానికి సిద్ధం కావాలంటోందని తెలుస్తోందన్నారు. ఈ చర్యలవల్ల యుద్ధ ప్రమాదావకాశాలు అధికం కావడమేకాని, అమెరికా దురాక్రమణదారులు జరిపే అణుయుద్ధంవల్ల కలిగే ప్రమాదాలకు బాధ్యతను అమెరికా నుండి ఈ దేశాలకు బదలాయిస్తున్నారు కూడా ఈ విధంగా ఈ బాధ్యతలే జపాన్, బ్రిటన్, ఫ్రాన్సు పశ్చిమజర్మనీ, ఇటలీ, టర్కీ, ఇరాన్ దేశాలు వహించవలసి ఉంటుంది.

పాకిస్తాన్, బ్రెజిల్, తైవాన్ (ఫార్మోజా), పశ్చిమజర్మనీలలో అమెరికా నెలకొల్పిన క్రొత్తసైనిక స్థావరాలను కూడా ఈ తెగలో పేర్కొన్నారు. ఉత్తర అట్లాంటిక్, ఇతర సైనిక కూటాలు ఏర్పాటు చేసికొన్న సైనిక చర్యలను ప్రస్తావించి. ఇందుకు అమెరికాయే నాయకత్వం వహించిందని తెలిపారు.

సమితి ప్రస్తుత సమావేశంలో ఈ విషయాన్ని చేర్చే విషయమై సమితి సారథ్య సంఘం లేపు పరిశీలిస్తుంది. ఈ సంఘంలో 15 మంది సభ్యులు ఉన్నారు.

ఐక్యపథకం సమితి సూత్రాలకు విరుద్ధం

మాస్కో, ఫిబ్రవరి 12: పశ్చిమాసియాకు ఐసెన్‌హోవర్ రూపొందించిన పథకం సమితి సూత్రాలకు పూర్తిగా విరుద్ధమని సోవియట్ పార్లమెంటులో విదేశాంగ విధానంపై మాట్లాడుతూ రష్యా విదేశాంగమంత్రి శ్రీ షెపిలోవ్ అన్నారు. బ్రిటన్, ఫ్రాన్సుల దురాక్రమణవల్ల, పశ్చిమాసియాలో ఈ రాజ్యాలు కోల్పోయిన స్థానాన్ని ఆక్రమించాలని అమెరికా ప్రయత్నిస్తోంది. అణు యుద్ధస్థావరాలతోను, సైనికులతోను ఈ ప్రాంతాన్ని నింపి, దురాక్రమణకు పూనుకోవాలన్నదే అమెరికా లక్ష్యమన్నారు.

పశ్చిమాసియాలో ఆధికార శూన్యత ఏర్పడిందని వాదించడంతో ఈ చర్యను సమర్థించుకోవాలని అమెరికా నాయకులు చూస్తున్నారు. ఈ 'శూన్యవాదం' అమెరికాకు కొత్తకాదు. ఉత్తర అట్లాంటిక్, ఆగ్నేయాసియా కూటాలను ఏర్పాటుచేయడంలో అమెరికా ఈ వాదాన్నే అనుసరించింది. ఐతే, ఈ పథకం అంతా బుకరుమేడలని అమెరికాకు తెలియకపోదు అన్నారు.

అణ్వస్త్రాల ప్రయోగం

జపాన్ విజ్ఞప్తికి బ్రిటన్ నిరాకరణ

టోకియో అధిక్షేపణలను ఆలోచిస్తామని ప్రధానిహామీ

లండన్, ఫిబ్రవరి 12: పసిఫిక్ మహాసాగరంలోని క్రిస్టమస్ దీవులలో అణ్వస్త్ర ప్రయోగాలు జరపవద్దని జపాన్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని బ్రిటిష్ ప్రభుత్వం నిరాకరించిందని, విషయజ్ఞులు తెలుపుతున్నారు.

బ్రిటిష్ అణ్వస్త్ర ప్రయోగాలను ప్రతిఘటించడంలో తోడ్పడవలసిందని జపాన్ సోషలిస్టుపార్టీ, బ్రిటిష్ కార్మిక పక్షానికీ, ఇతరయూరోపియన్, ఆసియా, ఆఫ్రికా సోషలిస్టు పక్షాలకూ విజ్ఞప్తులు పంపింది.

బ్రిటిష్‌ప్రధాని పూరడింపు

లండన్, ఫిబ్రవరి 11: పసిఫిక్ మహాసముద్రం క్రిస్మస్ దీవుల్లో తాము జరిపిందదలమకున్న అణుబాంబుల పరీక్షవల్ల ప్రపంచంలో ఇప్పటికన్నా రేడియో క్రియాత్మకశక్తి అంతగా అధికంకాదని బ్రిటిష్ ప్రధాని శ్రీ హారల్డ్ మేక్మిలన్ నేడు కామన్సు సభలో సభ్యుల ప్రశ్నలకు ప్రత్యుత్తరం ఇస్తూచెప్పారు.

జపానునుంచి వచ్చిన అధిక్షేపణలను గూర్చి మాట్లాడుతూ, రష్యా, అమెరికాలు తమ ఆయుధాలను పరీక్షించుకుంటున్నాయి, మనం మన ఆయుధాలను పరీక్షించుకుంటాము. అని గూడా ఆయన ఈ సందర్భంలో అన్నారు.

జపాను అధిక్షేపణలను ఆలోచిస్తామని హామీ ఇచ్చారు.

అహమ్మదాబాదు, ఫిబ్ర 18:

అహమ్మదాబాదు దినపత్రికలు నాలుగింటిలోనూ కార్మికులు ప్రతికారచయితలు యజమానులమధ్య ఒకఒప్పందం కుదిరింది. దీని ప్రకారం కార్మికులసమ్మె, ప్రతిక యజమానుల మూసివేత ఇంతటితో ఆఖరైనాయి.

పాకిస్తాన్‌కు అమెరికా ఇచ్చే డబ్బు దుర్వినియోగము

వాషింగ్‌టన్ అధికారి హెచ్చరిక

రాష్ట్రాలహైకోర్టులకు ఎక్కువ అధికారం

సోవియట్ పార్లమెంటు ఆమోదం

మాస్కో, ఫిబ్రవరి 12: సోవియట్ యూనియన్‌లోని సుప్రీంకోర్టు అధికారాలను తగ్గిస్తూ, వివిధరిపబ్లిక్‌లలోను ఉండే హైకోర్టులకు ఎక్కువ అధికారాలు ఇచ్చే కొత్తశాసనాన్ని సోవియట్ పార్లమెంటు ఆమోదించింది.

పార్లమెంటు దిగువసభలోని శాసన ప్రతిపాదనల సంఘాధ్యక్షుడు శ్రీ మైకేల్ యాస్నోవ్ ఈచట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈ శాసనంవల్ల రిపబ్లికన్ కోర్టు పరిశీలించని ఏవిషయాన్నీ సుప్రీంకోర్టు విచారించడానికి వీలు లేదు. పైగా, కోర్టులుచేసే నిర్ణయం సోషలిస్ట్ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉన్నప్పుడు మాత్రమే సుప్రీంకోర్టు పరిశీలిస్తుంది.

1956 ఫిబ్రవరిలో జరిగిన కమ్యూనిస్టు మహాపక్ష నిర్ణయాలకుఅనుగుణంగా ఈ చట్టంచేశారు. ఇదేవిధంగా స్టాలిన్ కాలంనాటి కేంద్రీకరణ అధికారాన్ని పరిత్యజిస్తూ, రిపబ్లిక్‌ల సార్వభౌమాధికారాన్నికూడా అధికం చేశారు.

ఆయారిపబ్లిక్‌లకు సంబంధించిన అన్నివిషయాలూ మొదట హైకోర్టులో విచారణ జరగాలి. ఇందువల్ల సుప్రీంకోర్టుకు ఇంతవరకూవున్న అధికారం పరుగెట్టుతుంది. ఈ కేంద్రీకరణవల్ల అనుకూల్యాకమైన చేరాలు విచారణ లేకుండా సుప్రీంకోర్టులో మూలపడి వున్నాయని శ్రీ యాస్నోవ్ తెలిపారు.

కరాచీ, ఫిబ్రవరి 12: పాకిస్తాన్‌వ్యవసాయాభివృద్ధికి అమెరికా ఇస్తున్న ఆర్థిక సహాయం, నిరుద్యోగులూపరికరాల సహాయం దుర్వినియోగ మౌతున్నాయనీ, ఆ సహాయ కార్యక్రమం అధికారి జాన్ ఓబుల్ హెచ్చరించారు.

ఇదేవిధంగా పాకిస్తాన్ ఇతర దేశాల నుంచి తెచ్చుకొనే సహాయాన్ని దుర్వినియోగపరుస్తూ పోతూ వుంటే, ఇంక ఏటేటా అమెరికాను సహాయం అడిగి తెచ్చుకోడం నిరర్థకం అని వీరు విమర్శించారు.

పాకిస్తాన్ ఆహారపరిస్థితి అతిదుష్కరంగా ఉన్నట్లు తమకు తెలుస్తోందని జాన్ ఓబుల్ అన్నారు. పాకిస్తాన్ ఏ విధాన్నయినా

తెలుగు వాఙ్మయంలో హాస్యం

శ్రీ సంగమేశం ప్రసంగం

మద్రాసు, ఫిబ్రవరి 10: ప్రెసిడెన్సీ కళాశాల ఆంధ్ర భాషాభివర్ధిని సమాజం యాజమాన్యమున "తెలుగువాఙ్మయములోని హాస్యము"అను విషయముగూర్చి శ్రీ సంగమేశం ఉపన్యసించుచు మన రచనలో హాస్యము యింకా అభివృద్ధి కావలసిఉన్నదని మీరు ప్రజలను సులభముగా ఆకర్షింపచేయుటకు హాస్య రచనలు ప్రధానము అని విద్యార్థులకు చెప్పినారు.

సభకు శ్రీ జయన్. రెడ్డి అధ్యక్షతవహించి ఉపన్యాసకులను పరిచయం చేస్తూ వారురచించిన "తెలుగుహాస్యం" అను గ్రంథము, దానికి వాఙ్మయమున గలస్థానమును వల్లడిసేశారు.

శ్రీ సంగమేశం యిలా ప్రసంగించారు. "కవిరచనను చదువగా ఇక్కడ నవ్వుకలిగినపుడే, మనస్సుకు ఆహ్లాదము కలిగినపుడే అది హాస్య మౌతుంది. హాస్య రచనా రాశికి పాకం. నన్నయరచనలో హాస్యం చాలా చిలిపిగా ఉంటుంది. అమాయకమైనది కూడాను. ఇది మనం చిన్నపిల్లలను యేడిపించి అనుభవించే హాస్యంలాంటిది. నన్నెచోడుని హాస్యము రాజ్యకీలి గంభీరము. పాటతో ఉట్టిపడుతూ కన్నులకు కట్టినట్లుంటుంది. తిక్కన తన హాస్యముచేత చదువరులకు నవ్వు కలిగింపజేసి తాను మందహాసంచేస్తుంటాడు. శ్రీనాథుని యుగంనెందలు నేటివరకు హాస్యమంటే యేదోతుచ్ఛ శృంగారమనే భ్రమ కలిగింది. దక్షిణాంధ్ర వాఙ్మయములో హాస్యమనేటంతో కొన్ని శృంగార కావ్యాలుకూడా బయలుదేరాయి."

"కృష్ణదేవరాయల ఆస్థానములోని తెనాలిరామలింగకవి ప్రజలు ఊహించే టంతటి హాస్యగాడుకాడు. అతని రచనలో హాస్య మంతా మిక్కుటముగా కానరాదు.

పరవస్తు రచనలలో సైతము హాస్యము పలయుపంతిగా ప్రబలలేదు. నాటకములందు హాస్యంఉండాలన్న విధియేగాని కన్యాశుల్కం మున్నగువానియందు తప్ప ఆపాత్రపోషణ సరిగాజరగలేదు. వచనరచనయందు హాస్యము పోషింపబడిన్నది. మునిమాణిక్యం, భమిడిపాటి, రచనలలోను "సాక్షి"యందు కొంతవరకు హాస్యంకనబడుతుంది. నేటి విద్యార్థులు రచన రాణించుటకు హాస్యం ప్రాముఖ్యతను గమనించి పోషించడం ఎంతేని వాంఛనీయం."

కార్యదర్శి శ్రీ ఆర్. రాజగోపాల్ వందనసమర్పణతో సభముగిసినది.

తెలంగాణా రచయితల సంఘం

ఆంధ్ర ప్రదేశ్‌కు విస్తరణ

హైదరాబాదు, ఫిబ్రవరి 12: తెలంగాణా రచయితల సంఘం కార్యకలాపాలను ఆంధ్ర ప్రదేశ్ అంతటికి విస్తృతం చెయ్యాలని ఆదివారం జరిగిన తెలంగాణా రచయితల సంఘం సర్వసభ్య సమావేశంలో తీర్మానించాం. శ్రీ కాళోజీనారాయణరావు అధ్యక్షత వహించారు. ఈ సంఘాన్ని ఆంధ్ర రచయితల సంఘంగా మార్చి రాష్ట్రంలోని రచయిత లందరినీ సభ్యులుగా చేర్పించాలని నిర్ణయించారు. కొత్త సంవత్సరానికి ఈ సంఘం అధ్యక్షుడుగా శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం ఎన్నికయినారు. సంఘంకృషిని కార్యదర్శి శ్రీ సి. నారాయణరెడ్డి వివరించారు.

తల్లావఝ్ఝల శ్రీ రామమూర్తి షష్టిపూర్తి

హైదరాబాదు, ఫిబ్రవరి 10: శ్రీ యశ్వితి సింహ తల్లావఝ్ఝల శ్రీ రామమూర్తి షష్టిపూర్తిఉత్సవం వేమనాంధ్ర భాషా నిలయం, నవ్యసాహితీ సమితి శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం అధ్వర్యాన్న బుధవారం జరిగింది. సభకు డాక్టరు పుట్టపర్తి శ్రీనివాసాచార్యులు అధ్యక్షత వహించారు. సభికులకు శ్రీ కురుగంటి కృష్ణమూర్తి స్వాగతం చెప్పారు. డాక్టరు బి. రామరాజు సన్మాన పత్రాన్ని సమర్పించారు. శ్రీయుతులు ఖండవల్లి లక్ష్మీరంజనం, దివాకర్ల వెంకటావధాని, కురుగంటి సీతారామయ్య, యడవల్లి మురహరిరావు గారలు ప్రసంగించారు. శ్రీ ఇసుకపల్లి దక్షిణామూర్తి వందన సమర్పణ చేశారు.

ఉద్యోగవార్తలు

హైదరాబాదు, ఫిబ్రవరి 11: మళ్ళీ ఉత్తరువులు వచ్చేవరకూ ఉద్యోగాన్ని బట్టి జాగీర్ల వ్యవహారాలు శ్రీ ఎల్. ఎస్. గుప్త పనిచేస్తారు.

ప్రభుత్వ డెప్యూటీ కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. గోపాలన్‌కు 5-2-57 నుంచి ఆరువారాల అదనపు సెలవు మంజూరయింది.

హైకోర్టులో ప్రస్తుతం ప్రభుత్వ న్యాయవాదిగా పనిచేస్తున్న శ్రీ ఎ. ఎస్. చౌదరి 11-1-56 నుంచి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ అదనపు న్యాయవాదిగా హైకోర్టు పరిశీలనకు వచ్చే వ్యవహారాల సందర్భంలో పనిచేస్తారు.

అసిస్టెంట్ సర్జన్ డాక్టరు శ్రీమతి శకుంతలా ఓబుల రెడ్డికి జీతం లేకుండా ఈ నెల మొదటి తేదీనుంచి సంవత్సరం సెలవు మంజూరయింది.

తణుకు తాలూకా పించన్‌దార్ల విజ్ఞప్తి

తణుకు, ఫిబ్రవరి 10: తాలూకా పింఛన్‌దార్లు యిటీవల సమావేశమై పింఛన్లను యన్. జి. ఓ.ల జీతబత్తెముల సమసరించి చెంచాలని, పిల్లలకు ఉచిత విద్యా నైపుణ్యసౌకర్యాలు కలిగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించాలని నిశ్చయించారు. తమసంఘానికి అధ్యక్షుడు కార్యదర్శులుగ మండవల్లి సూర్యనారాయణ, గాజేపల్లి సత్యనారాయణలను ఎన్నుకున్నారు. (స్వ. వి.)

ఆంధ్రరాష్ట్ర హరిజన సేవక సంఘ సమావేశం

గుంటూరు, ఫిబ్రవరి 11: హరిజన సేవక సంఘం ఆంధ్రశాఖ రాష్ట్ర సమావేశం ఫిబ్రవరి 17 వ తేదీన విజయవాడలో ఆంధ్ర రత్నభవనంలో జరుగుతుందని రాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ నేతి వెంకటాచలపతి ప్రకటించారు. (స్వ. వి.)

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, ఫిబ్రవరి 9: కృష్ణానదిలో నీరు నేటిఉదయం ఆనకట్టకు 3.5 అడుగుల ఎత్తున ప్రవహిస్తున్నది.

'అప్పులుతెచ్చి అభివృద్ధిపనులు జరుపుతుంటే విరాళాలేమి ఇస్తాం'

స్త్రీల కళాశాల పాలకవర్గ అభ్యర్థనకు ముఖ్యమంత్రి సమాధానం

హైదరాబాదు, ఫిబ్రవరి 13: "ప్రస్తుత ఆర్థిక పరిస్థితులలో ఈ సంస్థకు గాని, మరి ఏ ఇతర సంస్థకు గాని విరాళాలను ఎక్కువగాఇస్తామని హామీ ఇవ్వలేము. ప్రజల వద్ద అప్పులు ఎక్కువగా సేకరించి ప్రజాభ్యున్నతి కార్యక్రమాలను అమలు జరపాలని ప్రభుత్వ సంకల్పం" అని రాజా బహదూర్ వెంకటరామారెడ్డి స్త్రీల కళాశాల వార్షికోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

ముఖ్యమంత్రికి కళాశాల పాలకవర్గం కార్యదర్శి శ్రీ శంకరనారాయణ స్వాగతం చెప్పారు. మహిళా విద్యాసంఘం ఒక ఉన్నతి పాఠశాలనూ, ఈ కళాశాలనూ నిరర్థకమౌతున్నదని వివరించి వీటికి ఇప్పటికంటే ఎక్కువ సహాయం ప్రభుత్వం చెయ్యాలని శ్రీ శంకరనారాయణ విజ్ఞప్తి చేశారు.

కళాశాలలో త్వరలో నే సమావేశ మందిరం, పతనాలయం నిర్మించనున్నారని కళాశాల ప్రధానాధ్యాపకులు శ్రీ మల్లికార్జునరావు చెప్పారు.

విద్యార్థినీ సంఘం కృషిని కుమారి విమల వివరించారు.

ఆటపాటలలోనూ, పాఠాలలోనూ ప్రతిభను చూపిన విద్యార్థినులకు బహుమతులను శ్రీ సంజీవరెడ్డిగారి సతి బహూకరించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇట్లా అన్నారు: "ప్రజాభ్యున్నతికి కృషి చేసే సంస్థల ఆదాయంకంటే వ్యయమే ఎక్కువగా ఉంటుంది. అదే విధంగా ప్రభుత్వంకూడా ప్రజాహిత కార్యక్రమాలనేకం సంకల్పించినదికనుక బడ్జెట్‌లో లోటు వస్తున్నది. ప్రస్తుత ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులలో ఈ సంస్థకు గాని మరి ఏ సంస్థకుగాని విరాళాలు ఎక్కువగా ఇస్తామని హామీ ఇచ్చే స్థితిలో లేము. ప్రజల వద్ద అప్పులు ఎక్కువగా స్వీకరించి ప్రజాభ్యున్నతి కార్యక్రమాలను అమలు జరపాలని ప్రభుత్వ సంకల్పం."

"హైదరాబాదునగరం సాంస్కృతికంగా అభివృద్ధి చెందిననగరం, ఇతర ప్రాంతాలలో కంటే ఇక్కడ విద్యాపాటవం ఎక్కువ అనిపిస్తున్నది. ఈ కళాశాల నుంచి వెళ్లిన విద్యార్థినుల పరీక్షా ఫలితాలు ప్రశంసనీయంగా ఉన్నవి. అందుకు కళాశాల పాలకవర్గాన్ని అధ్యాపక బృందాన్ని ప్రశంసిస్తున్నాను. ధన విరాళం ఎక్కువగా ఇచ్చిన వలసినదిగా మీరు కోరారు. ప్రజలవద్ద అప్పులను ఎక్కువగా సేకరించి, రెండవ పంచవర్ష ప్రణాళికలోని కార్యక్రమాలను ప్రభుత్వం అమలు జరిపించ దలచినది." ఆ తరువాత నృత్యనాటిక ప్రదర్శనలు జరిగినవి.

బాలికలను చంపిన నేరం

స్త్రీ ముద్దాయికి ఉరిశిక్ష

హైదరాబాదు, ఫిబ్రవరి 12: మున్సిఫ్ మేజస్ట్రేట్ శ్రీ మీర్జాకాశిమ్ బేగ్ సమక్షంలో నికిందరాబాదు జిల్లా జైలులో భువనగిరికి చెందిన లక్ష్మమ్మ అనే నేరస్తురాలిని ఉరితీశారు.

నల్లగొండ జిల్లాలో ఒక బాలికను చంపి, నగలు ఎత్తుకు పోయిన నేరానికి ఈ నేరస్తురాలికి ఉరిశిక్షను జిల్లా సెషన్స్ జడ్జి విధించారు. లక్ష్మమ్మ కూరలు అమ్ముకుని జీవించేదని పి. మరో ఇద్దరు పిల్లలను కూడా ఈమెయే ఇదే విధంగా చంపిందని అనుమానం.

ఈ నేరస్తురాలిని నిన్న ఉదయం ఉరితీసే ముందు ఆమె కుమార్తెలాలు గేళ పిల్లను బాలనిరాశ్రమానికు జైలు అధికారులు పంపించారు. ఉరితీసే ముందు లక్ష్మమ్మ దేవుణ్ణి ప్రార్థించింది. గత నలభయి సంవత్సరాలలో మొట్టమొదటి సారిగా ఉరిశిక్ష ననుభవించిన దీ లక్ష్మమ్మయే.

తనను తుమించవలసిందిగా కోరుతూ ఆమె పంపించిన దరఖాస్తును రాష్ట్రప్రభుత్వమూ, రాష్ట్రపతీ త్రోసివేశారు. ఆమె బిడ్డను తమకు ఇవ్వవలసిందిగా ఆమె బంధువులు దరఖాస్తు పెట్టారు.

హైదరాబాదులో దొంగ సైకిళ్ల దుకాణం

హైదరాబాదు, ఫిబ్రవరి 12: దొంగతనంగా ఎత్తుకువచ్చిన సైకిళ్ళ భాగాలున్నదుకాణ మొదటి నాంపల్లిలో నగర పోలీసుల కంటపడినది. సైకిళ్ళకు వేసే రంగులు కూడా ఆదుకాణంలో కనిపించినవట. ఈ సందర్భంలో ఒకరిని పోలీసులు అరెస్టు చేశారు. రాజధానీ నగరంలో సైకిల్ దొంగ తనాలుకూడా చాలా జరుగుతున్న వట.

కొత్త విశ్వవిద్యాలయాలు

గ్రాంట్ల కమీషన్ వైముఖ్యం

అహమ్మదాబాదు, ఫిబ్రవరి 11: కొన్ని రాష్ట్రాలలో కొత్తగా విశ్వవిద్యాలయాలను ప్రారంభించాలని ప్రయత్నాలు సాగించడం ప్లానుపద్ధతి తెలియని పనేనని విశ్వవిద్యాలయాల ధనసహాయ సంఘాధ్యక్షుడు శ్రీ సి. డి. దేశముఖ్ అన్నారు.

ఇప్పుడున్న విశ్వవిద్యాయాలకే తమ సంఘం సహాయం చేస్తుందిగాని కొత్తవాటికి చేయదని ఆయన స్పష్టం చేశారు.

నూజివీడులో జూనియర్ రెడ్‌క్రాస్ శిబిరం

నూజివీడు, ఫిబ్రవరి 10: జూనియర్ రెడ్‌క్రాస్ శిబిరానికి యీనెల 4 వ విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు ప్రారంభం చేశారు. శ్రీ యం. ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు.

మంత్రి ప్రసంగిస్తూ ఉపాధ్యాయులకుతరుచు ఇట్టిశిబిరాలు నెలకొల్పాలని కోరారు. శ్రీ తోట్లపల్లి వెంకటప్పయ్య సంతులు రెడ్‌క్రాస్ చరిత్ర వివరించారు. శ్రీ కోటీశ్వరరావు వందన సమర్పించారు.

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 13:

నెండి రెడి	రు. 184-8-0
బంగారం రెడీ	108-6-0
సవరను	69-8-0
వేరుశెనగ విత్తులు	33-14-0
అవిశెవిత్తులు రెడి	30-8-0
అవిశెనూనె	17-0-0
ఆముదం విత్తులు	32-2-0
వేరుశెనగనూనె	18-5-0
సైగర్ విత్తులు	28-6-0

రాష్ట్రంలో నువ్వుల పంట

సాగువిస్తీర్ణం నిరుటికన్న ఎక్కువైంది

హైదరాబాదు, ఫిబ్రవరి 11: 1956 సెప్టెంబరు 25 వ తేదీవరకూ అందిన వివరాలప్రకారం రాష్ట్రంలో మొత్తం 2, 32, 500 ఎకరాలలో నువ్వులు వేశారు. కిందటిసంవత్సరం 2, 23, 600 ఎకరాలలోమాత్రమే నువ్వుల తోటలు వేశారు. అంటే కిందటిసంవత్సరం కంటే నూటికి 3. 9 ఎకరాలు నువ్వుల పైరు వేసేచేలు ఈయేడు ఎక్కువైనవి. కృష్ణా, కర్నూలు జిల్లాలలోతప్ప మిగతా అన్నిజిల్లాల్లోనూనువ్వులు వేసిన చేలు ఎక్కువయినవి. శ్రీకాకుళం, విశాఖపట్టణం, ఉభయగోదావరి జిల్లాలూ, అనంతపురం జిల్లాలలో రాష్ట్రంమొత్తంలో నువ్వుపంటలు వేసిన విస్తీర్ణంలో నూటికి 90 వంతులున్నవి. పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాలో తప్ప మిగతా అన్నిజిల్లాల్లోనూ పంటబాగా ఉన్నది. 82 2/7 పౌన్లమణుగు లేక 3,200 తులాల నువ్వులధర 5-10-56 న రాజమండ్రిలో రు 32-8-0, కాకినాడలో 33-3-0, విజయనగరంలో రు: 0 ఉన్నది. కిందటిసంవత్సరం అదేకాలంలోఉన్న ధరలకంటే రాజమండ్రిలో నూటికి 49. 7 వంతులూ, కాకినాడలో 94. 5 వంతులూ విజయనగరంలో 33. 3 వంతులూ పెరిగినవి. జిల్లాలవారి వివరాలు:—

1956-57 నువ్వుల పంట వివరాలు

జిల్లా	సాగుభూమి వందల ఎకరాలలో 1956-57 లో	1955-56 లో	గత రబీ సగటు	కిందటేటి కంటే	నువ్వులతోటల పెరుగుదల లేక తగ్గుదల గత అయిదు సంవత్సరాల కంటే
శ్రీకాకుళం	278	265	251	+4.9	+10. 7
విశాఖ పట్టణం	568	541	540	+4.9	+5.21
తూర్పు గోదావరి	472	450	435	+4.9	+8. 5
పశ్చిమ గోదావరి	501	478	448	+4.8	+11. 8
కృష్ణా	50	56	59	-10.7	-15. 2
గుంటూరు	19	18	17	+5.6	+11. 7
నెల్లూరు	48	45	42	+6.7	+14. 3
అనంతపురం	330	324	314	+1.8	+5. 1
కర్నూలు	18	20	12	—10.0	+50. 0
కడప	10	9	9	+11.1	+11. 1
చిత్తూరు	31	30	30	+3.3	+3. 3
రాష్ట్రం మొ॥ మీద	2,325	2,236	2,157	+3.9	+7.8

మద్రాసు గవర్నరు పతీమణి శ్రీమతి జాన్ పంజాబు హాకీజట్టు కెప్టెనుకు చాంపియన్‌షిప్ ట్రాఫీని బహూకరిస్తున్నారు. ఇటలికి పోటీలో అందరికంటె ఎక్కువ పాయింట్లు వచ్చాయి.

క్రీడారంగం:

పొట్టిశ్రీరాములు మెమోరియల్ బాడ్మింటన్ టూర్నమెంటు

బాడ్మింటన్ పోటీల ఫలితాలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

నరసారావుపేట, ఫిబ్రవరి11: స్థానిక స్పోర్ట్సు యూనియన్ క్లబ్ యాజమాన్యం క్రింద ఇక్కడ డయమండ్ జ్యూబిలీక్లబ్ ఆవరణలో శ్రీ పొట్టిశ్రీరాములు మెమోరియల్ బాడ్మింటన్ టూర్నమెంటు జరిగినది.

బాడ్మింటన్ సింగిల్స్ (ఫైనల్)లో గెలుపొందిన వారు: నీలి స్పోర్ట్సు యూనియన్ క్లబ్ 'ఎ' జట్టు (జె. బిజర్న్ (కాప్షన్), కె. పాండురంగ ప్రసాద్, డి. అయ్యపురెడ్డి, ఎం. రామిరెడ్డి, కె. కేశవరెడ్డి) రన్నర్సు: లక్ష్మణ్ సింగ్, జట్టు (లక్ష్మణరావు, వంగలవంకటరెడ్డి, బూదయ్య, ఆశీర్వాదం,శేర్మ)

డబుల్స్ (మెన్) గెలుపొందిన వారు: వేణు డబుల్స్ (వేణుగోపాలరెడ్డి, హనుమంతరెడ్డి) రన్నర్సు: (ప్రసాద్ డబుల్సు (ప్రసాదరావు రంగాచారి.)

ఈ పోటీలలో గెలుపొందిన వారికి శ్రీ పూదోట శౌరయ్య బహుమతులు పంచిపెట్టారు. కార్యదర్శి శ్రీ కె. వీరరాఘవయ్య చౌదరి వందన సమర్పణచేశారు.

రంజీట్రోఫీ క్రికెట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: రంజీట్రోఫీ టోర్నమెంటు ఉత్తర మండలం ఫైనల్‌లో సర్వీసెస్ జట్టు ఈ రోజున ఢిల్లీని ఓడించింది. ఆట సమాప్తం కాని కారణంచేత మొదటి ఇన్నింగ్సులో ఢిల్లీకన్న ఎక్కువ పరుగులు చేసిన సర్వీసెస్ జట్టుకు గెలుపు లభించినది.

స్కోరు వివరాలు: సర్వీసెస్-289, 269. ఢిల్లీ-221, 7 వికెట్లకు 218.

భీమవరం కళాశాల వార్షిక ఆటల పోటీలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

భీమవరం, ఫిబ్రవరి 11: ఇక్కడి డి బి యు-జి. బి. కళాశాల వార్షిక ఆటలపోటీలు ఫిబ్రవరి 9 వ తేదీ సాయంకాలం సమాప్తమైనవి. బహుమతి ప్రదాన సందర్భంలో జరిగిన సభకు జిల్లా మునసబు శ్రీ సి. రంగనాయకులు అధ్యక్షత వహించారు. శాసనసభ్యుడు శ్రీ గాదిరాజు జగన్నాథరాజు పతాకం ప్రతిష్ఠించారు. శ్రీ జె. నారాయణమూర్తి వార్షిక నివేదిక సమర్పించారు.

ఆయా పోటీల ఫలితాలు ఈ క్రింది విధంగా ఉన్నవి:

100 మీటర్లు మార్థిల్సు: 1. బి. జి. కృపానందం. 2. బి. హెచ్. విస్సన్న రాజు.

షాట్ పుట్: 1. ఎస్. జ్ఞానరాజు. 2. ఎన్. అప్పారావు.

100 మీటర్లు: 1. బి. జి. కృపానందం. 2. బి. హెచ్. విస్సన్నరాజు.

బ్రాడ్ జంప్: 1. ఎన్. అప్పారావు. 2. బి. జి. కృపానందం.

200 మీటర్లు: 1. బి. జి. కృపానందం. 2. బి. హెచ్. విస్సన్నరాజు.

హైజంప్: 1. వి. హరినాథరావు. 2. ఎస్. కృష్ణమూర్తి.

50 మీటర్లు: 1. కుమారి జి. సౌందర్యవల్లి. 2. కుమారి ఎన్. మేరీ సోఫియా.

మ్యూజికల్ ఛెయిర్సు: 1. కుమారి కె. మణిరాయం. 2. కుమారి ఎన్. మేరీ సోఫియా:

బాల్ త్రో: 1. కుమారి ఎన్. మేరీ సోఫియా. 2. కుమారి సౌందర్యవల్లి.

డిస్కస్ త్రో: 1. కుమారి ఎన్. మేరీ సోఫియా. 2. కుమారి జి. సౌందర్యవల్లి.

షాట్ పుట్: 1. కుమారి ఎన్. మేరీ సోఫియా. 2. కుమారి జి. సౌందర్యవల్లి.

హాకవాల్డ్: 1. బి. బి. ఫ్రాంక్లిన్. 2. డి. సూర్యచంద్రరాజు.

జావెలిన్ త్రో: 1. డి. సూర్యచంద్రరాజు. 2. జి. లక్ష్మణరావు.

హాప్ స్టెప్ అండ్ జంప్: 1. టి. వి. సుబ్బారావు. 2. బి. బి. ఫ్రాంక్లిన్.

1,500 మీటర్లు: 1. బి. జి. కృపానందం. 2. ఎ. లక్ష్మణారాయణ.

4 × 110 మీటర్లు రిలే: 1 జాలీ బ్రదర్సు.

గోనెతో పరుగు: 1. కె. నరసింహారావు. 2. బి హెచ్. రామమూర్తి రాజు.

మహిళల రిక్రియేషన్ క్లబ్ ఆటలపోటీలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

బందరు, ఫిబ్రవరి 10: ఇక్కడి మహిళల రిక్రియేషన్ క్లబ్ ఆటలపోటీలు ఈ నెల మొదటి వారంలో జరిగినవి.

ఆయాపోటీల ఫలితాలు ఇవి: క్రీడతులు: పరుగు: 1. తులసీరత్నం. 2. బాల. 3. సరస్వతీబాబూరావు.

సెంచా, నిమ్మకాయపందెం: 1. సరస్వతీబాబూరావు. 2. తిరుపతిరావు. 3. లక్ష్మీభోగేశ్వరరావు.

రిలే: 1. తులసీరత్నం జట్టు, 2. తిరుపతిరావు జట్టు.

సూది, దారం పందెం: 1. తులసీరత్నం. 2. లక్ష్మీభోగేశ్వరరావు, 3. బాల.

మ్యూజికల్ ఛెయిర్సు: 1. సుశీలాదేవి, 2. తిరుపతిరావు, 3. సరస్వతీ బాబూరావు.

విచిత్ర వేషధారణ: 1. భూపేంద్రరావు. 2. తిరుపతిరావు. 3. రాధామణి.

వ్యాయామ విద్యాసంఘం

మదనపల్లి, ఫిబ్రవరి 12: ఆంధ్రప్రదేశ్ వ్యాయామ విద్యాసంఘ తాత్కాలిక కార్యనిర్వాహకవర్గం ఇక్కడ సమావేశమై, ఆంధ్రప్రదేశ్ వ్యాయామ విద్యావేత్తల సమావేశం మదనపల్లిలో ఏప్రిల్ నెలలో జరపడానికి తీర్మానించినది.

దక్షిణ రైల్వేపై దావా కొట్టివేత

తలుపువద్ద నుంచునిపడితే రైల్వేది బాధ్యత కాదు

ఒంగోలు, ఫిబ్రవరి 8: తన భర్త సాగ్రెంట్ శ్రీ సుబ్రహ్మణ్యం మరణానికి రైల్వేశాఖ అశ్రద్ధయే కారణమని ఆరోపిస్తూ శ్రీమతి ఎ. సరోజిని రు 10 వేలు పరిహారానికై దాఖలు చేసిన దావాను సబార్డినేట్ న్యాయమూర్తి శ్రీ ఎ. యల్. నరసింహారావు కొట్టివేశారు.

1954 మే 11 న శ్రీ సుబ్రహ్మణ్యం రాజమండ్రి నుంచి తిరిగి వస్తున్నారు. చినగంజాంలో తేనీరు సేవించి తిరిగి తన పెట్టెలో ఎక్కాలని చూశారు. కాని ఏమాత్రం ఖాళీలేనందున గుమ్మంవద్ద నిలబడ్డారు. సరిగా పైనే వ్రేలాడుతున్న నీటిగొట్టం ఆయన నెత్తిపై బలంగా తగిలినందున స్పృహతప్పి పడిపోయారు. ఒంగోలు ఆస్పత్రిలో చేర్చారు గాని మరణించారు. ఆయన నెలజీతం రు 175. ఇతర ఆధారాలు లేనందున పరిహారంగా రు 10 వేలు ఇవ్వాలని శ్రీమతి సరోజిని దావా వేశారు.

నిబంధనల నుల్లంఘించి తలుపువద్దగిర నిలబడి ప్రమాదవశాత్తు క్రిందబడి మరణించడానికి రైల్వేబాధ్యత వహించదని, న్యాయమూర్తి తీర్పునిస్తూ కోరు ఖర్చులు కూడా ప్రతివాదికిమ్మని ఆదేశించారు. (స్వ. వి.)

హైదరాబాదు వార్తలు

హైదరాబాదు, ఫిబ్రవరి 12: నికిందరాబాదు పురపాలక సంఘ సమావేశం ఈ నెల 20 వ తేదీన జరుగుతుంది.

శాస్త్రవేత్త శ్రీరామచంద్ర అయ్యర్ రాష్ట్రీయ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నిన్న గవర్నరును సందర్శించారు.

ఆర్థిక విచారణ సంఘం సభ్యుల గౌరవార్థం రాజభవనంలో గవర్నరు దంపతులు నిన్న విందుచేశారు.

శ్రీ డి. రామకృష్ణరావు అధ్యక్షుడుగా శ్రీయుతులు కృష్ణస్వామి, ఎస్. శ్రీరాములు టి. అంజయ్యగారలు కార్యదర్శులుగా, శ్రీ పి. రాములు కోశాధికారిగా హైదరాబాదు మున్నూరు కాపుయువక మండలి కొత్త కార్యవర్గం ఎన్నికయినారు.

ఆకాశవాణి

శుక్రవారం ఫిబ్రవరి 15

హైదరాబాద్ (411 మీటర్లు)

ఉ॥ 6-50 సుప్రభాత్ 7 తె. వా. 7.15 కార్యక్రమ వివరణ 7-45 క. వా. 8 అం. వా. 8-15 హిం. వా. 8-30 కె. డి. కటేకర్ 8-45 గీత్.

మ॥ 12-30 గీత్, భజన్ 12-50 మ. వా. 1 మహిళా సమాజం 1-45 నాదస్వరం 1-50 తె. వా. 2 ప్రసార సమాప్తి 3-45 పాఠశాలలకు.

సా॥ 5-30 గీత్ 5-40 స్థానిక ప్రకటనలు 5-45 హిందూస్థానీ సంగీతపాఠం 6 గాంధీచర్చ 6-10 కిషన్‌లాల్ 6-30 గ్రామసీమ 7 తె. వా. 7-15 గ్రామసీమ 7-30 నేరునూరి కృష్ణమూర్తి 9 అం. వా. 9-15 ఉ. వా. 9-30 గీతావళి 9-50 కె. డి. కటేకర్ 10-30 ప్రసారసమాప్తి.

విజయవాడ (357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని, 7. తె. వా, 7-15 గాంధీచర్చ, 7-30. వీణ. 8. అం. వా.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలకు, 1. గీత మంజరి, 1-30. వాద్యసంగీతం, 1-40. హిం. వా, 1-50. తె. వా. 2. క్లారినెట్, 2-10 ఉన్నత పాఠశాలలకు, 2-40 క్లారినెట్, 2-50 ఉన్నత పాఠశాలలకు.

సా॥ 5-30. ఆర్. పార్వతి, 6. స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 మద్రాసు'ఎ'వలె, 9. అం. వా, 9-15, సంగీత రూపకం, 9-30. గీతావళి, 9-50 వాద్యసంగీతం, 10. మల్లాది శ్రీరామమూర్తి, 10-30. ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ) (819.1, 31.28 మీటర్లు)

ఉ॥ 6-50 స్వాగతం 6-55 కార్యక్రమ వివరణ 7 వాద్య సమ్మేళనం 7-15 తె. వా. 7-30 తిరు రామేశ్వరం.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలకు 1 మాదర్ నిగప్పి 1-30 గీతమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమాలిక 2 తె. వా. 2-10 ఉన్నత పాఠశాలలకు 2-40 వయొలిన్ 2-50 ప్రాథమిక పాఠశాలలకు.

సా॥ 5 పాశ్చాత్య సంగీతం 5-30 ఎస్. రాజా 6-5 ప్రాంతీయ వార్తలు 6-15 వీణ 6-45 గాత్ర సంగీతం 7-15 తె. వా. 7-30 టి. కె. రంగాచారి 9 జంత్ర సమ్మేళనం 9-15 నాట్టుపాడల్ గళ్ 9-30 సుగమ సంగీత్ 9-50 వాద్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి) (211.3, 41.32 మీటర్లు)

ఉ॥ 6-50 ఎ వలె; 7 తె వా 7-15 ఉదయ గానం 7-30 ఎ వలె 8 ఆంగ్ల వా.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం, 12.30 మాధ్యమిక పాఠశాలలకు 1 గీతి మాలిక 1-30 ఆంగ్ల వా 1-40 గానమంజరి 1-50 తె. వా. 2 గీతమంజరి 2-10 ఉన్నత పాఠశాలలకు 2-40 క్లారినెట్ 2-50 ప్రాథమిక పాఠశాలలకు.

సా॥ 5 ఎ వలె 5-30 గాంధీ చర్చ 5-50 స్థానిక ప్రకటనలు 6 అం వా. 6-05 ప్రాంతీయ వా 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె వా 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ వలె 9 అం. వా 9-15 ఆంగ్ల ప్రసంగం 9-35 ఎ వలె 10-35 ప్రసార సమాప్తి.

న్యూయార్క్ దూది మార్చి వాయిదా ధరలు

న్యూయార్క్, ఫిబ్రవరి 12: న్యూయార్క్, కాటన్ మార్కెట్ ధరలు నేడీ విధంగా ఉన్నవి:

నేటి ప్రారంభి ధర	35.19
నేటి ముగింపు ధర	35.38

మదరాసు ధరలు

మదరాసు, ఫిబ్రవరి 18:

బంగారం నిండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను కిలో ఎష్టర్లుబొమ్మ సేల్సుటాక్సుతో సహా రు. 70-10-0

పెట్లాబంగారం తులం రు. 109-12-0

మూసి బంగారు రు. 108 4-0

వీసనండి తులం 100 కి రెడి 186-12-0

చిల్లర ధర రు. 1-15-0

వేరుశనగ

(551 పా॥ 1-కి ఎక్సుకోస్తా కిడ్డింగులు మెషిన్ సేల్సుటాక్సుతో సహా డిశెంబరు రు. 155-161

వేరుశెనగనూనె ఎక్సు పిల్లర్ కిలో 8% 500 పా.) రెడిచిల్లరధర 319-320

కొబ్బరినూనె (37½ పౌనులు సేల్సుటాక్సు అదనం, అంబుబార్కు రు. 80-12-9

ఎం. ఎస్. బ్రాండ్ పిబ్బా 81-8-9

రాజా రు. 80-12-9

ఆముదం

తిరుపత్తూరు (500 పా.) రు. 875-0-0

సేలం 'లోటస్ స్పెషిక్' బ్రాండు 37½ పా. 29-0-9

పంచదార

సామర్లకోట (2 అండరు) 90-14-0-91-6-0

రాష్ట్రంలో ఎండ్ల ధరలు

హైదరాబాదు, ఫిబ్రవరి 9: ఆంధ్రప్రాంతంలోని ప్రధాన కేంద్రాలలో ఎండ్లధరలు జనవరి 31 వ తేదీతో అంతమైన వారంలో ఈ క్ర

రైల్వే పనివారల జాతీయ సమాఖ్య ప్రతినిధులు, 18 ఇతర ప్రాంతీయ రైల్వే కార్మిక సంఘాల ప్రతినిధులు కేంద్ర రైల్వేలమంత్రి శ్రీ జగజీవనరాంతో యీనెల 10-న చర్చలు జరిపారు.

హత్యలు, దోపిడీలుతప్ప కమ్యూనిస్టులు చేసిన ఘనకార్య మేది?

తప్పుడు ప్రచారానికి మోసపోవద్దని తెలంగాణ ప్రజలకు ధేబర్ హెచ్చరిక

మహబూబాబాదు, ఫిబ్రవరి 8:— "భారత పౌరులందరూ ఒక ఒక కుటుంబానికి చెందినవారు. శాంతియుత మార్గాలద్వారా ఇంతవరకూ అనేక సమస్యలను పరిష్కరించుకున్నాం. ప్రతిపక్షాలు చేసే ప్రచారానికి మోసపోక ఇకముందటకూడా కాంగ్రెసుపై విశ్వాసముంచి మీరంతా సహకరిస్తారని ఆశిస్తున్నాను" అని అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీయు. ఎన్. ధేబర్ నిన్న సాయంత్రం ఇక్కడ ప్రసంగిస్తూ అన్నారు.

శ్రీ ధేబర్ వెంట శ్రీయుతులు ఎం.ఎస్. రాజలింగం, కంకిపాటి రామారావు, గాదివెంకటరెడ్డి, ఎన్. నరోత్తమ రెడ్డి, అయ్యాదేవర కాళేశ్వరరావు, టి. హయగ్రీవాచారి ప్రభృతులు వచ్చారు. సమావేశానికి సుమారు 12 వందలమంది హాజరయ్యారు.

శ్రీ ధేబర్ తమ ప్రసంగంలో ఇలా చెప్పారు: "తెలంగాణా భారతదేశంలో ప్రసిద్ధమైన ప్రాంతం. ఇక్కడి అనేకమంది వీరులు కత్తులు, తుపాకులు పట్టుకుని ఇటీవల కొన్ని సంవత్సరాల క్రితం అమాయక ప్రజలపై దౌర్జన్యాలు జరిపి సంగతి మీరంతా ఎరిగినవిషయమే. అయితే వీరి దౌర్జన్యాలు అసే కాలే సాగలేకపోయాయి. భారత ప్రభుత్వం శాంతిభద్రతలను కాపాడుటకు సైన్యాలు పంపింది. అంతటితో వీరి ఆటలుకట్టాయి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ కూడా ఏర్పడింది."

"దేశానికి స్వాతంత్ర్యం లభించిన తరువాత మనలను అనేక సమస్యలు ఎదుర్కొన్నాయి. కాంగ్రెసు ప్రభుత్వం క్రమంగా వాటినన్నిటినీ పరిష్కరించింది. ఆహారధాన్యాలు, వస్త్రం [illegible] నిత్యావసర వస్తువులపై [illegible] తీసివేయటం జరిగింది. గత కొద్ది సంవత్సరాలలోను దేశంలో అదనంగా 150 లక్షల ఎకరాల భూమి సాగులోకి వచ్చింది. తుంగభద్ర ప్రాజెక్టు పని ఇంకా రెండు సంవత్సరాలలో పూర్తి అవుతుంది. సాగార్జున సాగరం క్రింద 200 టదరపు మైళ్ళ వైశాల్యంతో ప్రపంచంలోనే అతిపెద్ద సరస్సు నిర్మిస్తారు. నిరుద్యోగ సమస్యను, నిరక్షరాస్యుల సమస్యను కూడా కాంగ్రెసుప్రభుత్వం క్రాంతివరకూ పరిష్కరించిందనే చెప్పాలి."

"కమ్యూనిస్టులు ప్రజలపైబడి వాళ్ళు, దోపిడీలు చేయుటంతప్ప నిర్మాణాత్మకంగా అమలు జరిపిన అభివృద్ధి పనులంటూ వీరివి లేవు. ఏపని చెయ్యాలన్నా ఆలోచనతో చెయ్యాలిగాని కత్తులు, తుపాకులతో సాధించేదేమీ లేదు. రష్యా రాయభారులు శ్రీయుతులు కృష్ణమేనన్ ప్రభృతులు కూడా భారతదేశంలో కాంగ్రెసు సాధించిన మహత్తర అభివృద్ధిని స్వయంగా చూచి మెచ్చుకున్నారు. అయినప్పటికీ మన దేశంలోని కమ్యూనిస్టులకు ఇవేమీ కనుపించవు. వారు కాంగ్రెసుచేసిన ప్రతి పనినీ కోపెర్ల కళ్ళతో చూస్తారు. అందువల్ల వారికి సత్యం గోచరించదు. వారుచేసే అసత్య ప్రచారాలను నమ్మి మీరు మోసపోక కాంగ్రెసు అభ్యర్థులనే గెలిపించి దేశపురోభివృద్ధికి తోడ్పడవలసిందని విజ్ఞప్తి చేస్తున్నాను."

అనంతరం శ్రీ ఐ. మధుసూదన్ కూడా ప్రసంగించారు.

తెనాలి నియోజకవర్గం

కమ్యూనిస్టులపై గ్రామస్థుల వెగటు

పిడుగురాళ్లు, ఫిబ్రవరి 10: మాచవరం గ్రామంలో సుమారు 40 మంది హరిజనులకు, క్రైస్తవులకు కమ్యూనిస్టు పక్షం అనుసరిస్తున్న విధానాలు నచ్చనందువల్ల కాంగ్రెసులో చేరి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎస్. జి. రంగానికి బలపరిచేందుకు నిశ్చయించుకొన్నారు. కమ్యూనిస్టు ప్రాబల్యం హెచ్చుగా ఉండే ఈ ప్రాంతంలోని మరికొన్ని గ్రామాలనుంచి కూడా ఇలాంటి విషయాలే తెలియవచ్చాయి.

గత ఎన్నికలలో కమ్యూనిస్టు పక్షం తరఫున ప్రచారం చేసిన మాచవరం బుర్రకథ దళం ఈమారు వారిని త్రోసిపుచ్చి కాంగ్రెసుతో సహకరిస్తోంది. ఈ దళంలో శ్రీయుతులు ఎం. ప్రభుదాస్, ఎస్. రామయ్య, జి. నీలాంబరం ఉన్నారు. గ్రామంలోని మరో బుర్రకథ దళం కూడా కమ్యూనిస్టు పక్షాన్ని విడనాడి కాంగ్రెసులో చేరింది.

ముస్లింలు కాంగ్రెస్‌ను బలపర్చాలి

ద. భా. ముస్లిం పరిషత్ విజ్ఞప్తి

హైదరాబాదు, ఫిబ్రవరి 12: ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులనే బలపరచవలసిందిగా ముస్లిమ్‌లకు దక్షిణ భారత ముస్లిమ్ పరిషత్తు తాత్కాలిక కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. శ్రీ ఎమ్. ఎమ్. అల్లాపిచ్చై అధ్యక్షతన ఈ కార్యవర్గం సమావేశాలు నిన్నా మొన్నా జరిగినవి.

తీర్మానంలో ఇట్లా ఉన్నది: "మతరాజకీయాలు సమాజానికి చేరుపు చేస్తాయి. వాటివల్ల అల్ప సంఖ్యాకులకు మరీ ఎక్కువ చెరుపుజరిగే ప్రమాదం ఉన్నది. అందువల్ల ఈ ఎన్నికలలో ముస్లిమ్‌లందరూ కాంగ్రెసు అభ్యర్థులనే బలపరచాలి. "శాశ్వత" రాజ్యస్థాపనకు శ్రీ జవహర్ లాల్ నెహ్రూ నాయకత్వాన కాంగ్రెసు సంస్థ కృషిచేస్తున్నది. కనుక ముస్లిమ్‌లందరూ కాంగ్రెసులో చేరి కాంగ్రెసు సంస్థను బలపరచాలి."

ఆయా రాష్ట్రాలలో ముస్లిమ్ పరిషత్తు సమావేశ కర్తలుగా ఈ క్రింది వారిని నియమించారు.

మదరాసు—శ్రీ అబ్దుల్ లతీఫ్ ఫరూక్,

ఆంధ్రప్రదేశ్ — శ్రీ యూనస్ సలీం;

మైసూరు—శ్రీ హబీబుల్లా ఖాన్;

కేరళ—శ్రీ మొయిద్దీన్ మౌలా. వీరు రాష్ట్రసంఘాలను ఏర్పాటు చేస్తారు. జిల్లా, తాలూకా సంఘాలను రాష్ట్ర సంఘాలు ఏర్పాటు చేస్తవి.

పరిషత్ ఆశయం

పత్రికల ప్రతినిధులకు శ్రీ అల్లాపిచ్చై ఇట్లా చెప్పారు: "ముస్లిమ్‌ల దృష్టిని మత రాజకీయాలనుంచి తప్పించడమే పరిషత్తు ప్రధానాశయం. మతాలతో నిమిత్తం లేకుండా పనిచేసే రాజకీయ పక్షాలలో ముస్లిమ్‌లు చేరవచ్చని దక్షిణభారత ముస్లిమ్ పరిషత్తు అంటుంది. అయితే అనన్యమైన ప్రజాసేవ చేసిన సంస్థ కనుక కాంగ్రెసుకే పరిషత్తు అధిక ప్రాముఖ్యం ఇస్తుంది."

"ముస్లిమ్‌లు కమ్యూనిస్టు పార్టీలో చేరడము సేదే లేదు. పార్టీ ప్రజాస్వామ్యపరమైనదే అయినా ముస్లిమ్ లీగ్‌తో, ఎన్నికలకోసమని ప్రజాస్వామ్యపక్షపు పార్టీ ఒడంబడిక కుదుర్చుకున్నది. అంటే జాతీయ వ్యతిరేక విధానాలను అవలంబించిందన్నమాట: ముస్లిమ్ పరిషత్తు కార్యక్రమాలను నెమ్మదిమీదట ఉత్తర భారతంలోకి కూడా వ్యాపింపచేస్తాం. మత విషయంనుంచి ముస్లిమ్‌ల దృష్టిని ఇతర ప్రయోజనకర అంశాలపైకి మరలించి కాంగ్రెసు సభ్యులుగా వారందరినీ చేర్పించిన తరువాత ముస్లిమ్ పరిషత్తు అనవసరమవుతుంది."

ముస్లిమ్ లందరినీ మళ్ళీ జాతీయ సంస్థలోకి తీసుకు వచ్చేందుకే ముస్లిమ్ పరిషత్తు ఏర్పడిందని శ్రీ అబ్దుల్ లతీఫ్ ఫరూకీ అన్నారు.

సర్కార్ జిల్లాల్లో స్త్రీ ఓటర్లే ఎక్కువ

తెలంగాణ రాయలసీమల్లో పురుషులు అధికం

హైదరాబాదు, ఫిబ్రవరి 11: శ్రీకాకుళం, విశాఖపట్టణం, ఉభయ గోదావరిజిల్లాల్లోని పురుషులకంటే స్త్రీలే ఎక్కువమంది వోటర్లు.

నియోజకవర్గాలవారీ వివరాలనుబట్టి రాష్ట్రమంతటిలోనూ మొత్తం 1,76,60,665 మంది వోటర్లు. వచ్చే ఎన్నికలలో వోటు చేయవలసివున్నది.

కోస్తాప్రాంతంలోని ఈ నాలుగు జిల్లాల్లోనూ పురుషులకంటే స్త్రీలే ఎక్కువమంది వోటర్లు. తెలంగాణా, రాయలసీమజిల్లాల్లో స్త్రీలలో కంటే పురుషులలోనే ఎక్కువమంది వోటర్లున్నారు. రాష్ట్రం మొత్తంమీద స్త్రీ పురుషుల వోటర్ల నిష్పత్తి 51:49 లో ఉన్నది.

పోటీలేని ఎన్నికలు

39 స్థానాలలో 33 కాంగ్రెసువశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: ఎన్నికల సంఘానికి యీరోజువరకు అందిన సమాచారాన్ని బట్టి, వివిధరాష్ట్ర శాసన సభలకు యిప్పటికే 39 మంది అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నికయినారు.

వీరిలో కాంగ్రెసు 33, స్వతంత్రులు 2, సంపాదించారు. మిగతా స్థానాల వివరాలు తెలియటంలేదు.

రాష్ట్రాలవారీగావివరాలు.ఆంధ్ర 4-అస్సాం 6-బొంబాయి 8-కేరళ 1-మధ్యప్రదేశ్ 8-మద్రాసు 8-మైసూరు 8-ఒరిస్సా 1-పంజాబ్ 1-రాజస్థాన్ 4-ఉత్తరప్రదేశ్ 5.

కోయంబత్తూరు జిల్లాలో కాంగ్రెసు గెలుపు

కోయంబత్తూరు, ఫిబ్రవరి 12: కోయంబత్తూరు జిల్లాలో శ్రీ యన్. కోటీశ్వరన్ (స్వ) ఎన్నికలనుంచి విరమించిన కారణాన ఆ జిల్లాలో కాంగ్రెసుకు ప్రథమ విజయం చేకూరింది.

గోబిచెట్టిపాళెం రివిన్యూ డివిజనల్ అధికారి శ్రీ రామస్‌నాయరు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె. యల్. రామస్వామి మద్రాసురాష్ట్ర శాసనసభకు అందువల ఎన్నికైనట్లు ప్రకటించారు. దీనితో మద్రాసు శాసనసభకు పోటీలేక ఎన్నికైన సభ్యులసంఖ్య మూడు అయింది.

45 ఏళ్లలో 25% వడ్డీఇచ్చే బ్రిటిష్ ఋణం

లండన్, ఫిబ్రవరి 12:— 1959 మొదలు 2004 సంవత్సరాలలో వసూళ్ళు యిచ్చే దీర్ఘకాలిక ఋణాలు మొత్తం 80 కోట్ల పౌనులు తీసుకుంటారని బ్రిటిష్ ఖజానాశాఖ ప్రకటించింది.

ఋణ పత్రాలపై వడ్డీరేటు 3½% మాత్రమే ఉన్నప్పటికీ, పత్రాలను అసలు విలువలో 80% విలువకే అమ్ముతారు. కాబట్టి, ఈ పత్రాలుకొనేవారికి 42 మొదలు 47 ఏళ్ళకు 25% వడ్డీ గిట్టుబాటవుతుంది.

ఇటువంటి సెట్టుబడివల్ల వచ్చే ఆదాయంపై అమెరికాలోమాదిరి బ్రిటన్‌లో పన్ను లేదు.

స్వల్పకాలిక ఋణాలు మరీ కేగుపోయినప్పుడు తీర్చేయ్యడానికి ఇదొక పద్ధతి.

మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం యీనెల 11-న విలేఖరులతో ప్రసంగిస్తూ ప్రథమ ప్రణాళికా కాలంలో విద్యారంగంలో విజయాలను వివరించారు.

మార్షల్ ఝుకోవ్ యీనెల 9-న శ్రీ నెహ్రూను కలుసుకుని రెండేడుగుల కంచుప్రతిమను బహూకరించారు. ఈ ప్రతిమపై ఒక సైనికుడు, ఒక వైమానికుడు, ఒక నావికుడు, ముగురిరూపాలను చెక్కారు. భారత సైన్యాలకు సోవియట్ సైనాల తరఫున యీ బహూకరణ జరిగింది. శ్రీ నెహ్రూ, శ్రీ ఝుకోవ్, రక్షణశాఖ అనుసంధానోద్యోగి మేజరు జనరల్ శ్రీ మెహితే ఇందులో వున్నారు.

హైదరాబాదులో కాంగ్రెసు ప్రచారం

ఊరేగింపుపై కొందరు యువకుల అల్లరిచర్య

హైదరాబాదు, ఫిబ్రవరి 12: నగరములో ఎన్నికల ప్రచారం సందర్భంలో ఎంతో ఆవేశం కలిగించే పరిస్థితివచ్చినా, ప్రశాంతంగా వ్యవహరించి వలసిందిగానూ, స్థిరచిత్తంతో శాంతంగా వ్యవహరించి వలసిందిగానూ కాంగ్రెసు కార్యకర్తలకు నగర కాంగ్రెసు ఎన్నికల ప్రచార సంఘం తరఫున శ్రీ జైస్వాల్ విజ్ఞప్తి చేస్తున్నారు. ఇవాళ ఉదయం ఒక ఊరేగింపు సందర్భంలో కాంగ్రెసు పక్షం యువకులు చూపిన నిబ్బరాన్ని, స్థిరచిత్తాన్నీ ప్రకటనలో శ్రీ జైస్వాల్ ప్రశంసించారు.

కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ వినాయకరావు విద్యాలంకర్, వట్టూరి బసవరాజుగారలూ, పండితి నరేంద్రజీ, శ్రీ నరసింగప్రసాద్ జైస్వాల్‌ల అభ్యర్థనపై నేటి ఉదయం ఒక ఊరేగింపు బయలుదేరింది. ఊరేగింపు పాతమల్లేపల్లిగుండా వెళ్తూండగా ఓ డజనుమంది కుర్రవాళ్లు మంత్రికి వ్యతిరేక నినాదాలు చేసి ఒకపాతపెట్టె డొక్కన్ను విసిరారు. సత్తెయ్య అనే వ్యక్తికి దెబ్బలు తగిలినవి. స్వతంత్ర అభ్యర్థికి అనుకూలంగానూ, కాంగ్రెసు అభ్యర్థికి వ్యతిరేకంగానూ ఈ యువకులు నినాదాలు చేశారు. అంతలో ఒక పోలీస్ వాన్ ఒకటి అటు రావడం చూచి యువకులు పారిపోయారు. ఈ సందర్భంలో కాంగ్రెసుపక్షం యువకులు చూపిన ప్రశాంత వైఖరిని శ్రీ నరసింగప్రసాద్ జైస్వాల్ ప్రశంసించారు.

ప్రజలు విశ్వసించే ప్రతిపక్షాలు కావాలి

భీమవరం సభలో ముఖ్యమంత్రి ప్రసంగం

భీమవరం, ఫిబ్రవరి 11: "ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న ప్రతిపక్షాలు కావాలన్నమాట వాస్తవమే. అయితే కమ్యూనిస్టు పక్షానికి అర్హత ఉన్నదా అనేదే ప్రశ్న" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

సమావేశానికి సుమారు 8 వేలమంది ప్రజలు హాజరయ్యారు.

శ్రీ సంజీవ రెడ్డి ఇంకా ఇలా చెప్పారు: "దేశానికి స్వాతంత్ర్యం లభించిం తరువాత కాంగ్రెసు ప్రభుత్వం ఇంచుమించు స్వయం సమృద్ధిని సాధించింది. రష్యాలో 40 సంవత్సరాలు కష్టపడి సాధించిన అభివృద్ధిని మనం నాలుగు సంవత్సరాలలో పొందాం. ప్రపంచ దేశాలన్నీ కూడా కాంగ్రెసు అమలు జరిపిన కార్యక్రమాలను చూచి ఆశ్చర్యం ప్రకటించాయి. దేశంలో తమను అనుసరించే వారు ఎవ్వరూ లేరని కమ్యూనిస్టులు ఈనాడు గ్రహించారు. 4,5 సంవత్సరాలక్రితం వరకూ కూడా వారు చేసిన దౌర్జన్యాలను ప్రజలు ఇంకా మరచిపోలేదు. ప్రజాస్వామ్యకుల మని చెప్పుకునే శ్రీయుతులు రాజేశ్వరరావు, బసవపున్నయ్య, హనుమంతరావు ప్రభృతులు ఈమారు ఎన్నికలలో ఎందుకు వోటి చెయటం లేదో మనకు తెలియకపోలేదు. నిజానికి ప్రజలకు వీరిపై విశ్వాసం లేదు."

"ఆంధ్ర ప్రదేశ్‌లో ముఖ్యంగా ఆంధ్ర జిల్లాలలో కాంగ్రెసు అభ్యర్థులకు విజయం చేకూరటం తథ్యం. అయితే ఆ విజయం నూటికి నూరువంతులూ చేకూరేందుకు మీరంతా సహకరించాలి.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు కూడా మాట్లాడారు.

కాంబోడియా మంత్రివర్గం

కలకత్తా, ఫిబ్రవరి 12: కాంబోడియాలో మంత్రివర్గం మారవలసిన అవసరం లేదనీ, తిరిగి తాను ప్రధానమంత్రి పదవి స్వీకరించవలసిన అవసరంకనపడ్డం లేదనీ, సిహనోక్ శనివారం రాత్రి ఇక్కడి దిగిన సిహనోక్ రాకుమారుడు విలేఖరులతో అన్నారు.

తాయ్‌లాండ్‌తో కాంబోడియాకు సమస్యలూ వివాదాలూ ఇప్పుడేవీ లేవన్నారు. రెండు రాజ్యాల మధ్య ఆర్థికరంగంలో మంచి సహకారం సాగుతోందన్నారు.

చైనా సహాయం

చైనాప్రధాని శ్రీ చౌ-ఎన్-లై పరమ నిష్ఠతో పంచశీల సిద్ధాంతాలను అనుసరిస్తున్నారన్నారు. కాంబోడియాలో కాగితం, సిమెంటు, వస్త్రం, గూలు, ప్లైవుడ్ పరిశ్రమల స్థాపనకు చైనా సహాయం చేస్తోందని తెలిపారు.

కాంబోడియాలో అమెరికన్ స్థావరాలు కాని మరెవరిస్థావరాలు కాని లేవనీ, తమదేశం తిట్టస్థవిధానం అనుసరిస్తోందనీ వీరు స్పష్టపరిచారు.

'కాశ్మీరు ఎన్నికల సమస్య కాదు'

కాంగ్రెసు ప్రచారంపై శ్రీ అజయ ఘోష్ విమర్శ

హైదరాబాదు, ఫిబ్రవరి 12: కాశ్మీరు అత్యంతాభిమానుల కాశ్మీరు సమస్యను కాంగ్రెసు ఎన్నికలలో వోట్లు సంపాదించుకోడానికి వినియోగించుకొంటున్నదని అఖిలభారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ ఘోష్ ఆరోపించారు.

కమ్యూనిస్టుల నాయకత్వంలోని ప్రజాసంఘటన (పి. డి. ఎఫ్) ఎన్నికల ప్రచారసభలో ప్రసంగిస్తూ "కాశ్మీరు సమస్యను ఐక్యరాజ్య సమితికి తీసుకు వెళ్లివద్దనీ ముఖాముఖి సమాలోచనల ద్వారా పరిష్కరించమనీ ఆనాడు ప్రతిపక్షాలు చెప్పినా ప్రభుత్వం వినలేదు. ఇక ఇప్పుడుఆ సమస్యను సమితికి తీసుకు వెళ్ళినందున వచ్చిన పర్యవసానాలకు కాంగ్రెసు ప్రభుత్వమే బాధ్యతి వహించాలి" అని శ్రీ ఘోష్ అన్నారు.

గోవా స్వాతంత్ర్యోద్యమానికి తమ పార్టీ స్వచ్ఛంద సేవకులను పంపించిన సంగతిని ప్రస్తావించి, "కాశ్మీరు సమస్యను ఎన్నికల సమస్యగా కాంగ్రెసు రూపొందించడం అంటే ఈ సమస్య సందర్భంలో దేశం అంతా సమైక్యంగా లేదని ప్రపంచానికి చెప్పడమన్నమాట ఆవిధంగా ప్రపంచంలో భారతి జాతికి కాంగ్రెసు తలవంపులు తెస్తున్నది" అని శ్రీ ఘోష్ విమర్శించారు.

స్వరాజ్యం రాకముందు కాంగ్రెసు చేసిన సేవనుబట్టి కాక, స్వరాజ్యం వచ్చిన తరువాత కాంగ్రెసు ప్రభుత్వాలు ఏమి చేసినదీ పరిశీలించి కాంగ్రెసు అభ్యర్థులకు వోట్లు ఇవ్వాలన్నారు. శ్రీ నెహ్రూ తన్నే మరి పరూ ఇతర పరిపాలనను, వ్యవహారాలను సక్రమంగా నిర్వహించలేని కాంగ్రెసువారు చేస్తున్న ప్రచారాన్ని శ్రీ అజయ ఘోష్ విమర్శించారు. కాస్త ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెసు ప్రభుత్వాలు పనిచెయ్యడం లేదన్నారు. విశేషాయుల అజమాయిషీలో ఉంటున్న బొగ్గుగనులూ, జూటమిల్లులువంటి వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోలేదు సరిగదా కనీసం ఇంతకంటే ఎక్కువ జాతీయ వస్తే ప్రభుత్వానికి ఇవ్వాలనఅయినా నిర్ణయించనందుకు భారతి ప్రభుత్వాన్ని విమర్శించారు. స్వరాజ్యంకోసం పోరాటం సాగించినట్లేసామ్యవాదసమాజ వ్యవస్థను నెలకొల్పేందుకు ప్రజలు అవిరళకృషీ చేయడం అవసరమన్నారు. సమైక్యమై తమ స్థితిగతులను బాగుచేసుకునేందుకు ఈ ఎన్నికలు దోహదకరం, మధ్య తరగతికి అవకాశం ఇస్తున్నదని శ్రీ ఘోష్ వివరించారు.

కామన్వెల్త్ మంత్రి మండలి

బ్రిటిష్ కార్మికపక్ష సభ్యుల ప్రతిపాదన

లండన్, ఫిబ్రవరి 12: కామన్వెల్త్ రాజ్యాల ఆర్థిక, రాజకీయ, సామాజికాభివృద్ధి సమస్యలను చర్చించడం కోసం, కామన్వెల్త్ మంత్రి మండలి సలహా సంఘాలను నెలకొల్పే విషయం ఇతర కామన్వెల్త్ రాజ్యాలతో చర్చించాలని బ్రిటిష్ ప్రభుత్వానికి సూచిస్తూ, పార్లమెంటులో కార్మిక పక్షసభ్యులు ఎనిమిదిమంది ఒక తీర్మానం ప్రతిపాదించారు

ఇది అనధికారతీర్మానం అయినందువల్ల, చర్చిస్తారో లేదో ముందు బాలట్ ద్వారా నిర్ణయం కావలసిఉంది.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

డివిజనల్ సూపరింటెండెంటు, దక్షిణరైల్వే, బెజవాడవారు ఈ దిగువ వివరించిన పనులకు సీల్డు లంప్ సమ్‌కం పర్సంటేజి షెడ్యూలు కెండర్లు 25-2-57 మ. 12 గంటలకు దాటకుండా చేరునట్లు కోరుచున్నారు.

వరుస నెం.	పని పేరు	చెల్లించవలసిన బయానా మొత్తం
1.	బ్రిటసంట: బెజవాడ డివిజన్ బ్రిటసంటలో 1 వ లైపు—10 యూనిట్లు—సిబ్బంది యిండ్లు కట్టుటకు. సుమారు ఖరీదు రు. 13,640	రు. 682

టెండరు ఫారములు అమ్మబడు ఆఖరు తేది 21-2-57 మ. 8 గంటలు.

మద్రాసు, దక్షిణరైల్వే, చీఫ్ క్యాషియర్‌కు బయానా మొత్తం చెల్లించుటకు ఆఖరు తేది 23-2-57 మ. 12.

తదితర వివరములు డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్ బ్రాంచి) బెజవాడ వారినుండి పొందవచ్చును.

బంగారము లేక మట్టి

మీ ఎన్నిక ఏది?

వర్జీనియా బ్యారను పొగాకు తోటను సంతృప్తికరముగా పెంచుట ఒకవంతుమాత్రమే. సరిగా క్యూరింగు చేయక పోవడంవల్ల ఒకటవ రకమైన తోటలుగూడ నాశనము కాబడుచున్నవి. ఒక బ్యారనుకు ఎక్కించిన పొగాకును బంగారముగాగాని మట్టిగాగాని చేయుట మీ చేతులలో యున్నది.

ఒక మాదిరి మంచి తోటయైనను, దానినుంచి సంతృప్తికరమైన క్యూరింగును తయారు చేయుట యీ దిగువ పద్ధతులమీద ఆధారపడియున్నది.

1. సరియైన పరువులోనున్న ఆకునే రెలచుట.
2. పచ్చి ఆకు కట్టబడి వగైరాలు చేయునపుడు సుకుమారమును చూపుట.
3. కట్టుబడికి పూర్వము పచ్చి ఆకును గ్రేడింగుచేసి ఎక్కువ పరువుకు వచ్చిన ఆకును క్రింది తంతెలలోను, తక్కువ పరువులోయున్న ఆకును పై తంతెలలోను ఎక్కించుట.
4. వెన్నుకు, వెన్నుయుండునట్లు కట్టుబడిచేసి వత్తిడి లేకుండా కర్రకు మోయినుగా సరిపోవునన్ని గుత్తులను మాత్రమే అల్లుట.
5. పరిమితి మించి బారనుకు కర్రలను ఎక్కించకుండా యుండుట.
6. సక్రమమైన క్యూరింగు పద్ధతులను అవలంబించుట.
7. ఎండురాకు నుంచి కర్రలను సరియైన పదునులో కర్రలమండె చేయుట.

పైన నిరూపించిన పద్ధతుల అనుకరణమీద మీ ఫలితములు ఆధారపడియున్నవి.

ఇట్లు

పొగాకు పండించు రైతుల శ్రేయోభిలాషి

ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంటు కంపెనీ లిమిటెడ్

(బ్రిటిష్ దీవులలో స్థాపితమైనది)

"48 సంవత్సరములుగా ఆంధ్రదేశపు పొగాకు రైతులకు తోడ్పడుచున్నది"

న్యాయమే లాభము; న్యాయమునే సాధింపుడు; పరిమాణమును కాదు.

ILT. 13

గంటల పంచాంగం

శ్రీ దుర్ముఖి సం॥ మాఘ శు॥ పూర్ణిమ 1957 సం॥ ఫిబ్రవరి 14 గురువారం శు॥ పూర్ణిమ 22-6 ఆ త్రో 18-12 వర్జ్యం 8-27 ల 9-51కు వర్జ్యం రా 4-38 ల 6-2 కు.

బహు॥ ప్రథమ ఫిబ్రవరి 15 శుక్రవారం శు॥ ప్రథమ 18-13 మఘ 15-4 వర్జ్యం 22-6 ల 23-31 కు.

ఆంధ్రపత్రిక

ఉపకారి యవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబున కగు రా
పొందుము నవియెడుకునిని
పరాయణము పరమదర్మ పథములెల్లన్
(మహాభారతము)

శ్రీ దుర్ముఖి సం॥ మాఘ శు॥ పూర్ణిమ
గురువారం

పశ్చిమాసియాకు రష్యా పథకం

పశ్చిమాసియాలో వర్తమాన పరిస్థితులు అతిప్రమాదకరంగా వున్నవనే విషయంలో భిన్నాభిప్రాయాలకు ఆస్కారం లేదు. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు ఒకవైపునుంచీ సోవియట్ రష్యా మరొకవైపునుంచీ ఈ ప్రాంతంలో పలుకుబడి సంపాదించడానికి చతుర్విధోపాయాలను ప్రయోగిస్తున్నవి. అమెరికా, పశ్చిమ రాజ్యాల ప్రయత్నాలు విఫలమైనవి. సోవియట్ రష్యా ప్రయత్నాలు సఫలమైనవి. పశ్చిమాసియా రాజ్యాలకు పశ్చిమ యూరప్ రాజ్యాల్లో విశ్వాసం లేకుండా పోయింది. పశ్చిమాసియా సమస్యల పరిష్కారానికి అమెరికాగాని, పశ్చిమ రాజ్యాలుగాని ఏ ప్రతిపాదనలు చేసినా అరబ్ రాజ్యాలు తిరస్కరించడమే జరుగుచున్నది. పశ్చిమరాజ్యాల సంకల్పం గురించి ఈ ప్రాంతంలో ప్రబలిన అనుమానాలను తొలగించడానికిగాక, ఆ అనుమానాలను ఎక్కువ చేయడానికే ఈ ప్రతిపాదనలు తోడ్పడుచున్నవి. పశ్చిమ రాజ్యాలంటే అనుమానం, సోవియట్ రష్యా అంటే విశ్వాసం కలగడానికి అరబ్-ఇజ్రేల్ తగాదా లో పశ్చిమరాజ్యాలు అనుసరించిన పక్షపాత వైఖరే కారణం.

పాలస్తీనాలో యూదులకు ప్రత్యేక జాతీయావాస స్థాపనకు అరబ్ రాజ్యాలు ఎన్నడూ సమ్మతింపలేదు. పాలస్తీనాను విభజించి ఇజ్రేల్ రాజ్యాన్ని స్థాపించడంకూడా అరబ్ రాజ్యాలకు సమ్మతంగాదు. తమకు సమ్మతము అయినా, కాకపోయినా ఐక్యరాజ్య సమితి కృషివల్ల ఇజ్రేల్ రాజ్యం ఏర్పడిందన్న యథార్థ విషయాన్ని అరబ్ రాజ్యాలుగుర్తించకపోవడం వల్లనే పశ్చిమాసియా సమస్యలు ఎన్ని విధాల ప్రయత్నించినా ఇంతవరకూ పరిష్కారం కాలేదు. పశ్చిమాసియాలో ఉత్పన్నమైన ఇతరసమస్య లన్నింటికీ మూలం, క్షేత్రం అరబ్-ఇజ్రేల్ తగాదా అని సమస్యల పరిష్కారానికి ప్రయత్నించేవారు గ్రహించేవరకూ వారి ప్రయత్నాలు ఫలప్రదం కావు.

పశ్చిమాసియానుగురించి విస్తారంగా ప్రస్తావించిన సోవియట్ విదేశాంగమంత్రి ఈ తగాదా పరిష్కారానికి ఎలాంటి సూచనలూ చేయలేదు. పశ్చిమాసియానుంచి విదేశీ సేనలన్నింటి ఉపసంహరణా జరగాలని, ఆ ప్రాంత దేశాల అభివృద్ధికి నాలుగు అగ్రరాజ్యాలు ఎలాంటి షరతులూ లేక ఆర్థిక సహాయం చేయాలని శ్రీ మెపిలోవ్ సూచించారు. పశ్చిమాసియాలో శాంతిస్థాపనకు సోవియట్ విదేశాంగమంత్రి షట్సూత్ర ప్రణాళిక నొకదానిని వివరించారు. సోవియట్ శాసనసభల సమావేశంలో ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని వివరిస్తూ శ్రీ మెపిలోవ్ 'మధ్య, సమీప ప్రాచ్య' వ్యవహారాలనే ఎక్కువగా ప్రస్తావించారు. ఈ ప్రాంతంలో శాంతిస్థాపనకు వారు ప్రతిపాదించిన పథకం అన్నిప్రాంతాలకూ వర్తించవచ్చు. కాని వారు కేవలం 'సమీప, మధ్యప్రాచ్య' దేశాలను గురించే మాట్లాడ్డంవల్ల అమెరికా అధ్యక్షుని పథకాన్ని త్రోసివేయడమే వీరి లక్ష్యం అనే భావం కలుగుచున్నది. అయినప్పటికీ వీరు ప్రతిపాదించిన షట్సూత్ర పథకాన్ని పశ్చిమరాజ్యాలు పరిశీలించడం, ఆ పథకాన్ని ఎంతవరకు అంగీకరింపవచ్చునో విచారించడం అవసరం. వాస్తవానికి ఆ పథకంలో ఏ దేశానికిగాని ఆక్షేపణీయమైన సూత్రాలు ఏమీ లేవు. సమీప, మధ్యప్రాచ్య దేశాలకు ఆయుధాలను సరఫరా చేయడాన్ని విరమించాలని శ్రీ మెపిలోవ్ కోరుచున్నారు. సూయజ్ విషయమై ప్రజ్వరిల్లిన కల్లోలానికి ప్రధాన కారణం ఈ ఆయుధాల సరఫరాయే నని అంగీకరింపక తప్పదు. కాబట్టి పశ్చిమాసియాలో తిరిగి మామూలు పరిస్థితులు ఏర్పడ్డానికి ఈ ఆయుధాల సరఫరాను నిలిపివేయడం అవసరం. ఈ ప్రతిపాదనను పశ్చిమరాజ్యాలు అంగీకరింపవచ్చును. కాని ఈ రాజ్యాలను ఏ పైనిక ఒడంబడికలలోగాని, సైనిక కూటాలలోగాని ఇరికించరాదనే రష్యా విదేశాంగమంత్రి ప్రతిపాదనను పశ్చిమరాజ్యాలు నిరాకరించడం తప్పదు. పశ్చిమ రాజ్యాలు ఈ ప్రతిపాదనను అంగీకరింపనంతవరకూ పశ్చిమాసియాలో ప్రాబల్యాన్ని వృద్ధిచేసుకొనడానికి రష్యా ప్రయత్నిస్తూనే వుంటుంది. అమెరికా అధ్యక్షుని పథకాన్ని పశ్చిమాసియా రాజ్యాలు అంగీకరిస్తే పరిస్థితులు మరీ విషమించగలవు. అమెరికా అధ్యక్షుని పథకంపై అరబ్ రాజ్యాధిపతులు ఈ వారం చర్చలు ప్రారంభిస్తున్నారు. ఈ పథకం వివరాలను సౌదీ అరేబియారాజు అమెరికా అధ్యక్షునితో చర్చించారు. ఈ పథకం పశ్చిమాసియాకు ప్రయోజనకరంగా వుండగలదని వీరు అభిప్రాయపడుచున్నారు. పశ్చిమాసియాఅధిపతులు అమెరికా, రష్యా పథకాలను పరిశీలించి తీసుకునే నిర్ణయాలపైనే ఈ ప్రాంతం శాంతి, ప్రపంచశాంతి హెచ్చుగా ఆధారపడివుంటుంది.

బ్రిటిష్ మంత్రిమండలికి విశ్వాసతీర్మానం

లండన్, ఫిబ్రవరి 13: దేశరక్షణ వ్యయంపట్ల అసంతృప్తి సూచకంగా కార్మికపక్షం ప్రవేశపెట్టాలనుకున్న అవిశ్వాస తీర్మానానికి ప్రతిక్రియగా, బ్రిటిష్ కన్సర్వేటివ్ మంత్రిమండలి ఆర్థిక విధానంపై విశ్వాసతీర్మానం గెలిపించింది. ఈ తీర్మానానికి అనుకూలంగా 309 వోట్లు, ప్రతికూలంగా 249 వోట్లు వచ్చాయి.

చౌ పర్యటన సమాప్తి

పెకింగ్, ఫిబ్రవరి 12: ఉత్తర వియత్నాం, కాంబోడియా, భారతదేశం, పాకిస్తాన్, రష్యా, పోలండ్, హంగరీ మొదలైన పదకొండుదేశాల పర్యటన ముగించుకుని చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్ లై పరివార సమేతంగా ఇవాళ పెకింగ్ చేరుకున్నారు.

(నిన్నటి తరువాయి)

ఆంధ్రలో పంచవర్ష ప్రణాళికలు

దశాబ్దాలుగా ఆంధ్రప్రాంతం ఉమ్మడి మద్రాసులో భాగంగా ఉండడం వల్ల ఆర్థికంగా, విద్యావిషయకంగా వెనుకబడిపోయింది. కృష్ణా, గోదావరి, పెన్నా ఆనకట్టలు, నాగార్జునసాగర ప్రణాళిక నోకదానిని వివరించారు. సోవియట్ శాసనసభల సమావేశంలో ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని వివరిస్తూ శ్రీ మెపిలోవ్ 'మధ్య, సమీప ప్రాచ్య' వ్యవహారాలనే ఎక్కువగా ప్రస్తావించారు. ఈ ప్రాంతంలో శాంతిస్థాపనకు వారు ప్రతిపాదించిన పథకం అన్నిప్రాంతాలకూ వర్తించవచ్చు. కాని వారు కేవలం 'సమీప, మధ్యప్రాచ్య' దేశాలను గురించే మాట్లాడ్డంవల్ల అమెరికా అధ్యక్షుని పథకాన్ని త్రోసివేయడమే వీరి లక్ష్యం అనే భావం కలుగుచున్నది. అయినప్పటికీ వీరు ప్రతిపాదించిన షట్సూత్ర పథకాన్ని పశ్చిమరాజ్యాలు పరిశీలించడం, ఆ పథకాన్ని ఎంతవరకు అంగీకరింపవచ్చునో విచారించడం అవసరం. వాస్తవానికి ఆ పథకంలో ఏ దేశానికిగాని ఆక్షేపణీయమైన సూత్రాలు ఏమీ లేవు. సమీప, మధ్యప్రాచ్య దేశాలకు ఆయుధాలను సరఫరా చేయడాన్ని విరమించాలని శ్రీ మెపిలోవ్ కోరుచున్నారు. సూయజ్ విషయమై ప్రజ్వరిల్లిన కల్లోలానికి ప్రధాన కారణం ఈ ఆయుధాల సరఫరాయే నని అంగీకరింపక తప్పదు. కాబట్టి పశ్చిమాసియాలో తిరిగి మామూలు పరిస్థితులు ఏర్పడ్డానికి ఈ ఆయుధాల సరఫరాను నిలిపివేయడం అవసరం. ఈ ప్రతిపాదనను పశ్చిమరాజ్యాలు అంగీకరింపవచ్చును. కాని ఈ రాజ్యాలను ఏ పైనిక ఒడంబడికలలోగాని, సైనిక కూటాలలోగాని ఇరికించరాదనే రష్యా విదేశాంగమంత్రి ప్రతిపాదనను పశ్చిమరాజ్యాలు నిరాకరించడం తప్పదు. పశ్చిమ రాజ్యాలు ఈ ప్రతిపాదనను అంగీకరింపనంతవరకూ పశ్చిమాసియాలో ప్రాబల్యాన్ని వృద్ధిచేసుకొనడానికి రష్యా ప్రయత్నిస్తూనే వుంటుంది. అమెరికా అధ్యక్షుని పథకాన్ని పశ్చిమాసియా రాజ్యాలు అంగీకరిస్తే పరిస్థితులు మరీ విషమించగలవు. అమెరికా అధ్యక్షుని పథకంపై అరబ్ రాజ్యాధిపతులు ఈ వారం చర్చలు ప్రారంభిస్తున్నారు. ఈ పథకం వివరాలను సౌదీ అరేబియారాజు అమెరికా అధ్యక్షునితో చర్చించారు. ఈ పథకం పశ్చిమాసియాకు ప్రయోజనకరంగా వుండగలదని వీరు అభిప్రాయపడుచున్నారు. పశ్చిమాసియాఅధిపతులు అమెరికా, రష్యా పథకాలను పరిశీలించి తీసుకునే నిర్ణయాలపైనే ఈ ప్రాంతం శాంతి, ప్రపంచశాంతి హెచ్చుగా ఆధారపడివుంటుంది.

ఆంధ్రప్రదేశ్ ద్రవ్యస్థితి: 3

పంచవర్ష ప్రణాళికలు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య

(ఈ వ్యయంలో ఇరిగేషను, విద్యుచ్ఛక్తి నిర్వహణ ఖర్చులుకూడా కలుపబడినవి. ఇరిగేషను ఖర్చులు 1953-54 లో 28.69 లక్షులు, 54-55 లో 85.26, 55-56 లో 82.47 56-57 లో 72.81 లక్షులు. విద్యుచ్ఛక్తి నిర్వహణ ఖర్చులు 1953-54 లో 66.10, 1954-55 లో 101.95, 1955-56 లో 94.27, 1956-57 లో 100.00 లక్షల రూపాయలు అయినవి).

ఈ అంకెలు గమనిస్తే రివిన్యూపద్దులలోనే లోటు కనిపించుచున్నది. అయితే అదనపు వ్యయానికి, అసలు వ్యయానికి కూడా అప్పులు తేవలసి వచ్చింది. ఇంక పంచవర్ష ప్రణాళిక నిర్వహణకు ఆర్థిక, ద్రవ్య స్థితులు పరిశీలించవలసివుంది. మొదటి పంచవర్ష ప్రణాళిక పూర్తిఅయి ఇపుడు రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభించి అపుడే 10 నెలలయింది. ఈ రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభం అయిన 1956 ఏప్రిల్ 1 కి ఆంధ్రప్రభుత్వం 74 కోట్ల 54 లక్షుల ఋణంలో వుంది. ఆ ఋణాల వివరాలివి,

ఆంధ్రరాష్ట్రం యివ్వాల్సిన ఋణాలు

బాపతు	ఆంధ్రరాష్ట్రం నాటికి	ఆంధ్ర రాష్ట్రంలో	1956 మార్చి 31 కి ఋణం మొత్తం
విభజన పూర్వపుఋణం			
1. మార్కెటులోది	1178.57		1178.57
2. కేంద్రప్రభుత్వంనుండి	2136.96		2136.96
విభజన జరిగినతఋణం			
1. మార్కెటులోది		495.93	495.93
2. కేంద్రంనుండి		3831.92	3831.92
	3315.33	4327.85	7154.62

ఆంధ్రలో రెండవ ప్రణాళిక

రెండవ పంచవర్ష ప్రణాళిక ఆంధ్రలో గ్రామ గ్రామాన, అటుపై తాలూకాలు, అటుపై జిల్లాలు, అటుపై రాష్ట్రంగా తయారు చేయబడింది. గ్రామాలవి తాలూకాలలో, తాలూకాలవి జిల్లాలలో జిల్లాలవి రాష్ట్రంలో తగ్గించుకుంటూ చివరకు ప్రథమంగా 229 కోట్ల రూపాయిలు వ్యయంకాగల ప్రణాళికలు కేంద్రానికి అందచేయబడినవి. కేంద్రప్రభుత్వం సూచన మేర వీటిని 127.10 కోట్లకు తగ్గించుకున్నారు. మరల కేంద్రం ఆక్షేపించే 118.96 కోట్లకు క్లుప్తీకరించుకోవడం జరిగింది. ఇదే నికరంగా ప్లానింగు కమీషను అంగీకరించింది. ఈ మూడు అంచనాలలో యేయే శాఖకు అభివృద్ధికి యే విధంగా అంచనాలు ప్లానులు వేశారో గమనించండి.

ఆంధ్ర రెండవ పంచవర్ష ప్రణాళిక

(లక్షల రూపాయిలు)

అభివృద్ధి శాఖ	జులై 1955.	అక్టోబరు 55	నికర ప్లాను
వ్యవసాయం	13,10	740	
మత్స్య శాఖ	0,80	80	
పశువైద్యం	500	350	2669.80
అడవులు	073	130	
సహకారం	1200	300	
సాముదాయికాభివృద్ధి	1509	1100	
గ్రామాభివృద్ధి	1100		
ఇరిగేషన్	6003	3400	5409.87
విద్యుచ్ఛక్తి	4000	2210	
పరిశ్రమలు	1138	1000	950.
రోడ్లు	1343	675	
నీటిపైరవాణా	024		
చిన్న తేలువులు	50		
విద్య	1250	800	
వైద్య	873		
ఆరోగ్యం	725	825	
వెనుకబడిన జాతులు	400	190	2204.70
వెనుకబడిన ప్రాంతాలు	503	1)	
మహిళాబ్యురయం	100	—	
బ్రాడ్కాస్టింగు	100	30	
పునరావాస సంఘాలు పెద్దపంచాయతీలు	200	50	145.08
భవనాలు	370	240	—
	23,000	125,10	11893.95

ఈ ప్రణాళికా నిర్వహణకు ద్రవ్యాధారాలు ఈ క్రిందివిధంగా అంచనా వేయబడింది.

2 వ ప్రణాళిక ద్రవ్యాధారాలు

పద్దులు	కోట్లు రూ.
I. రివిన్యూపద్దు	
1. ఈనాటి పన్నులు	6.5
2. అదనపు పన్నులు	8.0
3. కేంద్రంనుండి పన్నుల వాటాలో అదనం	8.2
4. ప్రజల ఋణాలపై వడ్డీ మినహాయింపు	2.3
5. రివిన్యూపద్దుల. నిల్వమిగిలింది	15.4
II. పెట్టుబడి పద్దు	20.0
6. ప్రజలనుండి ఋణాలు (నికరం)	8.5
7. స్వల్ప నిల్వలు	0.1
8. ఇతర ఆదాయాలు (నికరం)	28.6
III. అంచనా	
9. రివిన్యూ పెట్టుబడి పద్దుల ఆధారం	89.0
10. అసలు కొవలసిన ఆదాయాలు	119.0
11. ద్రవ్యాధారాలలో లేదా	80.0

ఈ లేదా కేంద్ర ద్రవ్యసహాయాలతోను, ఋణాలతోను, అదనపు పన్నులతోను, నిల్వలు గావున్న సెక్యూరిటీ అమ్మకాలవల్ల వచ్చే అదనపు ఆదాయాలతో పూడ్చుకోవాలెనని ఆంధ్ర ప్రభుత్వమే చెప్పింది.

ఈ రెండవ ప్రణాళికలో సంవత్సరాలవారీగా విభజించినట్లు కనిపించదు. అందుకు యే సంవత్సరానికి ఆ సంవత్సరం పరిమితులు నిర్ణయించే విధానమే కారణం కావచ్చు. ఇప్పటి మొదటి సంవత్సరంది తయారు అయింది. దాని వివరాలివి.

1957-58 ప్లాను ఖర్చులు

(లక్షల రూపాయిలు)

రివిన్యూ ఖాతా ఖర్చు	899.9
పెట్టుబడి ఖాతాఖర్చు	1350.9
అప్పులు అడ్వాన్సులకు (నికరం)	118.7
మొత్తం	1869.5

ఇందుకు ప్రథమ సంవత్సరం 1956-57 బడ్జెటు ననుసరించి ద్రవ్యమానస్థితి 267 లక్షుల లోటుగా కనిపించుచున్నది. దాని వివరాలివి.

1956-57 ద్రవ్యమానస్థితి

పద్దు.	(లక్షల రూపా)
ప్రారంభనిల్వ	53.13
రివిన్యూ పద్దు	
ఆదాయం	2371.42
వ్యయం	2595.49
లోటు	324.07
పెట్టుబడి వ్యయం	
రాష్ట్రస్కీములు కాక పెట్టుబడి పనులు	1512.16
రాష్ట్రప్రభుత్వం భరించే ప్రభుత్వ వ్యాపారాలు	35.72
మొత్తం	1547.88
అప్పులు-అడ్వాన్సులు (నికరం పంపకం)	188.31
ఋణాలు.	
కేంద్రంనుండి వచ్చినవి.	1591.13
మార్కెట్టులో ప్రకటించినవి	600.00
వెల్లించిన ఋణాలు, మినహాయింపు	-473.58
మొత్తం	1717.55
సాదరు నిధి	
ఇతర అప్పులు డిపాజిట్టులు, వెల్లింపులు.	17.59
ముగింపు నిల్వ	266.99

ప్రభుత్వ ఋణాలనుండి 1717.55 కోట్లు రాగలదని ఆశించుచున్నారు. ఇంకా డిపాజిట్లు వగైరాలలో ప్రారంభ నిల్వలు కలిస్తే 53.13 లక్షలుండవచ్చునని, పెట్టుబడి వ్యయం 1547.88 లక్షలు, అప్పులు అడ్వాన్సులు 188.31 లక్షలు అవుతుందని, రివిన్యూఖాతాలోని 324.07 లక్షులు లోటుతో ద్రవ్యమానస్థితి 267 లక్షుల లోటులో వుండగలదని అంచనా.

అంటే 18.69 లక్షుల ప్లానింగు వ్యయంలో కేంద్రం అప్పుగాయిచ్చే 15,91 లక్షులు రాష్ట్ర స్కీములు కాని పెట్టుబడి పనులకు పోగా ఇక 268 లక్షుల రూపాయిలు ప్లానుకు ఆదాయాలు చూచుకోవలసివుందిఅంటున్నారు. అంతేకాక రివిన్యూ పద్దుల క్రింది లోటు 324.07 లక్షులు, ముగింపు నిల్వలలో లోటు 266.99 లక్షులు పూడ్చుకోవాలె.

ఈ ద్రవ్యాధారాలలో రెండవ ప్రణాళిక అదనపు ఆదాయాలలో అదనపు పన్నులవల్ల 8 కోట్లు అంచనా వేశారు. ముఖ్యమంత్రిగా బడ్జెటు ఉపన్యాసంలో శ్రీ గోపాలరెడ్డి అదనపు పన్నుల ఆదాయాన్ని ఈ విధంగా చూపారు. అప్పటి ప్లానింగుమంత్రి శ్రీ కళా వెంకట్రావు ఈ అంచనాలు బలపరిచారు.

అదనపు పన్నులు ఆదా (లక్షల రూ)

అదనపు పన్నులు	సం. ఆదా	5 సం. ఆదా
(1) ఈనాంభూములపై పూరానిస్తు	46	230
(2) మిల్లుగుడ్డలపై, వజ్రాలపై	50	250
(3) ముడిపొగాకుపై బీడీవగైరాల కొనుగోలుపన్ను	60	300
(4) కోర్టుఫీజు పంపకంవల్ల	15	75
(5) ఘూమిశస్తు సర్‌చార్జీ	45	225
(6) అభివృద్ధి (బెటర్‌మెంటు) పన్ను	—	30
	206	1100

ఈపన్నులు ఎంతవరకు వసూలు అవుతున్నవో కొగలవో ప్రభుత్వమే తెలియజేయాలి. ఇందుకు సంబంధించిన బిల్లులు ప్యాసయి అమలులోనే వున్నవి.

ఈవిధంగా ద్రవ్యస్థితి సాధించి అమలుజరిపితే రెండవ పంచవర్ష ప్రణాళికతోపాటు పదిసంవత్సరాలలో ఆంధ్ర రాష్ట్రం (11 జిల్లాలలో) ఈ క్రింది విధంగా అభివృద్ధి పొందగలదని ఆశించబడుతున్నది.

పదేండ్లలో ఆంధ్రాభివృద్ధి (లక్షల రూపాయలు)

అభివృద్ధిపద్దు	మొదటిప్లాను	శాతం	రెండవప్లాను	శాతం
1. వ్యవసాయం, సమాజవికాసం	793.60	12.38	2639.80	22.19
2. ఇరిగేషను విద్యుచ్ఛక్తి	3977.72	61.84	5409.87	45.47
3. పరిశ్రమలు	79.92	1.24	950.80	7.99
4. రహదారులు	224.22	3.48	546.71	4.60
5. సాంఘికసేవలు	1288.77	19.18	2204.70	18.53
6. ఇతరం	121.03	1.88	145.08	1.22
మొత్తం	6482.16	100.00	11896.96	100.00

ఆంధ్రప్రదేశ్

ఇంతవరకు 11 జిల్లాల ఆంధ్రరాష్ట్రం విషయం పరిశీలించాం. ఇప్పుడు 9 జిల్లాల తెలంగాణాకూడా కలసి ఆంధ్రప్రదేశం అయిందికదా! ఇపుడు మనం రెండవ పంచవర్షప్రణాళికలో నడుస్తున్నాం. హైదరాబాదు రాష్ట్రం మొత్తానికి మొదటి పంచవర్ష ప్రణాళికలో 57 కోట్లు, రెండవ పంచవర్ష ప్రణాళికలో 100 కోట్లు వ్యయంతో అభివృద్ధి ప్రణాళికలు అంచనాలు వేశారు. ఇందులో తెలంగాణా భాగం యెంతో వివరంగా తేలలేదు. ప్రభుత్వం కూడా వివరంగా ప్రకటించనే లేదు. అయినా జనాభా ప్రాతిపదికను చూస్తే హైదరాబాదు రాష్ట్రంనుండి ఆంధ్రప్రదేశ్ లో లీనం అయిన భాగం నూటికి 57.64 గను, బొంబాయిలో 27.79 గను, మైసూరులో 14.57 గను నిర్ణయించుమనా కేంద్రప్రభుత్వం ప్రకటించింది. ఆ దామాషాను మనం అంచనాలు వేసుకోవచ్చు. అయితే మొదటి ప్రణాళిక అంతా హైదరాబాద్ రాష్ట్రంలోనే గడిచిపోయింది. రెండవ ప్రణాళికలో 7 నెలలు గడిచినవి. కావున రెండవప్రణాళికలో తెలంగాణాభాగం అంచనా వేసుకొని ఆంధ్రప్రదేశ్ వివరంగానే గమనించుదాం.

రెండవ ప్రణాళిక ఆంధ్రను ఒకసారి 229.31 కోట్లు, తర్వాత 125.10 కోట్లు వేసి చివరకు 119 కోట్లుకు దిగినట్లే, హైదరాబాదునుకూడా 143.2 కోట్లు ఒకసారి వేయడం, దానిని చివరకు ప్లానింగు కమీషను 100.2 కోట్లుగా అంచనా అంగీకరించడం జరిగింది.

(సశేషం)

అమెరికా కమ్యూనిస్టుల స్వతంత్రపంథా

న్యూయార్కు, ఫిబ్రవరి 12: మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతాలకు మాస్కో ఇచ్చే నిర్వచనాలూ ప్రచారాలనుండి విడివడి, స్వతంత్రించి, అమెరికాలో పరిస్థితులనుబట్టే, వర్గ సంఘర్షణలో అమెరికన్ సంప్రదాయాలకు అనుగుణంగానూ స్వంత నిర్వచనాలతో స్వంత కార్యవిధానం అనుసరించాలని అమెరికన్ కమ్యూనిస్టుపార్టీ తీర్మానించింది.

ఇదివరలో అమెరికన్ పార్టీ "వామపక్ష దాసాల"వల్ల అమెరికాలో అందరికీ దూరమైపోయిందనీ, ఇకనుంచి ఆ దోషాలను నివారించి, అమెరికన్ ప్రజానీకంమధ్య ప్రచారం సాగించాలనీ ఈ పార్టీ నిర్ణయించుకుంది.

వామపక్ష దోషాలు అంటే, కమ్యూనిస్టు నిర్వచనప్రకారం, అధికారిక విధానం, సిద్ధాంత ఛాందసం.

అమెరికన్ కమ్యూనిస్టుపార్టీ కార్యాలయాన్ని న్యూయార్కు నుంచి షికాగో మార్చాలని నిశ్చయించుకున్నారు.

ఇజ్రేల్‌పై ఆంక్షలు: అగ్రరాజ్యాల వైఖరి

(1 వ పేజీ తరువాయి)

తుంటున్నారు.

ఆసియా, ఆఫ్రికా తీర్మానం ఒక వేళ మూడింట రెండువంతుల బలంతో గెల్చినప్పటికీ, ఆంక్షలు విధించ వలసినవి పాశ్చాత్య అగ్రరాజ్యాలే. కాని ఇప్పటి బ్రిటన్ ఫ్రాన్సు అధికారుల ప్రకటనలు చూసినా, ఇజ్రేల్‌కు ఆ రాజ్యాల ప్రతినిధుల రాకపోకలు గమనించినా, ఈజిప్టునుంచి ఇజ్రేల్ సేనలను వాస్తవంగా సమితి ఉపసంహరింప చెయ్యగలదా అని సందేహాలు కలుగుతున్నాయి.

సరిహద్దు లోపలికి సమితి సేనల వెనుకంజ

కైరో, ఫిబ్రవరి 12: ఇజ్రేల్-ఈజిప్టు ఉత్తర సరిహద్దులో, సమితి సైన్యాన్ని ఇజ్రేల్ సరిహద్దుకు దూరంగా అర మైలు ఉపసంహరించుకున్నారు.

ఈ నెల మొదటి తేదీన ఇజ్రేలీ సేనలు సమితిసైన్యం మధ్య సంభవించిన సంఘర్షణవల్ల, సరిహద్దు పొడుగునా సమితి సైన్యాన్ని ఇదేవిధంగా కొద్ది వెనకకు రప్పిస్తారని సమితి సైనిక కార్యాలయం తెలుపుతోంది.

సమితి సైన్యానికి పటాలాలను పంపగలరని మరో 14 రాజ్యాలు బాధ్యత మిచ్చాయని సమితి అధికారి ఒకరు పేర్కొన్నారు. అవసరమయితే ఈ రాజ్యాలనుంచీ పటాలాలను తెచ్చుకుంటారట.

సూయజ్ కాలువలో ప్రవాహం వల్ల ఇవాళ మరమ్మతు పనులు మొదలయ్యాయని సమితి మరమ్మతు అధికారి తెలుపుతున్నారు.

అమెరికా ముందు ఈజిప్టునే పరీక్షిస్తుంది

న్యూయార్కు, ఫిబ్రవరి 12: ఈ ప్రభుత్వం సదుద్దేశాలను పరీక్షించడానికి అమెరికా త్వరలోనే అకాసింధు శాఖలోకి తన స్వర్ణనౌకలు పంపాలని సంకల్పించినట్లు 'న్యూయార్కు టైమ్స్' విలేఖరి శ్రీ జేమ్స్ రెస్టన్ తెలుపుతున్నారు. [పై పథకం వార్త మొదట తెలియపరిచినది ఈ విలేఖరే.]

అవసరమైతే అమెరికా బలంతోనే మరీ నాకోయాన స్వేచ్ఛాసిద్ధాంతాన్ని అమలు జరిపించాలని తలపెట్టిందిట.

హామర్షెల్డ్ నివేదికపై పత్రికల అపార్థాలు

అంతుల విషయమై కార్యదర్శి శ్రీ హామర్షెల్డ్ నివేదికలో చెప్పిన అంశాలకు అపార్థాలిచ్చి పత్రికలు [illegible] చాయని, ఇతర అంశాలలోకూడా అర్థాలు తీశాయనీ, శ్రీ హామర్షెల్డ్ [illegible] అన్నట్లు, ఆసియా ఆఫ్రికా పర్యటనలో ఉన్నట్లు శ్రీ రిపాయ్ (బ్రిటిష్ విదేశాంగ ఖరులలో అన్నారు.

ఇజ్రేల్ ఆశాభంగం

యెరూసలెం, ఫిబ్రవరి 12: శ్రీ హామర్షెల్డ్ తమ నివేదికలో ఈజిప్టు యుద్ధవైఖరి మానుకుంటారేదో తెలియపరచనందుకు ఇజ్రేల్ ప్రతినిధి ఒకరు విచారం వెలిబుచ్చారు.

యుద్ధవైఖరి మానుకోవాలనేది సమితి నిబంధనల్లో ముఖ్యమైనది. అందువల్ల ఇది సమితి తీర్మానాలకంటే ముఖ్యమైనదని వీరన్నారు.

ఎనిమిదేళ్లు వరుసగా ఈజిప్టు దురాక్రమణ చర్యలవల్ల బాధ పడిన ఇజ్రేల్ ఇప్పుడు కొంతి ముప్పుతు సాహసంతో సమ్మతిస్తేనే సర్దుబాట్లు జరుగుతాయి అని శ్రీ హామర్షెల్డ్ అంటే, ఇజ్రేల్ సమ్మతిస్తుందనుకోకూడదన్నారు.

తంతి తపాలాశాఖ సౌజన్య వారం

మద్రాసు, ఫిబ్రవరి 12: తపాలా తంతిశాఖ వారి "సౌజన్యవారం" నిన్న మొదలై శనివారం 16 వ తేదీ వరకు సాగుతుంది: ఈ శాఖ నిర్వహణ పద్ధతులను ప్రతిరోజూ పలువురు ఆహూతులు దర్శించి వెడుతున్నారు. తపాలా తంతి శాఖ ఉద్యోగులు ప్రజలకోరికపై చేస్తున్న సేవనుగూర్చి అర్థం చేసుకోటానికి ప్రజలకు అవకాశం కలిగించేందుకు యీ సౌజన్యవారం భారతదేశమంతటా జరుపబడుచున్నది.

మద్రాసుజిల్లా టెలిఫోను కార్యాలయం నిర్వహణ పద్ధతులు కూడా చూపటానికి జిల్లా మేనేజరు శ్రీ రమాకాంత్ పరిపాలనాధికారి శ్రీ కే. యస్. దొరస్వామి యింకా యితర ఉద్యోగులు పత్రికా ప్రతినిధులను యితర ఆహూతులను టెలిఫోను కార్యాలయం చుట్టూ తీసుకొని వెళ్ళి చూపెట్టారు.

కనిగిరి పంచాయతీ అధ్యక్షుల సంఘం

కనిగిరి, ఫిబ్రవరి 11: కనిగిరి తాలూకా పంచాయతీ అధ్యక్షుల డిప్యూటీ పంచాయతీ అధికారి శ్రీ టి. వెంకటపతి నాయుడు అధ్యక్షతను సమావేశమై, ఈ క్రిందివారిని కార్యనిర్వాహక వర్గానికి ఎన్నుకున్నారు: శ్రీ యుతులు పెండ్యాల సుబ్బారావు- అధ్యక్షుడు. తూమాటి రంగస్వామి- ఉపాధ్యక్షుడు. నగరకంటి బసవయ్య- సహాయ కార్యదర్శి. రామారి వరసింహం- కోశాధికారి. అన్నపురెడ్డి తిరుపతిరెడ్డి, పొలక వెంకటస్వామి, కనమర్ల నరసింహం, యామారపు యాపోలు, తమినేని వెంకటరామిరెడ్డి- సభ్యులు.

జిల్లా స్థానికసంస్థల గ్రంథాలయ పాలకవర్గానికి శ్రీ నగరకంటి బసవయ్య ఎన్నికైనారు. (స్వ. వి.)

'కాంగ్రెసు విజయం పాశవిక మనఃప్రవృత్తులపై విజయం'

కాంగ్రెసు అధ్యక్షుడు ఢేబర్ ఉద్ఘాటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

వరంగల్లు, ఫిబ్రవరి 9: కాంగ్రెసు ఎన్నికల ప్రచార సందర్భంలో వరంగల్లు జిల్లాలో పర్యటించిన భారతజాతీయ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్ మామునూరు గ్రామంలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ, "కాంగ్రెసు విజయం పాశవిక మనఃప్రవృత్తులపై విజయం" అని చెప్పారు.

సత్యాహింసలు ఆధారంగా ద



కృత్రిమ గ్రహం ఆకాశంలో పోతుంటే ప్రకృతి చిత్రాలు తీసే టెలెస్కోపిక్ కెమేరా యూనా. ఇలాంటి కెమేరాలను పన్నెండింటిని ప్రపంచంలో అక్కడక్కడా నెలకొల్పి, అవి పంపిన ప్రకృతి చిత్రాల సహాయంతో అంతర్జాతీయ భూగోళ శాస్త్రవేత్తల పరిషత్తు పరిశీలనలను సాగిస్తుంది. ఈ కెమేరాలను, పెరు, అర్జెంటీనా, దక్షిణాఫ్రికా, ఇరాన్, స్పెయిన్, ఫ్లోరిడా, హవాయ్, జపాన్, ఆస్ట్రేలియా, భారతదేశం, డచ్చి వెస్టిండీస్‌లలో నెలకొల్పనున్నారు. ఇలా ఈ కెమేరాను నెలకొల్పడానికి ఏరినచోట్ల, వివిధ పరిశీలనా ప్రయోజనాలకు అనుకూలించే ఎత్తులలో ఉండేవి. కృత్రిమ గ్రహాన్ని త్వరలో అమెరికా, ఆకాశాంతరాళాలలోకి వదలనున్నది. ఈ గ్రహం భూమికి 200 మైళ్ళ ఎత్తున పోతూఉంటుంది. కెమేరాలో, ఆ గ్రహానికి వెనకఉన్న ఆకాశగ్రహాలు కూడా కనపడ్తాయి. కాబట్టి ప్రకృతిచిత్రం పరిశోధనకు ఉపకరిస్తుంది—సహజ గ్రహగతిని, కృత్రిమ గ్రహగతిని పోల్చిచూస్తారు. పైగా ఈ కెమేరాలను నెలకొల్పిన క్షేత్రాలమధ్యగల దూరాలను, 30 అడుగులు అటూ ఇటూగా లెక్కకట్టడానికి వీలు ఏర్పడుతుంది. అంతర్జాతీయ భూగోళశాస్త్రవేత్తల పరిషత్తు ఈఏడు జులై 1 నుంచి 1958 అంతంవరకూ జరుగుతుందన్న సంగతి పాఠకులకు విదితమే.

(న్యూయార్క్ టైమ్స్ సౌజన్యంతో)

పాకిస్తాన్ ప్రజల యుమయాతన

ప్రాణాలొడ్డి అయినా నివారిస్తానని భుపానీ జవాబు

కరాచీ, ఫిబ్రవరి 12: పాకిస్తాన్‌లో లక్షలాది ప్రజలు పడుతున్న యాతనలు నివారించడానికి పోరాటంతోనైనా సాగించి తీరుతారనీ, అవసరమైతే ఉరికిత్తుకైనా సరే భయపడకుండా నిలవగలరనీ, తూర్పు పాకిస్తాన్ అవామీలీగ్ అధ్యక్షుడు మౌలానా భిషానీ కరాచీలోని పత్రికా విలేకరులతో ప్రకటించారు.

పాకిస్తాన్ ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని ప్రతిఘటించడం, తూర్పు పాకిస్తాన్‌కు స్వపరిపాలన కావాలనడం దేశద్రోహమైతే, అందుకు సిద్ధమే అని శ్రీ భిషానీ విమర్శకులకు జవాబిచ్చారు.

కరాచీ పత్రికలు మౌలానా భిషానీపై తీవ్రప్రచారం ప్రారంభించాయి.

కమ్యూనిస్టు ముల్లా అని వీరిని దూషిస్తూ, వీరిని అణచివైనా అణిచివెయ్యాలి, లేదా వారి పార్టీ నుంచి విడిపోవాలి అని 'డాన్' పత్రిక ప్రధాని సురావర్దీకి విజ్ఞప్తి చేసింది.

అంతర్జాతీయ రంగంలో పాకిస్తాన్ పరపతి ఉచ్ఛదశలో ఉన్న ఈ సమయంలో, ఇతర రాజ్యాలతో పాకిస్తాన్ చేసుకొన్న ఒప్పందాలకు ఫలితాలు లభించనున్న ఈ తరుణంలో, మౌలానా భాషానీ పాకిస్తాన్‌వి జేశాంగనీతిని ప్రతిఘటించడం కాశ్మీరు సమస్యపై నుంచి ప్రజలదృష్టిని మరల్చడానికే అని "టైమ్స్ ఆఫ్ కరాచీ"లో ఒక వ్యాఖ్యాత విమర్శించారు. శ్రీ సురావర్దీ పరిపాలన విధానాన్ని ఈ వ్యాఖ్యాత ప్రశంసించారు.

'పాక్ ప్రజాభిప్రాయాన్ని భుపానీ వ్యక్తంచేశారు'

శ్రీనగర్, ఫిబ్రవరి 11: కాశ్మీర్ సమస్యను, భారత పాకిస్తాన్ రాయబారులు, సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలనటంలో అవామీలీగ్ నాయకుడు మౌలానా భుపానీ పాకిస్తాన్ ప్రజాభిప్రాయాన్ని, ముఖ్యంగా తూర్పుపాకిస్తాన్ ప్రజల వాంఛలను వ్యక్తంచేశారు." అని జాతీయ పత్రిక 'ఖిదమత్'! ప్రకటించింది.

ఈపత్రిక యింకా లిఖించింది. "తూర్పు పాకిస్తాన్ ప్రజలకు, కాశ్మీర్ సమస్యవల్ల ఎలాంటి ప్రయోజనమూ లేనటం అందరూ ఎరిగినదే. ఈ సమస్య పాకిస్తాన్ పాలకుల స్వకపోలకల్పితము. తూర్పు పాకిస్తాన్ ప్రజలు కాశ్మీరు సమస్యపై ఆసక్తిలేని ప్రజలే అని వారు పలుమార్లు ప్రకటించారు. ఆ విషయంలో ఈ రాష్ట్రానికి వ్యామోహం జరగటంలేదు. తూర్పు పాకిస్తాన్ ప్రజలకు, సాంస్కృతికంగానూ, భౌగోళికంగానూ ఎలాంటి సంబంధంలేదు."

ఎన్నికలు జరపాలని లీగ్ తీర్మానం

కరాచీ, ఫిబ్రవరి 13: ఈ సంవత్సరాంతంలోగా పాకిస్తాన్‌లో ఎన్నికలు జరపాలంటూ ముస్లింలీగ్ కార్యవర్గం తీర్మానంచేసింది.

అభ్యర్థులు కార్యవర్గాలలో విచారించగా, ఎన్నికలు జరపడం 1958 మార్చిలోగా అసంభవం అని చెప్తున్నారు. మహా అయితే 1958 జూన్‌లో జరపడానికి వీలుపడవచ్చు నేమో అన్నారు.

ఈ సంవత్సరం కొత్త బడ్జెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు పాయలు ఖర్చు కేటాయించింది.

గాంధీజీ ఆశించిన రామరాజ్య స్థాపన

అందరూ కృషిచేయాలని గోపాలరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాదు, ఫిబ్రవరి 13: "గాంధీమహాత్ముడు గతించి తొమ్మిదేండ్లయినది. కాంగ్రెసు ద్వారా ఇంతటి కీర్తి ప్రతిష్ఠలను ఆర్జించటానికి, దేశం స్వరాజ్యాన్ని సంపాదించడానికి ఆ మహోన్నతుని కృషే కారణమన్న సంగతిని ఏనాటికీ కూడా మనం మరవజాలం. ఆయన ఉపదేశించిన చరఖా మంత్రమునూ, ఖద్దరు సూత్రమునూ మనం ఎన్నటికీ విస్మరించరాదు." అని సంగమవద్ద గాంధీజీ అస్థినిమజ్జన వార్షికోత్సవం సందర్భంలో రాష్ట్రీయ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి చెప్పారు.

"భారతీ స్మారకనిధి" ఆధ్వర్యాన ఏర్పాటయిన ఈ సభలో సూర్యోదయం జరిగింది. సభికులకు స్మారకనిధి నిర్వాహకులు శ్రీమతి గ్యానకుమారి హోదా స్వాగతం చెప్పారు.

మంత్రి ఇట్లా చెప్పారు: "మహాత్ముడు మనకు ఉపదేశించిన సత్యాహింసల మార్గాలనూ, ఖద్దరు వస్త్రధారణమునూ నిత్యమూ మనం అవలంబించాలి. దేశంలో పిల్లలు ఎక్కువైన కొద్దీ ఖద్దరుపై ఆసక్తి తగ్గవచ్చు. కాని అనేకమంది నిరుద్యోగులకు ఖద్దరు పరిశ్రమ జీవనాధారం కల్పిస్తున్నది. కనుక ఖద్దరునూ, గ్రామ పరిశ్రమలనూ మనం ప్రోత్సహించాలి. మహాత్ముడు కలలుకన్న రామరాజ్యాన్ని నెలకొల్పడానికి మనమందరమూ కృషి కావాలి."

మాసీమాలో గాంధీజీ అస్థికలను కలిపిచోట అనేక పూలమొక్కలను ఈ సందర్భంలో అనేకమంది సమర్పించారు.

హైదరాబాద్ గాంధీ వైద్య కళాశాల

విద్యార్థులను కర్మూలు పంపవద్దని విజ్ఞప్తి

హైదరాబాదు, ఫిబ్రవరి 13: ఈ నగరంలోని గాంధీ వైద్యకళాశాల ప్రస్తుత సౌకర్యాలకు ఎటువంటి వెరుపూ కలుగనీయవద్దని కళాశాల విద్యార్థుల సంరక్షకులు డాక్టరు వి. మాణిక్యరాజు నాయకత్వాన గవర్నరు శ్రీ త్రివేదీకీ, ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డికీ, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ మెహ్దీ నవాజ్ జంగ్‌కు ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

విజ్ఞప్తిలో ఇట్లా ఉన్నది: "గాంధీ వైద్యకళాశాలను పోస్టుగ్రాడ్యుయేట్ వైద్య పాఠశాలగా మార్చి ఇప్పుడు ఈకళాశాలలో చదువుతున్న విద్యార్థులను కర్మూలుకు పంపిస్తారనే ప్రతిపాదనలు మమ్మల్ని చాలా కలవర పెట్టినవి. ఈవైద్య కళాశాల విద్యార్థులను కర్మూలుకు మార్చితే అయ్యేఖర్చులను విద్యార్థుల తల్లిదండ్రులు భరించలేరు. అటువంటి ఆలోచనను విరమించుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాం."

విజ్ఞప్తిపై శ్రీయుతులు కె. ఎస్. ఎన్. మూర్తి, బి. రాజారామ అయ్యరు, హెచ్. చంద్రశేఖర్, ఎమ్. ఎ. రహీం, పి. రామచంద్రారెడ్డి మొదలయినవారు సంతకాలుచేశారు.

ముఖ్యమంత్రి కార్యక్రమం

హైదరాబాదు, ఫిబ్రవరి 13: నల్లగొండజిల్లాలో పర్యటనకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి రేపు ఇక్కడి నుంచి బయలుదేరి వెళ్తారు. సర్కిట్ పల్లి, కటవనూరు, నగర్‌కల్, నూర్యాపేట, హుజూర్‌నగర సభలలో ముఖ్యమంత్రి ఈ నెల 14 న ప్రసంగిస్తారు. కమ్మంమెట్టులో ఈ నెల 15 న, 16 న తోడూరులలో జరిగే సభలలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. 17 న వరంగల్లు, 18 న హుజూరునగరం, 19 న కరీంనగరం వెళ్తారు.

రేవెన్యూమంత్రి కార్యక్రమం

హైదరాబాదు, ఫిబ్రవరి 13: ఈ నెల 15 వ తేదీనుంచి 24 వ తేదీవరకూ నల్లగొండజిల్లాలో రెవెన్యూమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి పర్యటిస్తారు.

బొబ్బిలి చక్కెరమిల్లు కార్మిక తగాదా

హైదరాబాదు, ఫిబ్రవరి 13: బొబ్బిలిలోని శ్రీరామ చక్కెరమిల్లు యజమానులకూ అమిల్లులో పనిచేసే శ్రీ నామడి రామన్నదొరకూ వచ్చిన వివాదాన్ని హైదరాబాదులోని పారిశ్రామిక వివాదాల న్యాయస్థానానికి ప్రభుత్వం పంపించింది.

ప్రణాళికకు ద్రవ్యసాధన

రాజకీయ పక్షాల కృషి అవసరం

చింతామణి దేశముఖ్ సూచన

అహమ్మదాబాదు, ఫిబ్రవరి 12:— అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ద్రవ్యాలను సేకరించాలంటే, ఇప్పటి స్వచ్ఛందమైన సహాయయాత్రలో బహువిధాలా లభిస్తున్న దానికంటిటనీ, సక్రమంగా వినియోగించడానికి ఏకోన్ముఖం కావాలని, అని పూర్వ ఆర్థిక మంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ గుజరాత్ విశ్వవిద్యాలయ సామాజికశాస్త్ర కళాశాల తృతీయ వార్షికోత్సవంలో ప్రసంగిస్తూ అన్నారు.

అభివృద్ధిలో చైనాకంటె భారతదేశం వెనుకబడి పోకుండా ఉండాలీ అంటే, జాతీయాదాయంలో మరింత వంతు పెట్టుబడి రూపంలో అభివృద్ధికి వినియోగం కావడం అవసరం అన్నారు.

దేశంలో అవసరాలతో పోలిస్తే బొత్తిగా కొరవైన ద్రవ్యాధారం భర్తీ చెయ్యాలంటే పన్నులవంతు చాలవు.

ఇప్పటి సమాజిక కాని కార్యక్రమాలూ ఇతర గ్రామీణప్రాంత అభివృద్ధి కార్యక్రమాలవల్ల ప్రజలు స్వచ్ఛందంగా సహాయపడాలనే ఆకాంక్ష మాపుతున్నారు. ఈ రూపంలోవచ్చే సహాయాన్ని ఏకోన్ముఖంగా ఏకసంస్థ ద్వారా నెచ్చింపచెయ్యడం అవసరం.

తరువాత పల్లెప్రాంతాలలో పారుపు ఉద్యమం సక్రమంగా సాగడం అవసరం.

పన్నులు విధిస్తే బాధపడే ప్రజలు ద్రవ్యం, శ్రమ మొదలైనవిధాల సహాయం చెయ్యడానికి సిద్ధంగానే వున్నారని ఇటీవల అనుభవాన్ని బట్టి బోధపడిన విషయమే. కాని ఇది సక్రమంగా వినియోగం కావడంలేదు. ప్రజలు పన్నులు కట్టడానికైతే ఇష్టపడకపోవచ్చు కాని, వారిప్రాంతాల అభివృద్ధి కోసమైతే ఎంతైనా ఇస్తారు.

వ్యవసాయమే ప్రధానమైన భారతదేశం వంటి దేశంలో, వ్యవసాయంవల్ల ప్రజలకు లభించే ఆదాయంలో పిలయినంత అధికభాగాన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ఎలా వినియోగానికి తీసుకురావాలనేదే సమస్యఅని శ్రీ దేశ్‌ముఖ్ అన్నారు. చైనాలో ప్రజల వ్యవసాయాదాయంలో 12% జాతీయ కార్యక్రమాల పెట్టుబడికి వినియోగించగలుగుతున్నారు. కాని మనదేశంలో 3% కూడా అలా వినియోగానికి రావడం లేదు.

ఇదేపద్ధతిని ఈ రెండుదేశాల కార్యక్రమాలు సాగిపోతూవుంటే, చైనా అతి త్వరలోనే భారతదేశాన్ని అధిగమించి అభివృద్ధి సాధించగలదు.

ప్రజలు వ్యయం తగ్గించుకొని ఎక్కువ పొదుపుచేసి పెట్టుబడి రూపంలో వినియోగించవలసిన అవసరం మనదేశంలో అంతగా నచ్చచెప్పలేక పోతున్నారని శ్రీ దేశముఖ్ అన్నారు.

ఇందుకు ప్రభుత్వం, అధికారులూ నిజంగా చెయ్యగలిగేది చాలా అల్పం. ఇటువంటి కర్తవ్యాన్ని నిర్వహించవలసినది నిత్యం ప్రజలతో సన్నిహిత సంబంధాలు పెట్టుకునే రాజకీయపక్షాలే అని శ్రీ దేశముఖ్ అన్నారు.

చైనాలో కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు లక్షలాదిగా ప్రజలతో సన్నిహితంగా వర్తిస్తూ జాతీయావసరాలను వారికి బోధపరుస్తూ వుంటారు. కానిమన దేశంలో రాజకీయవాదులు నిత్యం ఏవో రకం ఎన్నికల్లో, పార్లమెంటు శాసనసభల ఎన్నికలు కాకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ, అవి కాకపోతే, తాలూకా సమితి ఎన్నికల్లోనూ, కాలవ్యాపన చేస్తున్నారు. దీనిచేత దేశంకోసం పనిచేసే లక్షలాది కార్యకర్తలు ఈ దేశంలో ఏ పార్టీకీ లేరు అని శ్రీ దేశముఖ్ అన్నారు.

హైదరాబాదు కార్మికుల సమ్మె సంకల్పం

హైదరాబాదు, ఫిబ్రవరి 12: పబ్లిక్ వర్క్స్ శాఖ రోడ్ కార్మికుల సంఘం మూసుసు పొరుదల పనివారి సంఘమూ ఆదివారం శ్రీ ఎన్. సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన సమావేశమైనవి. తమ కోరికలను ప్రభుత్వం తృప్తికరంగా నెరవేర్చకపోతే, ఇక వేరే మార్గమేమి లేకపోతే సమ్మె చేసేసంగతి ఆలోచించవలసి వస్తుందని తీర్మానించారు.

రాష్ట్రంలో పశువుల వ్యాధులు

హైదరాబాదు, ఫిబ్రవరి 12: పశ్చిమ గోదావరిజిల్లా తణుకు తాలూకాలోని కొన్ని గ్రామాలలో ఈ నెల 2 వ తేదీతో అంతిమైన వారంలో పశువులకు 'గాలి' వ్యాధులు వచ్చినవి. కృష్ణాజిల్లా మచిలీపట్టు తాలూకాలోని ఒకగ్రామంలో కూడా పశువులవ్యాధి ఉన్నది. గుంటూరు జిల్లా నరసారావుపేట తాలూకాలోని ఒకగ్రామంలో పశువులకు 'గాలి కుంటు'వ్యాధి వచ్చింది.

మదనపల్లి తాలూకాలో 14 పశువులకు వ్యాధితగిలి 13 మరణించినవి. నెల్లూరుజిల్లా ఆత్మకూరు, రాపూరు తాలూకాలలో మూడు పశువులు మరణించినవని ప్రభుత్వ ప్రకటన తెలియచేస్తున్నది.

అల్జీరియా: ఫ్రాన్సుకు త్రీ మీనన్ విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

ఏమీ ఈ తీర్మానంలో లేదన్నారు. ఈ తీర్మానం సమితికి కొంతవరకూ సంతృప్తికరమైన సూచన చేస్తోంది. పైగా తన సార్వభౌమాధికారాన్నిగాని, ప్రతిపత్తిగాని ఏవిధంగానైనా భంగం కలిగించని ఫ్రాన్సు భావించవలసిన పని లేదు. ఈ తీర్మానాన్ని ఆమోదించడం సమంజసం అన్నారు.

అరబ్ రాజ్యాలకు విజ్ఞప్తి

అల్జీరియాలో జరిగే స్వాతంత్ర్య పోరాటం రెండు జాతులమధ్య జరిగే పోరాటంగా అరబ్ రాజ్యాలు భావించడం పొరపాటు. భారత స్వాతంత్ర్యోద్యమం మాదిరిగానే, అల్జీరియా జాతీయవాదుల పక్షాన అనేకమంది క్రైస్తవులుకూడా ఉన్నారన్నారాయన. కొంతమందికి రెండవతరగతి పౌరసత్వం అన్నది ఊహించరాని విషయమనీ, క్రైస్తవప్రభుత్వం ఈ విధానాన్ని అనుసరించకపోవడం హర్షణీయమనీ అన్నారు మీనన్. తిరిగి సమితి రేపు సమావేశం జరుగుతుంది.

రాజకీయ సంఘంలో చర్చ వివరాలు

న్యూయార్క్, ఫిబ్రవరి 12: అల్జీరియా ప్రజలు, ఫ్రాన్సు కలిసి రక్షణ పాతంలో నిమిత్తంలేకుండా, సంప్రదింపులద్వారా అల్జీరియా సమస్యను పరిష్కరించుకోగలన్న ఆశను వెల్లడించవలసిందిగా సమితి సభ్యులకు తూజపాను, ఫిలిప్పైనులు, తాయ్‌లాండు దేశాలు కలిసి నేడు ఒక తీర్మానాన్ని సమితి రాజకీయ సంఘంలో ప్రతిపాదించాయి.

ఈ తీర్మానం 18 ఆసియా, ఆఫ్రికా రాజ్యాల తీర్మానంకన్నా మెత్తగా వుంది. ఆ 18 రాజ్యాల తీర్మానం అల్జీరియా ప్రజల స్వయం నిర్ణయాధికారాన్ని గుర్తించవలసిందిగా ఫ్రాన్సును కోరుతోంది.

ఈ మూడురాజ్యాల తీర్మానంలో స్వయం పాలనాధికారాన్ని గురించిన ప్రస్తక్తి ఏమీ లేదు. అల్జీరియాలో పరిస్థితులు చాలా అతృప్తిని కల్గిస్తున్నాయి. ఫ్రాన్సు అల్జీరియాలు ఈపరిస్థితిని, సమితి ధర్మ ప్రణాళికకు అనుగుణంగా సర్దుబాటు చేసుకోవాలి అని ఇందులో వుంది.

ఈ తీర్మానాన్ని ఫ్రాన్సు ఆమోదించవచ్చునని, సర్వసభ్య సమావేశంలో 2/3 వంతుల ఓట్లు రావచ్చునని భావిస్తున్నారు. కాని అమెరికా ఈ తీర్మానాన్ని బలపరిచే ఎత్తు కన్పించడంలేదు. ఈ సమస్యా పరిష్కారానికి తగినటువంటి నిర్మాణాత్మకమైన అంశాలు లేని ఏ తీర్మానాన్ని తాము బలపరచం అని అమెరికావారు అడినుంచీ చెబుతూనే ఉన్నారు. అమెరికా స్వయంగా ఏమన్నా తీర్మానాన్ని తెస్తుందా అంటే, అది అనుమానంగా వుంది.

చర్చ జరగకుండా చేయాలనే తీర్మానం

ఈలోగా అర్జెంటీనా, క్యూబా, ఇటలీ, పెరు, ఈ నాల్గు రాజ్యాలు కలిసి ఒకతీర్మానాన్ని తెచ్చాయి. అల్జీరియా సమస్య ఈ దరిదాపుల్లో సమితిలో చర్చకురాకుండా చెయ్యడమే ఈ తీర్మానం లక్ష్యం. దీన్ని ఎవరు బలపరిచేది ఇంకా తెలియరావడం లేదు.

కృష్ణమీనన్ కృషి

భారతి ప్రతినిధి శ్రీ కృష్ణమీనన్ కూడా ఈ సమస్యనుగూర్చి కొంత ప్రయత్నం చేస్తున్నారు. రెండు రోజులుగా ఈయన అన్నిదేశాల ప్రతినిధులను కలుసుకొని మాట్లాడుతున్నారు. ఈయన ఒక తీర్మానాన్ని గూడా తయారు చేసినట్లు, దీనికి అమెరికా, ఫ్రాన్సుల మద్దతును సంపాయించడానికి ప్రయత్నిస్తున్నట్లు గూడా తెలుస్తున్నది.

శ్రీ మీనన్ తీర్మానం ప్రకారం అల్జీరియా సమస్య సమితిలో నలుగుతూనే వుంటుంది. ఇంకోవంక ఫ్రాన్సు, అల్జీరియాలుమధ్య ముఖామఖీ సమావేశాలు సాగుతూనే వుంటాయి. ఈ తీర్మానం తమ ఆమోదానికి రావచ్చునని అమెరికా, ఫ్రాన్సులు అన్నట్లు తెలుస్తున్నది.

ఇంతవరకు ఫ్రాన్సు ఈ సంఘంలో వచ్చిన ప్రతితీర్మానాన్ని నిరాకరిస్తున్నది. అల్జీరియా వ్యవహారం తన గృహచ్ఛిద్రం అని, అందులో ఎవరి ప్రమేయాన్ని సహించనని వాదిస్తున్నది. క్రైంచి విదేశాంగమంత్రి శ్రీ పినో, ఇప్పుడు ఈ సంఘంముందు వున్న ఏ తీర్మానంవల్లగాని పని జరగదని అని వేశారు. ఏ తీర్మానం పనిచెయ్యదు అన్నారు. 18 రాజ్యాల తీర్మానం వంకనే ఆయన చూడ నిరాకరించారు. అది పనికిమాలిన తీర్మానం అన్నారు. జపాను, ఫిలిప్పైనులు, తాయ్‌లాండ్ తీర్మానం కొంచెం మెత్తగావున్నా, ఉపద్రవకరంగా వున్నదని, దాన్ని విమర్శించారు. ఈ తీర్మానం సమాలోచనలు ప్రారంభించకముందున్నది ఎవరితో ప్రారంభించాలి? అని క్రైంచి సోషలిస్టు అయిన శ్రీ పినో ప్రశ్నించారు.

ఈలోగా భారతదేశం తన తీర్మానానికి అరబ్ రాజ్యాల మద్దతునుగూడా సంపాయించడానికి ప్రయత్నం చేస్తున్నది. ఈ ప్రయత్నం ఒకమూల జరుగుతూ, శ్రీ మీనన్ రాజకీయ సంఘంలో 18 రాజ్యాల తీర్మానాన్ని బలపరిచారు.

పశ్చిమాసియాకు రష్యా పథకం

(1 వ పేజీ తరువాయి)

వలసి ఉంటుంది అని ఆయన హెచ్చరించారు.

"సోవియట్ విదేశాంగ విధానానికి శాంతియుత సహజీవనమే పునాదిరాయి. ఐతే, శత్రువులు ఏదో విధంగా ఋజువు చేయాలని చూస్తున్నట్లుగా, ఈ విధానాన్ని రాజకీయ ప్రచారం కోసం రష్యాఅనుసరించడంలేదన్నారు.

పశ్చిమరాజ్యాల ధోరణి

పశ్చిమ రాజ్యాల అధిపతులలో రెండు విభిన్న విదేశాంగ విధానాల మధ్య పోరాటం జరుగుతోంది. ఆవేశం లేకుండా, జాగ్రత్తగా ఆలోచించే రాజకీయ వేత్తలు ప్రపంచంలో ని ఉద్రిక్త పరిస్థితిని తొలగించాలని అభిలషిస్తున్నారు. కాని, ఈ రాజ్యాల విదేశాంగ విధానాలను రూపొందించేటంలో పై రాజకీయవాదుల వ్యతిరేకత బలీయం సాధించారు. వివిధరాజ్యాలమధ్య సహకారం పెంపొందించే విధానాలు వీరికి ఎంతమాత్రం పరిచయపడవు.

ఈ రెండవ విధానాన్ని అవలంబించేవారు ముఖ్యంగా రెండు విషయాలను దృష్టిలో పెట్టుకుని నిర్వర్తిస్తున్నారు. తూర్పు దేశాలలో సాగుతున్న స్వాతంత్రోద్యమాలకు, సోషలిస్టుదేశాల మహత్తర కామన్వెల్తులకు వ్యతిరేకంగా ఉండాలనే వీరి అభిమతం. కాని సోషలిస్టు దేశాల ఐకమత్యం, శక్తి అభివృద్ధి అయ్యాయనీ, తూర్పుదేశాలను బానిసలుగా ఉంచాలన్న కలలన్నీ ఇనుకలో కట్టిన ఇండ్ల మాదిరిగా, కూలిపోయాయనీ గ్రహించగానే, సామ్రాజ్యవాదులు యుద్ధాలకు త్రోవదీసే ఆయుధాలను చేపట్టారు. ప్రజలు పూర్తిగా వ్యతిరేకించే కుట్రలు, యుద్ధవిధానాలు వీరు అవలంబిస్తున్నారన్నారు షెపిలోవ్.

హంగరీలో చెలరేగిన విప్లవ ప్రతికూలోద్యమం విఫలం కావడం సామ్రాజ్యవాదుల విధానానికి తీరని విఘాతం పైగా వారి పెట్టుబడిదారీ విధానంలోని బలహీనతను తెలియజేస్తుందని కూడా వివరించారు.

గత సంవత్సరం 20 వ కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెసు అవలంబించిన విధానం సరియైనదని హంగరీ, పశ్చిమాసియాలలోని పరిస్థితులు ఋజువు చేశాయన్నారు. అంతర్జాతీయ రంగంలో అనుసరించవలసిన విధానం వివిధ సాంఘిక వ్యవస్థలతోను విభిన్న దేశాలు శాంతియుత సహజీవన విధానమేనని కూడా ఈ సంఘటనలు స్పష్టంచేశాయని చెప్పారు.

మాస్కోలోని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు రాయబారులకు అందజేసిన నివేదికలో సోవియట్ ప్రభుత్వం నిర్ణయించిన విధానాలను పేర్కొన్నారని షెపిలోవ్ తెలిపారు. ఈ పథకంలో ఉభయులూ అనుసరించవలసిన ఆరు సూత్రాలను పేర్కొన్నారు. (1) పశ్చిమాసియా, ఉత్తర ఆఫ్రికాలలో శాంతి నెలకొల్పడానికి వీలుగా, ఈ ప్రాంతాలలోని వివాదాలన్నిటినీ సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవాలి. (2) ఈప్రాంతాలలోని దేశాల అంతరంగిక వ్యవహారాలలో ఎవ్వరూ జోక్యం కలుగచేసుకోకూడదు. ఈదేశాల సార్వభౌమాధిపత్యాన్నీ, స్వాతంత్ర్యాన్నీ మన్నించాలి. (3) అగ్రరాజ్యాలకు సభ్యత్వం ఉన్న సైనిక కూటాలలో ఈదేశాలను చేర్చాలన్న ప్రయత్నాలన్నీ విరమించాలి. (4) ఈదేశాలలోని విదేశీ సైనిక స్థావరాలను రద్దుచేయాలి. విదేశీ సైన్యాలన్నిటినీ ఉపసంహరించాలి. (5) ఈ దేశాలకు చెస్తున్న ఆయుధాల సరఫరాను నిలిపివేయాలి. (6) ఈ దేశాల సార్వభౌమాధిపత్యానికి విఘాతం కలిగించే సైనిక, రాజకీయాది మరతులు ప్రసక్తి ఎంతమాత్రం లేకుండా, ఈ ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి సహకరించాలి.

ఈ ప్రాంతాలలో సుస్థిర శాంతి భద్రతలను నెలకొల్పడానికి ఎంతో హృదయపూర్వకంగా చేసిన ఈ సూచనలను అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు సమర్థిస్తాయనే ఆశిస్తున్నానన్నారు షెపిలోవ్.

అంతర్జాతీయ పరిస్థితిపై శ్రీ షెపిలోవ్ సమర్పించిన నివేదికను సుప్రీం సోవియట్ హర్షధ్వానాల మధ్య ఏకగ్రీవంగా ఆమోదించిందని మాస్కో రేడియో ప్రకటించింది.

అమెరికా వ్యాఖ్యానం

తాయ్‌పిల్లీ, (జార్జియా), ఫిబ్ర 12: పశ్చిమాసియాలో కమ్యూనిస్టు ప్రమాదాన్ని అరికట్టాలన్న ఐసెన్‌హోవర్ పథకాన్ని అప్రతిష్ఠపాలు చేయాలనో, లేదా, ఈపథకం అమలు కాకుండా నిలిపివేయించాలనో సోవియట్ యూనియన్ నూతన పథకాన్ని వల్లడించిందని అమెరికా అధ్యక్షుని కార్యదర్శి శ్రీ జేమ్స్ హాగర్టీ అన్నారు.

సోవియట్ పథకంపై విదేశాంగ మంత్రి డల్లెస్‌తో ఐసెన్‌హోవర్ కెలిఫోర్నియాలో జరిపిన సంప్రదింపుల అనంతరం, అధ్యక్షుని కలిసికొని శ్రీ హాగర్టీ పైవిధంగా వ్యాఖ్యానించారు.

నిర్దిష్ట సూచనలేమీ లేవని ఫ్రెంచి ప్రతినిధి విమర్శ

పారిస్, ఫిబ్రవరి 12: శాంతియుత సహజీవనంకోసం శ్రీ షెపిలోవ్ ఆ పథకాన్ని తెలిపారేకాని ఇందుకు నిర్దిష్ట ప్రతిపాదనలేమీ చేయలేదని క్రైంచి విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు అన్నారు. సూత్రాలను పునరుద్ఘాటించినందువల్ల సమస్యలు పరిష్కారం కావనీ, ఇందుకు నిర్దిష్ట ప్రతిపాదనలు అవసరమనీ ఆయన అన్నాడు.

ఈ మధ్య జరిగిన కొన్ని సంఘటనల దృష్ట్యా, పశ్చిమ రాజ్యాలతో తిరిగి సంప్రదింపులు జరపాలని రష్యా కోరుతోందన్నారు. ఆయుధ విరమణ సంఘ సమావేశంలో విదేశాంగ మంత్రులు పాల్గొనాలనీ, జర్మనీ ఏకీకరణపై పశ్చిమ జర్మనీ ముఖ్యమంత్రి అడినార్‌కు రష్యాప్రధాని బుల్గానిన్ వ్రాసిన లేఖ, పశ్చిమాసియాలో అనుసరించవలసిన నూతనపథకం ఈ విషయాన్ని సూచిస్తున్నాయన్నారు.

సోవియట్ పథకంపై విదేశాంగ మంత్రి డల్లెస్ తో ఐసెన్‌హోవర్ కెలిఫోర్నియాలో జరిపిన సంప్రదింపుల అనంతరం, అధ్యక్షుని కలిసికొని శ్రీ హాగర్టీ పైవిధంగా వ్యాఖ్యానించారు.

వినోబాజీకి ఆకస్మిక అస్వస్థత

పొట్టలో పుట్టకురుపు ఉన్నదని నిర్ణయం

తంజావూరు, ఫిబ్రవరి 13: అరంతంగి గ్రామంలో మకాంచేసివుండే ఆచార్యవినోబాభావేకు కడుపునొప్పి బాగా హఠాత్తుగా కల్గింది. అందువల్ల సాయంత్రం ప్రార్థనలుగూడా జరగలేదు.

ఈ వార్త తెలియగానే తంజావూరు కలెక్టరు శ్రీ కౌర్తికేయన్ జిల్లా వైద్యాధికారి డా॥ బాలసుబ్రహ్మణ్యాన్ను వెంటబెట్టుకొని అరంతంగికి వచ్చారు.

డాక్టరు, ఆచార్యభావేను పరీక్షచేసి పొట్టలో పుట్టకురుగువల్ల ఈబాధకల్గిందని నిర్ణయించి, కాలివడకయాత్రలను ఆపి, విశ్రాంతి తీసుకోవలసిందని సలహా ఇచ్చారు."

కాని ఆచార్యభావే ఆ మాట వినలేదు. అవదయూర్ కోయిల్ వెళ్ళాలని కాలివడకనే బయలుదేరారు.

నేను అవదయూర్ కోయిల్ నుంచి వచ్చిన పాత్రికేయులనుబట్టి ఆయన అక్కడికి వచ్చేప్పటికి కొంచెం అలసివున్నారని; అంతకన్నా అధికం ఏమీ కన్పించదని, ఆరోగ్యం సామాలుగా వున్నదని తెలుస్తున్నది. జిల్లా వైద్యాధికారిగూడా శ్రీ ఆచార్యలో ఆ వూరు వెళ్ళారు.

అవదయూర్ కోయిల్ నుంచి ఇవ్వాళ్లనే బయలుదేరి ఆచార్యభావే రామనాథపురం చేరుకుంటారు.

స్టేషన్ మాస్టర్ల సత్యాగ్రహం

100 కి 99 మంది పాల్గొన్నారని వార్త

రాజంపేట, ఫిబ్రవరి 12: దక్షిణ రైల్వే గుంతకల్లు, విజయవాడ మండలాలలో స్టేషన్‌మాస్టర్లు, అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్లు ఫిబ్రవరి 9 వ తేదీన వేతనాల సత్యాగ్రహం ప్రారంభించి, తమ జనవరి వేతనాలు తీసుకోవడానికి నిరాకరించారు. రైల్వే అధికారులు తమ కోరికలపట్ల అవలంబించిన సానుభూతి రహితమైన వైఖరిని అధిక్షేపిస్తూ వారు ఈ సత్యాగ్

గ్రాంటు హెచ్చించి పెట్టుబడి ఖర్చులో పెద్దవాటా భరించాలి

ప్రభుత్వానికి వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అభ్యర్థన

తిరుపతి, ఫిబ్రవరి 10: రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న వార్షిక గ్రాంటును హెచ్చించి, పెట్టుబడి ఖర్చులో పెద్ద వాటా భరిస్తేనే తప్ప శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం తన ప్రాథమిక భాధ్యతలను కూడా నిర్వర్తించలేదని 1956-57 ఆయవ్యయ సవరణ జాబితా, 1957-58 ఆయవ్యయ అంచనాల నివేదికలలో కెల్లడి అయింది. ఈ రెంటినీ సెనెట్ నిన్న ఆమోదించింది. శ్రీ గోవిందరాజులు నాయుడు అధ్యక్షులే వహించారు. శ్రీ సి. అన్నారావు ఆయవ్యయ జాబితాలను సమర్పించారు.

శ్రీ గోవిందరాజులు నాయుడు ప్రసంగిస్తూ విశ్వవిద్యాలయం సాధిస్తున్న అభివృద్ధిని గ్రాంట్లసంఘం అధ్యక్షుడు శ్రీ చింతామణిదేశముఖ్ ప్రశంసించారని పాలీనా అయ్యే ఖర్చు మాత్రమే ఎక్కువైందని పెట్టుబడి ఖర్చుగురించి అంతగా ఆందోళన అక్కర్లేదని చెప్పారు. జంతుశాస్త్రం, శరీరశాస్త్రం, ఇంగ్లీషు, హిందీలలో ఆనర్స్ కోర్సులు ప్రారంభించడానికి గ్రాంట్ల సంఘం సహాయపడగల దన్నారు. భారత విజ్ఞాన పరిశోధనశాఖకు సంబంధించిన కోర్సులకు కేంద్రసహాయం లభించగల దన్నారు. ఎవరుసహాయం ఇచ్చినా, ఇవ్వకపోయినా, యం. ఎ. యం. యస్. సి. కోర్సులు నాలుగు ప్రారంభించవలసి వున్నదన్నారు. పాలీనా ఖర్చువిషయమై ప్రభుత్వానికి నివేదించి వున్నామని అనుకూల మైన జవాబు రాగలదని ఆశిస్తున్నామని చెప్పారు.

శ్రీ అన్నారావు మాట్లాడుతూ బడ్జెట్‌లో పెట్టుబడి కొంచెం పెరిగి లోటు తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నా ప్రభుత్వం ముందుకు వచ్చి సహాయం చేయనిదే లాభం లేదన్నారు.

బడ్జెట్ వివరాలు

1956-57 ఆయవ్యయ సవరణ జాబితాలో (సాధారణపద్దు) లోటు రూ. 2 లక్షలు తగ్గింది. మొదట్లో 487300 వరకు అంచనా వేశారు. ఇప్పుడు రు 384588 కాకా తగ్గింది. 1957-58 అంచాలు చూస్తే (సాధారణ పద్దు) కాబడి రు 1277650, ఖర్చు రు 1580595, లోటు ఇంకా లోటు రు 272945 వుంటున్నది. 1956-57 అప్పు కంటె రు 287608 తెరిగినందున ఆయవ్యయ జాబితా పరితూగడం లేదు. పైగా అభివృద్ధి పథకాలకు తగిన నిధులు లేనందున గ్రాంట్లు-అభివృద్ధి పెట్టుబడిపద్దులోకి సాధారణపద్దునుంచి రు. 527 వేలు మార్చవలసి వున్నది.

గ్రాంట్లు-అభివృద్ధి పెట్టుబడి పద్దు

గ్రాంట్ల అభివృద్ధి పెట్టుబడి పద్దు చూస్తే 1956-57 సవరణ జాబితాలో లోటు రు 624309 వరకు వున్నది. నికర లోటు మొదట్లో రు 350763. 1955-56 లో అనుకున్న పనులు చాలా నెరవేరలేదు. 1956-57 ప్రారంభి నిల్వ రు 1248641.

1957-58 ప్రారంభ నిల్వ రూ. 3550231 (కాబడిసహా) ఖర్చు రూ. 4097680 లోటు రు. 547449. కనుక పాలీనా ఇచ్చే గ్రాంటును పెంచి పెట్టుబడి ఖర్చులో పెద్ద వాటా ప్రభుత్వం భరించకపోతే యీ విశ్వవిద్యాలయం తన ప్రాథమిక భాధ్యతలను నిర్వర్తించడమే కష్టం కాగలదు. అభివృద్ధిని ఒక పంచవర్ష ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వానికి గ్రాంట్ల సంఘానికి సమర్పించారు. ఈ ప్రణాళిక క్రింద పెట్టుబడి ఖర్చు రు. 16143600, వార్షిక ఖర్చు రూ. 2137085.

గ్రాంట్ల సంఘం ప్రభుత్వం ఇవ్వవలసిన సొమ్ము కొద్దిగా ఇంకా ముట్టవలసి వున్నది. త్వరలో ఆ సొమ్ము చేరగలదని, అభివృద్ధి పథకాలు అమలుజరగగలవని ఆశిస్తున్నారు.

1956-57 లోటు పూడ్చడానికి రు. 160 వేలు, 1957-58 లోటు పూడ్చడానికి రు. 267 వేలు ప్రభుత్వం నుంచి లభించవలసివున్నది. రు. 1 లక్ష ఖర్చుతో వసతిగృహం, రు. 40 వేలతో అతిథిగృహం ప్రభుత్వం నిర్మించగలదని ఆశిస్తున్నారు. ఇక నీటి సరఫరా, మురుగు పారుదల విద్యుచ్ఛక్తి, అన్నీ ప్రభుత్వమే భరించాలి.

శ్రీ వేంకటేశ్వర ప్రాచ్యభాషా పరిశోధనసంస్థ నిర్వహణకు దేవస్థానం రు. 625 వేలు ఇవ్వగలదని భావిస్తున్నారు.

ఇక యీ రెండు బడ్జెట్లలోను కేటాయించిన ఖర్చులో ముఖ్యమైనవి ఇవి:

అధ్యాపకవర్గం, శిబ్బందికి వసతి గృహాలు-రు 2 లక్షలు, విద్యార్థుల భవనం, ఫలహారశాల, వైద్యశాల-రు 2 లక్షలు, విద్యార్థుల వసతి గృహం-రు 3 లక్షలు, వర్క్ సూపు-రు 16 వేలు"

శ్రీ బలరామరెడ్డి ప్రసంగిస్తూ అధికార ఎక్స్-ఆఫీషియో సభ్యులు తప్పక సమావేశాలకు హాజరు కావాలన్నారు. శ్రీయుతులు టి. ఆర్. దీనదయాళు, కె. ఆదికేశవులు నాయుడు, టి. వి. రామానుజాచారి ప్రసంగించారు.

శ్రీ అన్నారావు సమాధానం ఇచ్చిన తరువాత ఆయ వ్యయజాబితాలను ఆమోదించారు. శ్రీ రంగారెడ్డి సమర్పించిన వార్షిక నివేదికను ఆమోదించారు.

వ్యక్తులు, సంస్థల అగ్రగణ్యత గలకళాశాలల్లో శాఖల వారీగా రాబడి, ఖర్చు పద్ధతులను తనిఖీ చేయాలన్న విద్యాశాఖ డైరెక్టరు సూచనను ఆమోదిస్తు చిత్తుప్రవరణనుఅంగీకరించారు. (స్వ.వి.)

శానిటరీ ఇన్‌స్పెక్టర్ల పరీక్షా ఫలితాలు

మొదటి విభాగంలో కృతార్థులైనవారు

హైదరాబాదు, ఫిబ్రవరి 10:— 1956 డిసెంబరులో జరిగిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ల పరీక్ష మొదటి విభాగంలో ఈ క్రింద రిజిస్టరునంబర్ల విద్యార్థులు కృతార్థులయినారు:

ఎలిమెంటరీ అప్లయిడ్ ఫిజియాలజీ

విశాఖపట్టణంలోని ఆంధ్రవైద్య కళాశాల అభ్యర్థులు:

1 టు 5 7 టు 10 12 టు 14 16 టు 30 32 33 36 టు 40 42 45 టు 49 51 53 టు 56 58 టు 60 62 టు 64 66 69 టు 74 78 81 82 85 86 88 90 92 94 95 99 టు 101.

గుంటూరు వైద్యకళాశాల అభ్యర్థులు:

102 103 105 టు 107 109 110 112 టు 119 121 123 125 టు 127 129 131 టు 144 147 148 151 152.

ఎలిమెంటరీబాక్టీరియాలజీ

పెరసిటాలజీ

విశాఖపట్టణంలోని ఆంధ్రవైద్య కళాశాల అభ్యర్థులు:

2 3 57 టు 9 12 13 16 టు 29 33 34 36 37 39 40 42 45 టు 49 51 టు 56 58 టు 60 62 టు 64 66 69 టు 73 76 78 80 టు 82 84 టు 86 88 92 97 99 101.

గుంటూరు వైద్యకళాశాల అభ్యర్థులు:

102 103 106 టు 110 112 టు 127 131 టు 136 138 టు 144 147 148 151 152.

భారత అధికారులకు వాషింగ్టన్ పోస్టు క్షమాపణ

కాశ్మీర్ కాందిశీకులను గురించి తప్పుడు వార్తలు, బొమ్మ ప్రచురించినందుకు

వాషింగ్టన్, ఫిబ్రవరి 12: మొన్న జనవరి 31 న తన పత్రికలో కాశ్మీర్ నుగురించి అబద్ధపువార్తలు, అబద్ధపు బొమ్మలు ప్రకటించినందుకుగాను వాషింగ్టన్ పోస్టు సంపాదకుడు, ఆ పత్రిక అధికారవర్గముగూడా భారతదేశానికి క్షమాపణ ప్రకటించారు.

ఈపత్రిక జనవరి 31 న కాశ్మీర్ నుంచి పాకిస్తాన్‌కు ప్రవాసుల వలస ప్రారంభమైనదని కరాచీ నుంచి అమెరికా యునైటెడ్ ప్రెస్ విలేఖరి పంపిన వార్తలను ప్రకటించడమేగాక, ఆవిలేఖరి పంపిన ఒక బొమ్మను గూడా ప్రకటించింది. ఆబొమ్మ కాందిశీకుల ప్రవాహాన్ని చూపిస్తున్నదిగా వుంది.

ఈ అసత్య వార్తలను, ఆబొమ్మను ప్రచురించినందుకు ఖండిస్తూ భారతి రాయబారి కార్యాలయం సమాచార శాఖోద్యోగి శ్రీ కె. బి. టాండన్ వాషింగ్టన్ పోస్టు పత్రికకు యిలా వ్రాశారు; జనవరి 31 న మీపత్రికలో "కాశ్మీర్ నుంచి పోతున్న కాందిశీకులు" అన్న శీర్షికతో ఒక బొమ్మను ప్రకటించారు, ఆబొమ్మను యునైటెడ్ ప్రెస్‌వారు పంపించినట్లుగా వుంది. దానిక్రింద ఈవిధంగా వుంది. "1947 లో భారత, పాకిస్తాన్‌ల మధ్య పోరాటం జరిగినప్పటి కాందిశీకుల ప్రవాహాన్ని గుర్తుకు తెస్తున్న విధంగా ఇప్పుడు కాశ్మీర్ నుంచి కాందిశీకుల ప్రవాహం ప్రారంభమైంది. నిన్నటి నుంచి వేలకొలది కాశ్మీరీలు తమ ఇండ్లను వదిలి పాకిస్తాన్‌కు బయలుదేరి పోతున్నారు. వీరి రాష్ట్రంలో 82000 చ॥ మైళ్లు భూభాగాన్ని భారత దేశం ఆక్రమించుకుంది."

"ఈబొమ్మను గురించి మాకు చాలా అనుమానంగా వుంది. కాశ్మీర్ సరిహద్దుల దగ్గరనుంచి ఇట్లాటి జాల మీద బొమ్మలు అందే అవకాశం ఏమీ లేదు. ఆబొమ్మ తీసినరోజునే అమెరికాలో అందిందంటే మాకు ఆశ్చర్యంగా వుంది.

ఆజాద్ కాశ్మీర్‌నుంచే 450 వేల కాందిశీకులు

"ఇక కాశ్మీర్ నుంచి వేలకొద్దీ కాందిశీకులు బయలుదేరి పోతున్నారన్న వార్తలోనైనా ఏమన్నా నిజం వున్నదేమోనని వాకబుచేసి చూశాము. అదిగూడా అబద్ధం అని తేలింది. పైగా పాకిస్తాన్ ఆక్రమణలోవున్న కాశ్మీర్ నుంచే 450000 మందికి పైగా కాందిశీకులు యుద్ధవిరమణ సరిహద్దులను దాటి భారతదేశంలో ప్రవేశించారు. వీరందరికి కాశ్మీర్ ప్రభుత్వం పునరావాస సౌకర్యాలను కల్పించింది.

10 ఏళ్లనాటి బొమ్మ

"ఇకమీరు ప్రకటించిన బొమ్మ 1947 నాటిదని దానిముఖంచూస్తేనే తెలుస్తోంది. ఆ 1947 లో పాకిస్తాన్ నుంచి భారతదేశానికి, భారతదేశం నుంచి పాకిస్తాన్‌కు తెగకాందిశీకులు వచ్చారు; వెళ్ళారు. అప్పుడు దేశవిభజన జరిగింది. ఆనాటి బొమ్మను, ఈనాటిదని చెప్పి పంపిస్తే మీరు వేశారు.

"వాషింగ్టన్ పోస్టు వంటి పత్రిక ఇటువంటి విషయాలలో తనమర్యాదిను జారవిడవడం మాకు ఆశ్చర్యంగావుంది. వస్తునిష్ఠంగా వార్తలను ప్రకటించే పత్రిక ఇట్లావ్రాయడం అంతకన్నా విచిత్రంగా వుంది."

పత్రిక క్షమాపణ

వాషింగ్టన్ పోస్టు ఈలేఖను ప్రకటించింది. దానికింద సంపాదకుడు ఇలా వ్రాశాడు: యునైటెడ్ ప్రెస్ ఈ బొమ్మలను ఇప్పటివే అని పంపించింది. మాకొకాడు, తన ఇతర కాతాదార్లకుగూడా పంపించింది. ఇప్పుడు విచారించగా ఇది 1947 నాటిదే అని తేలింది. ఈ తిప్పు ఎట్లా జరిగిందో ఇప్పుడు యునైటెడ్ ప్రెస్‌వారు పరిశీలన చేయిస్తున్నారు. కరాచీలోని వారి కార్యాలయాన్ని అడుగుతున్నారు.

"వాషింగ్టన్ పోస్టులో ఇటువంటి తప్పు దొర్లినందుకు విచారిస్తున్నాము. ఈ పత్రిక సంపాదకులు, యునైటెడ్ ప్రెస్ సంపాదకులు ఈ తప్పును చూడకుండా వదిలినందుకు విచారిస్తున్నాము. ఈ తిప్పు జరిగినందుకు క్షమాపణ చెప్పుకుంటున్నాము.

బ్రిటన్ అమెరికా ప్రతినిధుల మంతనాలు

న్యూయార్కు, ఫిబ్రవరి 12:— కాశ్మీరు సమస్య సందర్భంలో అమెరికన్ ప్రతినిధులతో సంప్రదిస్తున్నారని, సమితిలోని బ్రిటిష్ ప్రతినిధి ఒకరు పత్రికా విలేఖరులకు చెప్పారు.

గురువారం కాని శుక్రవారం కాని కాశ్మీరుపై భద్రతామండలి నర్చను పునః ప్రారంభింప చేసేవిషయమై చర్చిస్తున్నారట. తీర్మానం ఏదైనా ఉంటుందా అని ప్రశ్నించినప్పుడు, బ్రిటిష్ ప్రతినిధి ఎటూ చెప్పడానికి నిరాకరించారు.

కాశ్మీర్‌లో 71 నియోజక వర్గాలు

జమ్ము, ఫిబ్రవరి 12: వచ్చే ఎన్నికలకోసం కాశ్మీరు జమ్ము రాజ్యాన్ని 71 నియోజకవర్గాలుగా విభజించినట్లు సదర్-ఇ-రియాసత్ ప్రకటించారు. వీనిలో నాలుగు ద్విసభ్య నియోజకవర్గాలున్నాయి. అన్నీకలిపి మొత్తం 75 మంది శాసనసభ్యులను ఎన్నుకుంటాయి.

కాశ్మీరు లోయలో 43 నియోజకవర్గాలు, జమ్ములో 26 (వీనిలో నాలుగు ద్విసభ్య నియోజకవర్గాలు) లడఖ్ లో రెండు నియోజకవర్గాలు ఉన్నాయి.

ఇదిగాక పాకిస్తాన్ ఆక్రమిత ప్రాంతంనుంచి 25 మంది శాసనసభ్యులను ఎన్నుకోడానికిగాను, కాశ్మీరు శాసనసభలో 25 స్థానాలను ఖాళీగా ఉంచారు.

పాక్ పోలీసు అధికారుల అరెస్టు

శ్రీనగర్, ఫిబ్రవరి 11: ఇటీవల యుద్ధవిరమణ హద్దును అతిక్రమించిన కారణంగా కొందరు పాకిస్తాన్ వ్యక్తులను కాశ్మీర్ పోలీసులు అరెస్టుచేసి నిర్బంధింలో ఉంచారు. ఈ అరెస్టు అయినవారిలో పాకిస్తాన్ పోలీసు అధికారులు గూడా ఉన్నట్లు కాశ్మీర్ కార్యాలయం ప్రకటించింది.

లండన్‌లో పాకిస్తానీల ప్రదర్శనం

లండన్, ఫిబ్రవరి 11: కాశ్మీర్ శ్రీ నెహ్రూ విధానానికి నిరసన సూచకంగా సుమారు అయిదువందల మంది పాకిస్తానీలు యిక్కడ ప్రదర్శన జరిపారు.

గఫార్‌ఖాన్

లాహోరు, ఫిబ్రవరి 11: ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ పెషావర్ డివిజన్‌లో ఊరూరా సంచారం మొదలుపెట్టి, పాకిస్తాన్ నేషనల్ పార్టీలో సభ్యుల్ని చేర్చిస్తున్నారు. ఇటీవల విడుదల కాగానే గఫార్‌ఖాన్ యీ పార్టీలో చేరారు.

నేడు రాష్ట్రంలో ప్రాథమికోపాధ్యాయుల నిరాహార దీక్ష ప్రారంభం

ప్రభుత్వ వైఖరిపట్ల నిరసన

విజయవాడ, ఫిబ్రవరి 12: ఫిబ్రవరి 14 వ తేదిని నిరాహారదీక్ష పూని పాఠశాలలలో పనిచేయ వలసినదని ఆంధ్ర ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ సమాఖ్య కార్యదర్శి శ్రీ సింగరాజు రామకృష్ణయ్య రాష్ట్రంలోని ప్రాథమికోపాధ్యాయులు అందరికి విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటన చేశారు.

ఆప్రకటనలో ఇలా ఉన్నది: ఆంధ్రలో వేలకొలది ప్రాథమికోపాధ్యాయులు ఎన్నో పర్యాయాలు విజ్ఞప్తులుచేసినా, మహాజర్లు సమర్పించినా, వారి జీతాలు పెంచడం గురించికాని, పాఠశాలలలో సగటు హాజరుసంఖ్య తగ్గించడం గురించి కాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంతవరకు నిర్దుష్టమైన ఎట్టి ప్రకటన చేయలేదు. ఉత్తర్వులు జారీ చేయలేదు. ఓరిమి వహించమంటూ విద్యాశాఖ మంత్రి ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. అఖిలభారత ప్రాథమికోపాధ్యాయ సమాఖ్యచేసిన విజ్ఞప్తిగూడా ప్రభుత్వ వైఖరిలో మార్పు తీసుకొని రాలేకపోయినది.

కనుక ప్రజలమీద సైతికంగా ఒత్తిడి తేవడానికి ఉపాధ్యాయుల కోరికలు న్యాయమైనవని వాటిని వెంటనే తీర్చవలసిన అవసరం ఉన్నదని ప్రభుత్వం గుర్తించేటట్లు చేయడానికి ప్రాథమికోపాధ్యాయులు ఫిబ్రవరి 14 న అసమ్మతి సూచకంగా నిరాహారదీక్ష పూని, ఎప్పటివలె పాఠశాలలలో పని చేయాలని కోరుతున్నాను,"

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

కాకినాడ, ఫిబ్రవరి 10: రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇటీవల ఇక్కడికి వచ్చినప్పుడు కాకినాడ తాలూకా ప్రాథమికోపాధ్యాయ సంఘం ముఖ్యమంత్రికి ఒక వినతిపత్రం సమర్పించినది.

కేంద్ర ప్రభుత్వం చేసిన సూచనల మేరకు రాష్ట్రంలోని ప్రాథమికోపాధ్యాయుల జీతాలు పెంచాలనీ సగటు హాజరు సంఖ్య 25 నుంచి 20 తగ్గించాలని, సుప్రీం రాష్ట్రంలోవలె ఉపాధ్యాయుల కరవుభత్యం పెంచి పెన్షన్, ప్రావిడెంటుఫండ్ సౌకర్యాలు కల్పించాలని, పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు అందరికీ సమానమైన జీతాలు ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘం ముఖ్యమంత్రిని అభ్యర్థించినది. రాష్ట్రంలో ప్రత్యేక సంస్థలు, వ్యక్తుల నిర్వహణాక్రింద ఉన్న పాఠశాలలు అన్నిటిని ప్రభుత్వమే స్వాధీనపరచుకొని, నిర్వహించాలనికూడా ఉపాధ్యాయ సంఘం కోరినది.

కామవరపుకోట కేంద్ర ఉపాధ్యాయుల నిర్ణయం

కామవరపుకోట, ఫిబ్ర 10: చింతలపూడి తాలూకా కామవరపుకోట కేంద్ర ప్రాథమికోపాధ్యాయులు ప్రభుత్వ వైఖరిపట్ల అసమ్మతిసూచకంగా ఫిబ్రవరి 14 వ తేదిని నిరాహారదీక్షపూని పాఠశాలలలో పని చేయడానికి తీర్మానించారు.

బొబ్బిలితాలూకా ఉపాధ్యాయుల నిర్ణయం

బొబ్బిలి, ఫిబ్రవరి 11: నిన్న ఇక్కడ శాసనసభ్యుడు శ్రీ కోట గిరి సీతారామస్వామి అధ్యక్షతను జరిగిన బొబ్బిలితాలూకా ప్రాథమికోపాధ్యాయ మహాసభలో ప్రభుత్వ వైఖరి పట్ల అసమ్మతిసూచకంగా ఫిబ్రవరి 14 వ నిరాహారదీక్షపూని పాఠశాలలలో పని చేయడానికి తీర్మానించడమైనది.

బాపట్లతాలూకా ఉపాధ్యాయుల నిర్ణయం

బాపట్ల, ఫిబ్రవరి 10: ప్రాథమిక ఉపాధ్యాయుల జీతాలు పెంచడానికి సగటు హాజరు సంఖ్య తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఎట్టి ఉత్తర్వులు జారీ చేయలేదు. కనుక రాష్ట్ర సమాఖ్య నిర్ణయానుసారం ఫిబ్రవరి 14 వ తేదినుంచి నిరాహారదీక్ష పూని, పాఠశాలలలో పనిచేయడానికి నిశ్చయిస్తూ, బాపట్ల తాలూకాలోని ఇరవై కేంద్రాలకు చెందిన ఉపాధ్యాయులు తమ నిర్ణయం విద్యాశాఖ మంత్రికి తెలియపరిచారు.

రాష్ట్ర శాసనసభలో ప్రాతినిధ్యం కావాలి

మదనపల్లి, ఫిబ్రవరి 12: మదనపల్లి తాలూకాలోని ప్రాథమికోపాధ్యాయులు నిన్న ఇక్కడ సమావేశమై కేంద్ర ప్రభుత్వ సూచనల ననుసరించి తమ జీతాలు పెంచాలని, సగటు హాజరు సంఖ్య 25 నుంచి 20 కి తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ప్రాథమికోపాధ్యాయులకు రాష్ట్ర శాసనసభలో ప్రాతినిధ్యం కల్పించాలని కూడా కోరుతూ సమావేశంలో తీర్మానించడమైనది.

[illegible]

ప్రొఫెసర్ దామోదరన్, ప్రొప్రైటర్, కమలా సర్కస్.

KAMALA CIRCUS

కమలా సర్కస్

ప్రపంచ ప్రదర్శనములలో మొదటిది

(The greatest Circus on earth)

ప్రారంభము

86 సంవత్సరముల క్రిందటి మాట. అప్పటి సుప్రసిద్ధులగు ప్రొఫె॥ విష్ణుపంతు చత్రిగారు మలబారునందు సర్కసు ప్రదర్శనములు జరిపిరి. కన్ననూరులోని విద్యాశాల వ్యాయామ బోధకులగు ప్రొఫెసర్ కృష్ణన్‌గారు చూచి ఉత్సాహపడి యువతీయువకులను చేర్చి చిన్నగుడాములో గ్రామములలో ప్రదర్శనములు జరిపి కృతకృత్యులైరి.

అభివృద్ధి

22 సంవత్సరముల క్రిందట ప్రొఫెసర్ దామోదరన్‌గారికిందికి "కమలా సర్కసు" వచ్చినది. ప్రొఫెసరు దామోదరన్‌గారు ప్రొఫెసర్ కృష్ణన్‌గారి ఏకైక పుత్రులు - కుమారుని సక్కగా తయారుచేసిరి. అనేక వర్షముల ప్రయాసలకోర్చి ప్రజ్ఞాబలమునూ - నైతికశక్తినీ చూపి ప్రపంచమున ద్వితీయ విఖ్యాత ప్రదర్శనము (Second greatest show on earth) గా నొనర్చిరి.

ఇటీవల ప్రపంచ ప్రథమ విఖ్యాత ప్రదర్శకులైన రింగ్లింగు సోదరుల (Ringling Bro's) ప్రదర్శనములు ఆగిపోవుటచే ఇప్పుడు "కమలా సర్కసు" మొదటి స్థానము నాక్రమించినది.

సిబ్బంది

అత్యంత నిపుణులై విఖ్యాతులైన స్వదేశీ-విదేశీ ప్రదర్శకులు "కమలా సర్కసు"నందు 600 మంది కలరు. 200 జంతువులు కలవు. కమలా సర్కసు దినముకు ముప్పది (30) వేల ప్రేక్షకుల నాకర్షించుచున్నది. ఎనిమిది స్తంభముల (8 Poles) గొప్ప డేరాలో ఒకేసమయమున మూడు వలయముల (Rings) లో ప్రదర్శనలను చూపు ప్రయత్నము మెచ్చుకొన తగినది.

గీతాప్రబోధం

ప్రదర్శనమునకు ప్రథమమున "కమలా సర్కస్" వారు ధర్మక్షేత్రమైన కురుక్షేత్రమున పాండవకౌరవ సేనలిరువైపుల చేరుటయూ ఉభయ సేనలమధ్య గోవిందుడు పార్థునకు గీతోపదేశము చేయుదృశ్యము ప్రేక్షకలోకమును పరవశుల నొనర్చును.

ప్రదర్శనములు

కార్యక్రమము ప్రకారము జరుగును "చంద్రలేఖ" చిత్రమున గాలిపల్లటీల (Flying Trapeze) చూచినవారెవ్వరూ మరువజాలరు. అది "కమలా సర్కసు" వారి కొనుకయే. వివిధ సైకిల్ ప్రదర్శనములూ-Flying saucers and Cups హాస్య ప్రదర్శనము. తాటిపై గాలిలో నాట్యములు-ప్రదర్శనలు బలవంతదూ. (Strong man) Spring Board—ఏనుగులూ-పులులూ-గుఱ్ఱములూ-ఒంటెలూ-కుక్కలూ చేయు పనులు (Feats) ఆశ్చర్యమును-అద్భుతమునూ కలిగించును. ప్రతి 14 రోజులకునూ కార్యక్రమము (Programme) మారును.

విదేశ పరిచయం

"కమలా సర్కస్" సిలాన్-బర్మా-మలయా-సింగపూర్-ఫిలిప్పైన్ ఇండో చైనా-చైనా-హాంకాంగ-పాకిస్తాన్-మొదలగు విదేశీయ 250 పట్టణములలో షుమారు మూడు కోట్ల జనులు "కమలా సర్కసు" చూచియున్నారు. రెండు సంవత్సరముల క్రిందటనే విదేశములనుండి మరలి వచ్చి "కమలాసర్కసు" భారతదేశమున మరలప్రదర్శనము లిచ్చుచున్నది.

చూడచోద్యము

"కమలా సర్కసు" తరలునప్పుడు చూచుటకు రమ్యముగనుండును. 40 చక్రఫాలన గృహములు (Houses on Wheels), 40 శకటములూ (Trucks), తొండములూపుచు నడచు ఏనుగలూ, మెఱలూపుచుపోవు ఒంటెలూ, బోనులనుండీగర్జించు పులులూ, చిత్రవర్ణముల హయములూ, ఇరువైపుల ముందరిగి హెచ్చరించు పదాతులూ, రైండుమైళ్లు ప్రదేశము నాక్రమించి కదలుచున్న "కమలా సర్కస్" చూచుటకు తిరునాళ్ళ ప్రజలు మూగుదురు.

ప్రొఫెసర్ దామోదరన్

సర్కస్ రంగమున విదేశీయులకు స్వదేశీయు లెన్నడునూ తీసిపోరని ప్రొఫెసర్ దామోదరన్ ఋజువుపరచిరి. బలప్రదర్శనములందు స్త్రీలు పురుషులకు తగ్గరు అని కమలాసర్కస్ ప్రదర్శనములనుండి గ్రహింపవచ్చును. దీనికి కారణము ప్రొఫెసర్ దామోదరన్‌గారి నిరంతర శ్రమయే. చిన్నిబిడ్డలను సహితము ప్రొఫెసరుగారు అనతికాలములోనే ప్రదర్శనములకు తయారుచేయుదురు. వ్యాయామమువలన భారతప్రజల దేహ-మనోబలములు హెచ్చునని "కమలా సర్కస్" చూచి గ్రహించవచ్చును. హైందవ ప్రాశస్త్యమును విదేశములకు వ్యాపింపచేసినది.

ప్రేక్షక ప్రముఖులు

ఢిల్లీలో: Dr. రాజేంద్ర ప్రసాద్‌గారు-భారత ప్రసిడెంటు, శ్రీ జవహరిలాల్ నెహ్రూ పండితులు-ప్రధాని.

కలకత్తా: గౌ॥ B. C. Roy. పశ్చిమ బంగాళ - ముఖ్యమంత్రి.

బొంబాయి: Dr. హరికృష్ణ మెహతా (గవర్నరు) శ్రీ మురార్జీ దేశాయి-ముఖ్యమంత్రి.

శ్రీ A. D. పండితుడు మొదలగు హైందవ ప్రముఖులు "కమలా సర్కస్"ను దర్శించి ఆశీర్వదించియున్నారు.

"కమలా సర్కస్" విదేశీయ ప్రముఖుల గౌరవాశీర్వచనముల నందినది.

కొందరి అభిప్రాయము

గౌ॥ DR. B. C. Roy. 'కలకత్తా' "ఇదియొక అత్యద్భుత ప్రదర్శనము ప్రపంచమునం దన్నిచోటులా దీనికీర్తి విస్తరించుగాక."

గౌ॥ శ్రీ మురార్జీ దేశాయి- (బొంబాయి) "ఇంతటి ఆకర్షణీయమైన గొప్ప ప్రదర్శన మింతవరకునూ నేను చూడలేదు. ప్రతిదియూ అద్భుతి మొనర్చినది."

గౌ॥ థాకినూ- (Thakin Nu) బర్మా ప్రధాని. "మీ ప్రదర్శనములు ప్రేక్షకుల నిశ్చేష్టుల నొనర్చినవి. దీనికి ప్రతిదేశమునూ గర్వింపదగియున్నది."

His Exclency C. W. Dawson. Governer Sarawak Borneo "నేను గర్వింపదగిన సర్కసుమీది. అది అంత గొప్పది.

☞ కమలా సర్కసు మద్రాసు నగరమునకుతరలునూ మార్గమున ఆంధ్రలో నున్నది. 14-2-57 తేదీ గురువారం నుండి విశాఖపట్టణమున (Vizag) ప్రదర్శనములిచ్చును.



Printed and Published for Nageswara Rao Estates private) Ltd., by S. Radha Krishna. at The Andhra Patrika Press. 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.